సాక్షి 24|7
సంగారెడ్డి
బుధవారం 30-8-2017

అక్షర సేద్యం

- క్షేత్రస్థాయిలో సాగు పద్ధతులు తెలుసుకుంటున్న విద్యార్థినులు
- ప్రత్యేకత చాటుకుంటున్న అందోలు వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ

8 & 9లో ▶





చేపాచేపా.. లెక్క పక్కాయేనా?

- గత ఏడాది చేప పిల్లల సరఫరాలో కోత
- పొంతన లేని లెక్కలతో గందరగోళం
- తక్కువగా వదులుతున్నారని ఆరోపణలు
- నేడు సింగూరులో చేప పిల్లలను వదలనున్న మంత్రి తలసాని

పుల్‌కల్(అందోల్): రాష్ట్ర ప్రభుత్వం మత్స్య సహకార సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయడంతో పాటు మత్స్యకారులను ఆదుకునేందుకు ప్రతిష్టాత్మకంగా చేపపిల్లల పంపిణీకి శ్రీకారం చుట్టింది. గత ప్రభుత్వాలు సొసైటీల వాటాతో పాటు ప్రభుత్వ వాటా కలిపి చేప పిల్లలను కొనుగోలు చేసేవారు. టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా చేప పిల్లలను కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వమే చెల్లిస్తోంది. మత్స్యకారులు పైసా చెల్లించకుండా ఉపాధి పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలనేది

మిగతా 2వ పేజీలో ▶

మార్గదర్శకాలకు విరుద్ధంగా మందుల నిల్వ

అధికారుల పనితీరుపై కేంద్ర బృందం ఆగ్రహం వివరాలు 6లో ▶

సన్నాహాలు

విధివిధానాలు, మార్గదర్శకాలు ఖరారైన నేపథ్యంలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు వ్యవసాయ శాఖ సన్నాహాలు ప్రారంభించింది. గ్రామ, మండల రైతు సమన్వయ సమితిలను సంబంధిత నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులతో చర్చించి ఖరారు చేయనున్నారు. జిల్లా రైతు సమన్వయ సమితికి మాత్రం ఇన్‌చార్జి మంత్రి ఆమోదం మేరకు తుది రూపు ఇవ్వనున్నారు. వచ్చే వానాకాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) నుంచి సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.4వేల చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు సమన్వయ సమితుల తీరు తెన్నులపై ఆసక్తి నెలకొంది. -సాక్షి ప్రతినిధి, సంగారెడ్డి

- రైతు సమన్వయ సమితులకు ఏర్పాట్లు
- షెడ్యూలు ప్రకారం సెప్టెంబర్ 1 నుంచి
- ఎమ్మెల్యేలు సూచించిన వారికే చోటు
- ఇన్‌చార్జి మంత్రి ఆమోదంతోనే జిల్లా రైతు సమితి
- జిల్లాలో 598 గ్రామ, 26 మండల సమితులు

గ్రామ రైతు సమన్వయ సమితుల (ఆర్‌ఎస్‌ఎస్) ఏర్పాటుపై వ్యవసాయ శాఖ సన్నాహాలు ప్రారంభించింది. గ్రామాల వారీగా అందుబాటులో ఉన్న రైతుల జాబితా ఆధారంగా ఈ సమితులు ఏర్పాటు చేయాలని భావిస్తోంది. గ్రామ రైతు సమన్వయ

- మిగతా 2లో ▶



డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలివ్వాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు



సమావేశంలో మాట్లాడుతున్న సాయిలు

సంగారెడ్డి క్రైం: డ్వాక్రా సంఘం మహిళలకు రూ.10 లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిలు డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఏర్పాటు చేసిన డ్వాక్రా మహిళల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డ్వాక్రా మహిళల అభివృద్ధి కోసం రూ.10 లక్షల వడ్డీ లేని రుణాలు ఇస్తామని చెప్పి మూడేళ్లు పూర్తవుతున్నా ఇచ్చిన హామీలు అమలు కావడం లేదన్నారు. డ్వాక్రా సంఘాలకు రెండున్నర సంవత్సరాల నుంచి బ్యాంకులో వడ్డీలు జమ కావడం లేదన్నారు. వెంటనే 30 నెలల పావలావడ్డీ రుణాలను ఇవ్వాలని, సభ్యులకు అభయహస్తం, ఆమ్ ఆద్మీ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు, డ్వాక్రా గ్రూప్ సభ్యులు లక్ష్మి, సత్తమ్మ, ప్రమీల, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య సమస్యలపై పార్లమెంట్ కమిటీకి వినతి

సంగారెడ్డి టౌన్: ఉమ్మడి మెదక్ పరిధిలో కాలుష్య పరిశీలనకు ఇటీవల హైదరాబాద్‌కు వచ్చిన పార్లమెంటరీ కమిటీకి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై వినతిపత్రం సమర్పించినట్లు కాలుష్య నివారణ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ హనుమాన్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 సంవత్సరాలుగా వందలకొద్ది కేసులు తీర్పునరే రాకుండా వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో పడి కాలుష్య బాధితులకు అన్యాయం జరుగుతోందన్నారు. జంట నగరాలతో పాటు నాలుగు జిల్లాలకు తాగునీరు అందిస్తున్న మంజీర నదిని కాలుష్యం నుంచి కాపాడాలని, జిల్లాలో రసాయనలతో పాడైన 43 చెరువులను శుద్ధి చేసి వాటి కింద రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. హుస్సేన్‌సాగర్‌ను కాలుష్యం బారి నుంచి కాపాడి శుద్ధి చేయాలని, మూసి, మంజీర, నక్కవాగుల్లో కాలుష్య జలాలు కలవకుండా తీసుకోవాల్సిన చర్యలను కమిటీకి నివేదించినట్లు వివరించారు.

సన్నాహాలు

▶మొదటిపేజీ తరువాయి

సమితిలో 15 మంది సభ్యులకు మూడో వంతు అనగా ఐదుగురు మహిళలు కూడా ఉంటారు. సెప్టెంబర్ ఒకటి నుంచి తొమ్మిదో వరకు ఈ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో గ్రామ ఆర్ఎస్ఎస్‌లో ఉండే పేర్లకు సంబంధించి మండల వ్యవసాయ అధికారులు స్థానిక శాసనసభ్యులతో సంప్రదింపులు ప్రారంభించారు. జిల్లాలోని ఐదుగురు శాసనసభ్యుల సూచన మేరకు నిర్ణీత గడువులోగా తుది జాబితాను రూపొందించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు మండలస్థాయి ఆర్ఎస్ఎస్‌లో 24 మంది సభ్యులకు ఎనిమిది మంది మహిళలు ఉంటారు. గ్రామ ఆర్ఎస్ఎస్‌లపై స్పష్టత వచ్చిన తర్వాత మండల ఆర్ఎస్ఎస్‌లకు ఎమ్మెల్యేల సూచనల మేరకు తుది రూపు ఇచ్చే అవకాశముంది. జిల్లా సమితికి సంబంధించి ఎనిమిది మహిళలతో కూడిన 24 మంది సభ్యులతో ఏర్పాటు చేస్తారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆమోదించిన తర్వాత జిల్లా కమిటీని ప్రకటిస్తారు. కలెక్టర్ నోడల్ అధికారిగా వ్యవహరించి నిబంధనలకు అనుగుణంగా కమిటీలు ఏర్పాటయ్యేలా చూస్తారు. జిల్లాలో 598 గ్రామ, 26 మండల రైతు సమన్వయ సమితులు ఏర్పాటు కానున్నాయి.

31న హైదరాబాద్‌లో సమావేశం

రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 31న హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ సమావేశం నిర్వహిస్తోంది. జిల్లాకు చెందిన మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొంటారు. రైతు సమగ్ర సర్వేకు సంబంధించి ఇప్పటి వరకు 60 శాతం మేర వివరాల క్రోడీకరణ పూర్తయింది. హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో రైతు సమగ్ర సర్వేతో పాటు కొత్తగా చేపట్టే రైతువారీ భూ సర్వేకు సంబంధించి దిశా నిర్దేశం చేసే అవకాశం ఉంది. జిల్లాలో 90 వ్యవసాయ క్లస్టర్లు ఉండగా, ఒక్కో క్లస్టర్‌కు ఒక్కో వ్యవసాయ విస్తరణ అధికారిని నియమించారు. వ్యవసాయ క్లస్టర్లకు 'రైతు సమావేశ మందిరాలు' నిర్మించాలని నిర్ణయించారు. కొత్తగా ఏర్పాటయ్యే గ్రామ రైతు సమన్వయ సమితిలు ఈ క్లస్టర్ కేంద్రాలకు అనుసంధానంగా పనిచేస్తాయి. రైతులకు అవసరమయ్యే ఇన్‌పుట్స్, ఎరువులు, విత్తనాలు తదితరాలు క్లస్టర్ కేంద్రాల నుంచి అందజేస్తారు. రైతు సమావేశ మందిరాల నిర్మాణానికి సంబంధించి భూమిని కేటాయించాల్సిందిగా వ్యవసాయ శాఖ కలెక్టర్‌ను కోరింది. ఒకే విడతలో భూములు ఇచ్చే పరిస్థితి లేకపోవడంతో, దశల వారీగా నిర్మించాలని నిర్ణయించారు. ఇప్పటి వరకు నాలుగు క్లస్టర్ కేంద్రాల్లో మాత్రమే భూమిని గుర్తించినట్లు సమాచారం. తొలి దశలో మండల కేంద్రాల్లో రైతు సమావేశ మందిరాల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

చేపాచేపా.. లెక్క పక్కాయేనా?

▶మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ ఉద్దేశం. ఇంతవరకు బాగానే ఉన్నా ఆచారణలో మాత్రం లక్ష్యం నీరుగారుతోంది. గత ఏడాది అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లకు తలొగ్గి లెక్కలు చూడకుండానే పిల్లలను చెరువు, కుంటల్లో వదిలేశారని ఆరోపణలు ఉన్నాయి. గత సంవత్సరం పుల్‌కల్ మండల పరిధిలోని పలు చెరువులతో పాటు సింగూరు ప్రాజెక్టులో చేప పిల్లలను వదిలారు. సింగూరులో 59 లక్షల చేప పిల్లలను వదిలారు. కొత్త చెరువులో 2 లక్షల చేప పిల్లలను వదలాల్సి ఉండగా లక్ష 50 వేలు మాత్రమే వదిలినట్లు అప్పట్లో సింగూరు మత్స్యకార సొసైటీ సభ్యులు ఆరోపించారు. చేపలు వదిలే సమయంలో తక్కువగా ఉన్నాయని ప్రశ్నించగా ప్రస్తుతం ఇవే వచ్చాయని తర్వత మరో లక్ష వదులుతామని చెప్పిన వారు రెండో విడతలో 20 వేల పిల్లలను మాత్రమే వదిలినట్లు విమర్శలు ఉన్నాయి. మత్స్య శాఖ అధికారులు ఏ గ్రామానికి ఎన్ని చేప పిల్లలు కేటాయించారు, క్షేత్రస్థాయిలో ఎన్ని వదిలారు అనే లెక్కలకు పొంతన లేకుండా పోయింది. కాంట్రాక్టర్లు డీసీఎంలలో తీసుకొచ్చి ట్యాంక్‌ల నుంచి నేరుగా నీటిలో వదలడంతో లెక్కలు వేయడం సాధ్యం కావడం లేదని, దీంతో కోటి చేప పిల్లలను వదలాల్సి ఉంటే కనీసం పది లక్షల వరకు తక్కువగా వదులుతున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.

నేడు మంత్రి తలసాని రాక..

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ బుధవారం సింగూరులో చేప పిల్లలను వదలనున్నట్లు మత్స్య శాఖ ఏడీ సుజాత తెలిపారు. ఉదయం 11 గంటలకు మంత్రి ప్రాజెక్టు వద్దకు చేరుకుని చేప పిల్లలను వదులుతారని, జిల్లాలోని మత్స్యకారులు, లైసెన్స్ కలిగిన వారు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె సూచించారు.

తక్కువ ఉంటే ఫిర్యాదు చేయండి..

మత్స్యకారుల సహకార సంఘం సభ్యులు స్వయంగా పరిశీలించిన తర్వతే చెరువులు, కుంటల్లో చేప పిల్లలను వదలాలి. గత ఏడాది అక్కడక్కడా చేప పిల్లలను తక్కువగా వదిలినట్లు ఫిర్యాదులు వచ్చిన మాట వాస్తవమే. ఈసారి అలా జరగకుండా టెండర్లు వేసి చేప పిల్లలను సరఫరా చేయడం జరుగుతుంది. ఇందుకు ప్రభుత్వం మార్గదర్శకాలను సూచించింది. వాటి ప్రకారం ఎక్కడా తక్కువ వదిలే అవకాశం లేదు. ఎక్కడైనా తక్కువగా వస్తే నేరుగా ఫిర్యాదు చేయొచ్చు.

- సుజాత, మత్స్యశాఖ ఏడీ

నల్లవాగుకు జలకళ



నిండుకుండలా నల్లవాగు

సిర్గాపూర్(నారాయణఖేడ్): జిల్లాలో మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు అయిన నల్లవాగుకు వరద ప్రభావం కొనసాగుతోంది. ఇటీవలి వర్షాలకు ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి జలకళను సంతరించుకుంది. మంగళవారం మధ్యాహ్నాం నాటికి ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 222 క్యూసెక్కులు ఉండగా, ఔట్ ఫ్లో అలుగు ద్వారా 102 క్యూసెక్కులు ఉంది. ఆయకట్టుకి ఎడమకాల్వ ద్వారా 30 క్యూసెక్కులు, కుడి కాలువ ద్వారా 90 క్యూసెక్కుల నీరు బయటికి వెళ్తున్నట్లు ప్రాజెక్టు ఏఈఈ సూర్యకాంత్ తెలిపారు

సింగూరుకు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో



ప్రాజెక్టులో 522 మీటర్లకు చేరిన నీటి మట్టం


పుల్‌కల్(అందోల్): సింగూరు ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం కొనసాగుతోంది. ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు తోడు మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతం నుంచి వరదలు వస్తున్నందున ప్రాజెక్టులో నీటి మట్టం రోజురోజుకూ పెరుగుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 522.050 మీటర్లకు చెరింది. మంగళవారం ఉదయం వరకు ప్రాజెక్టులోకి 8,849 క్యూసెక్కుల నీటి ఇన్‌ఫ్లో ఉందని డీఈ బాలగణేశ్ తెలిపారు. ఔట్‌ఫ్లో 280 క్యూసెక్కులు ఉందన్నారు. ప్రస్తుతం 20 టీఎంసీల నీటి మట్టానికి చేరిందని చెప్పారు.

గేట్లకు మరమ్మతులు

సింగూరు ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు ముమ్మరంగా సాగుతున్నాయి. గేట్ల నుంచి నీటి లీకేజీలను అరికట్టేందుకు ప్రభుత్వం రూ.కోటి 20 లక్షలు మంజూరు చేసింది. దీంతో నాలుగు నెలలుగా పనులు సాగుతున్నాయి. తాజాగా ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో పెరగడంతో అధికారులు నలుగురు గజ ఈతగాళ్లతో మరమ్మతు పనులు చేయిస్తున్నారు. ఇందుకోసం వీరు ప్రత్యేక మాస్క్‌తో పాటు నీటిలో లీకేజీలు ఎక్కడెక్కడున్నాయి అని చూసేందుకు మాస్క్‌కు అమర్చిన చిన్నపాటి కెమెరాను వినియోగిస్తున్నారు. గంటల తరబడి నీటిలో ఉండేందుకు అవసరమైన ఆక్సిజన్ సిలిండర్లను ఏర్పాటు చేసుకున్నారు.



దేవుడా నరకం అనుభవిస్తున్నా...


హాస్టల్‌లో గదిలోని గోడపై విద్యార్థుల రాతలు

- రత్నపురి కళాశాలలో విద్యార్థిని ఆత్మహత్యపై దర్యాప్తు
- హాస్టల్ గది గోడలపై తమ ఇబ్బందులు రాసిన స్టూడెంట్స్
- సహస్ర మృతిపై ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీమ్

హత్నూర(సంగారెడ్డి)

'దేవుడా నరకం అనుభవిస్తున్నా.. ఈ కాలేజీలో చదవడం వ్యర్థం'.. ఇలా హాస్టల్ గోడపై తన ఆవేదనను వెళ్లగక్కి ఆదివారం రాత్రి ఆత్మహత్య చేసుకుంది రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని. హత్నూర మండలం తుర్కలఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిక్ ఇంజినీరింగ్‌లో నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తికి చెందిన అనాకపల్లి రాజశేఖర్, అరవింద దంపతుల కుమార్తె సహస్ర(17) పాలిటెక్నిక్ కాలేజీలోని ఆదివారం రాత్రి ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. మృతురాలి తండ్రి రాజశేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సోమవారం దర్యాప్తు ప్రారంభించారు. ఎస్సై రాజేశ్‌నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రత్నపురి వ్యవసాయ పాలిటెక్నిల్ కళాశాలలో క్లూ టీమ్‌తో విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న గదితో పాటు పక్కన గదులు, కళాశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సహస్ర తన గదిలో గోడపై.. 'దేవుడా నరకం అనుభవిస్తున్నా.. ఈ కాలేజిలో చదవడం వ్యర్థం..' అని రాసి ఉండటంతో పాటు ఇతర గదుల్లో కూడా విద్యార్థినులు తమ ఇబ్బందులను ఇదే విధంగా గోడలపై రాసినట్టు ఎస్సై రాజేశ్‌నాయక్ తెలిపారు. హాస్టల్‌కు మహిళా వార్డెన్, ఏఎన్‌ఎం లేని విషయం తమ దర్యాప్తులో వెల్లడైందని చెప్పారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు. సహస్ర ఆత్మహత్యతో కళాశాలలో చదువుతున్న విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు.


హాస్టల్‌లో ఆధారాలు సేకరిస్తున్న క్లూ టీమ్


సహస్ర మృతదేహం

పొగాకు అక్రమ తరలింపు.. డీసీఎం సీజ్


సీజ్ చేసిన వాహనం వద్ద పోలీసులు

జహీరాబాద్: పక్క రాష్ట్రం కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న పొగాకు ఉన్న వ్యాన్‌ను మంగళవారం చిరాగ్‌పల్లి పోలీసులు సీజ్ చేశారు. సీఐ నాగరాజ్ కథనం ప్రకారం.. హైదరాబాద్ ప్రాంతానికి చెందిన యూనస్ కర్ణాటకలోని బీదర్‌లో ఓ ట్రాన్స్‌పోర్టులో సోయాబీన్ తరలించేందుకు వాహనాన్ని బుక్ చేశాడు. అయితే, వ్యాన్‌లో సోయాబీన్‌కు బదులు పొగాకు తరలిస్తున్నాడు. వాహనం పటాన్‌చెరు దాటిన తర్వాత తనకు ఫోన్ చేయాల్సిందిగా ట్రాన్స్‌పోర్టుకు ఆదేశించాడు. ఈక్రమంలో చిరాగ్‌పల్లి వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పొగాకు వ్యాన్‌ను సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేశారు. సరుకు విలువ రూ.4 లక్షలు ఉందని పోలీసులు తెలిపారు. తనిఖీల్లో ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన సోదరుడిపై కేసు

కల్హేర్(నారాయణఖేడ్): పాతకక్షల నేపథ్యంలో గొడవపడి దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు కల్హేర్ ఎస్సై ఏడుకొండలు మంగళవారం తెలిపారు. మండలంలోని బాచేపల్లి నాగనికుంట తండాకు చెందిన రమావత్ చందర్, అతని సోదరుడు రాములు పాతకక్షలతో గొడవకు పాల్పడ్డారు. ఈక్రమంలో చందర్‌పై రాములు దాడి చేయడంతో గాయాలయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

పశువులను అడ్డగించిన వ్యక్తులు రిమాండ్

శివ్వంపేట(నర్సాపూర్): పోలీసుల అదుపులో ఉన్న పశువుల వాహనాన్ని అడ్డుకున్న 8 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై గంగరాజు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరులో సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈనెల 23వ తేదీన నర్సాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా గూడూర్ నుంచి అక్రమంగా డీసీఎం, ఆటోల్లో 20 ఎడ్లు, దూడలు తరలిస్తున్న వ్యక్తులు కనిపించారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలించడంతో పోలీసులు కేసు నమోదు చేసి పశువుల వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. కాగా, నర్సాపూర్ నుంచి పశువులను నాచారంలోని గోశాలకు హోంగార్డులు ఉమేశ్, రాజు తీసుకొస్తుండగా శివ్వంపేట పంచాయతీ మధిర గ్రామం గూడూర్ వద్ద ఎనిమిది మంది అడ్డుకొని పశువులను దింపివేశారు. అంతేకాకుండా హోంగార్డులపై దాడికి పాల్పడ్డారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న మహమ్మద్ అన్వర్, మహమ్మద్ హైమద్, యునూస్, అఫ్జల్, ఉమర్, ఆసిఫ్, ఇలియాస్, యాదుల్లపై కేసులు నమోదు చేసినట్టు ఎస్సై చెప్పారు. ఫ్జల్, యాదుల్ పరారీలో ఉన్నారని చెప్పారు. నిందితులను మెదక్ స్పెషల్ మొబైల్ జ్యుడిషియల్ కోర్టులో హాజరుపరిచారు.


నిందితులను చూపుతున్న ఎస్సై

యథేచ్ఛగా రీసైకిల్ చేసిన బియ్యం విక్రయాలు

సరుకును సీజ్ చేసిన విజిలెన్స్ అధికారులు

రాయపోలు(దుబ్బాక): మండలంలోని రామారంలో మహాలక్ష్మి రైస్‌మిల్లుపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేసి.. రీసైకిల్ చేసి విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. విజిలెన్స్ ఓఎస్డీ విశ్వనాథం, సిద్దిపేట డీఎస్ఓ వెంకటేశ్వర్లు వెల్లడించిన కథనం మేరకు వివరాలు.. రామారంలోని మహాలక్ష్మి రైస్‌మిల్లులో బియ్యం రీసైకిల్ చేసినట్లు సమాచారం అందడంతో విజిలెన్స్ అధికారులు మంగళవారం దాడులు చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇదే రైస్‌మిల్లుపై దాడిచేసి 250 క్వింటాళ్ల రేషన్ బియ్యం, 50 క్వింటాళ్ల నూకలు సీజ్‌చేసిన అధికారులు సరుకును అక్కడే ఉంచేశారు. దీంతో నిర్వాహకులు మొత్తం 250 క్వింటాళ్ల బియ్యం, నూకలను అమ్మేసుకున్నారు. కాగా, మళ్లీ 250 కిలోల రేషన్ బియ్యాన్ని రీసైకిల్ చేసి.. విక్రయించేందుకు సిద్ధమైన విషయం తెలుసుకొని మంగళవారం అధికారులు దాడులు నిర్వహించారు. ఆపై సరుకును దౌల్తాబాద్‌లోని మండలస్థాయి గిడ్డంగికి తరలించారు. విజిలెన్స్ దాడుల విషయం తెలుసుకున్న డీఎస్ఓ వెంకటేశ్వర్లు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అక్రమాలకు పాల్పడిన రైస్‌మిల్లును వెంటనే సీజ్ చేయాలని విజిలెన్సు అధికారులకు సూచించారు. అలాగే రైస్‌మిల్లుకు విద్యుత్ కనెక్షన్‌ను తొలగించాలని ఆదేశించారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారుల కమల్‌పాషా, రాములు, వేణుగోపాల్ తదితరులున్నారు.


రీసైకిల్ చేసిన బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ప్రేమ ఓడిపోతుందేమోనని ఆత్మహత్య


రేణుక మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

నిజాంపేట(మెదక్): ఓ యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. వివరాలు.. బచ్చురాజ్‌పల్లి గ్రా మానికి చెందిన కొకట్ల రమేశ్, యాదమ్మ దంపతుల కు మార్తె రేణుక(19) అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమించింది. అయితే, ఇద్దరి కులాలు వేరు కావడంతో తమ ప్రేమను తల్లిదండ్రులు ఒప్పుకోరేమో అన్న అనుమానంతో రేణుక సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మంది తాగింది. కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం ఇంటికి వచ్చి చూసే సరికి రేణుక విగతజీవిగా కనిపించింది. మృతురాలు తండ్రి రమేశ్ ఫిర్యా దు మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

అదుపుతప్పిన కూలీల ఆటో

- ప్రమాదంలో పలువురికి గాయాలు
- చికిత్స పొందతూ ఒకరు మృతి


బోల్తాపడిన ఆటో, (ఇన్‌సెట్‌లో) చెందు స్వామి మృతదేహం

రాయపోలు(దుబ్బాక): అదుపుతప్పి ఆటో బోల్తా పడటంతో ఒకరు మృతిచెందిన సంఘటన దౌల్తాబాద్ మండలం సూరంపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. దౌల్తాబాద్ ఎస్సై స్వామి తెలిపిన వివరాలు.. చేగుంట మండలం రాంపూర్‌కు చెందిన 16 మంది వ్యవసాయ కూలీలు దౌల్తాబాద్ మండలం లింగరాజుపల్లికి చెందిన ఆటోలో తొగుట మండలం లింగాపూర్‌లో పత్తి చేలో కలుపు తీసేందుకు వెళ్తున్నారు. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి ఎల్లమ్మ ఆలయం సమీపంలో ముందు వెళ్తున్న ఆటోను వీరు ప్రయాణిస్తున్న ఆటో ఢీకొట్టింది. దీంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఘటనలో దాదాపు 10 మంది గాయపడ్డారు. తీవ్రంగా గాయపడిన చెందు స్వామి(52) సిద్దిపేట ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. కిచ్చుగారి నర్సవ్వ, కాశమైన యాదవ్వ, చాకలి నర్సవ్వ, చెందు సిద్ధవ్వ, హేమలత, బాలయ్య, శోభ తదితరులు సిద్దిపేట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

తల్లి మందలించిందని అదృశ్యం


సతీశ్

పటాన్‌చెరుటౌన్: ఉద్యోగం చేయాలని తల్లి మందలించడంతో ఓ యువకుడు అదృశ్యమైన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సందీప్ కథనం ప్రకారం.. పటాన్‌చెరు మండల పరిధి ఇస్నాపూర్ గ్రామానికి చెందిన బలరాం రెండో కుమారుడు సతీశ్(22) ఏ పని చేయకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. దీంతో అతని ఎక్కడైనా పని చేయడమని తల్లి మందలిండచంతో ఈనెల 26వ తేదీ రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లేకపోవడంతో మంగళవారం పటాన్‌చెరు పోలీసులకు బలరాం ఫిర్యాదు చేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

సంగారెడ్డి వాతావరణం

గరిష్టం కనిష్టం

32.0°/24.6°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా



మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టొటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి .

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :గదుల వివరాలు:

ఉచిత గదులు – 3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు – 7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు – 25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు – 10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం – 200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం – 230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



కొమురవెల్లి ఆలయ సమాచారం

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లిలోని మల్లికార్జునస్వామి ఆలయంలో మంగళవారం భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. ఆలయ ముఖ మండపం నుంచి అర్ధ మండపం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

నిత్య పూజలు:


ఆలయంలో తెల్లవారుజామున 4 నుంచి 4:30 వరకు స్వామివారి మేలుకొలుపు(ఒగ్గు ప్రార్థన), ఉ.4:30 నుంచి 5 వరకు సుప్రభాతం, ఉ.5 నుంచి 6 వరకు స్వామివారికి తీర్థపు బిందె తెచ్చుట(రుద్రాభిషేకం), మ.12కు మహానివేదన(ద్వార బంధనం), ఉ.6 నుంచి రాత్రి 7 వరకు దైవ దర్శనం. రాత్రి 7:30 స్వామివారికి నిత్యాభిషేకం, రాత్రి 8:30 నిమిషాలకు ద్వార బంధనం.

ఆర్జిత సేవలు:

ఉ.6 నుంచి ఉ.10 వరకు అభిషేకాలు, ఉ.9 నుంచి సా.6 వరకు వాహన పూజలు, ఉ.10:30 నుంచి స్వామివారి నిత్య కల్యాణం, రాత్రి 8 గంటలకు ఒగ్గు ప్రార్థన(పవళింపు సేవ).

ఆలయంలో బుధవారం గదుల సమాచారం:

రూ.300 గదులు 87 ఖాళీగా ఉన్నాయి.
రూ.600 గదులు 32 ఖాళీగా ఉన్నాయి.
దేవస్థాన కార్యాలయ ఫోన్: 08710–226201.
రామకృష్ణారావు, ఆలయ ఈఓ, ఫోన్:94910 00652.
ఎం.పోచయ్య, గదుల విచారణ ఇన్‌చార్జి,
ఫోన్:95537 83488.





Padi-Panta

నత్రజని లోపం.. పంటకు శాపం

- సస్యరక్షణ చర్యలే పత్తికి ఊతం
- రసాయన మందులతో గులాబీ రంగు పురుగు నాశనం

హుస్నాబాద్‌రూరల్:

తెలంగాణ వ్యవసాయ భూముల్లో ఎక్కువ శాతం నత్రజని లోపం ఉందని, ఎక్కువగా కుస్కీ నేలల్లో నత్రజని శాతం ఉండటం వల్ల పంటల ఎదుగుదలకు శాపంగా మారుతోందని హుస్నాబాద్ వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. నత్రజని లోపాన్ని రైతులు గుర్తించి దశలవారీగా యూరియా, పొటాష్, రసాయన ఎరువులు పంటలకు అందిస్తే మంచి ఎదుగుదల ఉంటుందని చెప్పారు. ప్రస్తుతం పూత దశలో ఉన్న పత్తి పంటకు గులాబీ రంగు పురుగు ఆశిస్తోందని, నివారణ చర్యలు పాటించి పంటలను కాపాడుకోవాలని సూచిస్తున్నారు.


ఎండు తెగులుతో వాడిన పత్తి చేను

గులాబీ రంగు పురుగు

పత్తి పంట పూత దశలో ఉన్నప్పుడు గులాబీ రంగు పురుగులు వచ్చి పూత తినడం వల్ల పువ్వు వాడిపోయి పంటకు నష్టం జరుగుతుంది. గులాబీ రంగు పురుగులను గుర్తించి సస్యరక్షణ చర్యలు తీసుకోంటే పంటల దిగుబడులను పెంచుకోవచ్చు.

సస్యరక్షణ చర్యలు

వేప గింజల కాషాయం 5 మిల్లీలీటర్ల నీటిలో కలిపి పత్తి పంట చేళ్లపై పిచికారీ చేయాలి. రసాయన మందులైన ప్రొఫినోపోన్స్ 2 మి.లీ.లను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేదా క్లోరోఫైడ్ఫస్ 2 మి.లీ.లను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. లేదా ఫినాల్‌ఫాస్ 2 మి.లీ.లను లీటరు నీటిలో కలిపి 45 రోజుల నుంచి 120 రోజుల మధ్యన పంటపై పిచికారీ చేస్తే గులాబీ రంగు పురుగులను నివారించవచ్చు.

పక్షి ఎర స్థావరాలు:

గులాబీ రంగు పురుగుల నివారణకు పక్షి ఎరలు ఏర్పాటు చేయడం వల్ల పురుగులను నివారించవచ్చు. పత్తి పంటలో అక్కడక్కడా పక్షులు వాలే విధంగా కర్రలు ఏర్పాటు చేయాలి. కర్రలపై పక్షులు చేరి పత్తి పంట పువ్వులపై వచ్చే గులాబీ పురుగులను గుర్తించి తినేస్తాయి. ఈ విధంగా గులాబీ రంగు పురుగుల నుంచి పత్తి పంటను కాపాడుకోవచ్చు.


నాగరాజు
హుస్నాబాద్ వ్యవసాయాధికారి

ఎండు తెగుళ్ల నివారణ చర్యలు

అధిక వర్షపాతం వల్ల నల్ల రేగడి భూముల్లో నీరు నిలవడం వల్ల పత్తి పంటకు ఎండు తెగుళ్లు వస్తాయి. ఎండు తెగులు ఫంగస్ భూమి లోపల నుంచి పారడం వల్ల పత్తి చెట్టు వాలి.. ఎండి పోయే ప్రమాదం ఉంది.

నివారణ చర్యలు

అధిక వర్షం కురిసినప్పుడు పత్తి పంట చేలో నీళ్ల నిల్వ ఉండకుండా చూడాలి. ఎండు తెగులు వస్తే 3 గ్రాములు కాఫర్ ఆక్సిక్లోరైడ్‌ను లీటరు నీటిలో కలిపి పత్తి చెట్ల మొదళ్లు తడిచేలా పిచికారీ చేయాలి. తెగులు వల్ల ఎండిన పత్తి చెట్లపైనా ఈ రసయనాన్ని పిచికారీ చేయవచ్చు.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
138	158

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.


ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు



హలో సాక్షి..
సంగారెడ్డి టౌన్: 9985489901,
సంగారెడ్డి రూరల్ 7702108156
సంగారెడ్డి అర్బన్: 9573701997
సంగారెడ్డి జోన్: 8501925249
సదాశిపేట:9705347294
సదాశిపేట రూరల్: 9346469540
కొండాపూర్: 9989326068
హత్నూర: 9966910336
సంగారెడ్డి క్రైం 9493537021

గాడి తప్పుతున్న గ్రామ పాలన

- 22 గ్రామపంచాయతీలకు ఆరుగురే కార్యదర్శులు
- పేరుకుపోతున్న సమస్యలు
- అవస్థలు పడుతున్న ప్రజలు

కొండాపూర్(సంగారెడ్డి): పల్లెలో ప్రజల బాగోగులు చూసుకోవాల్సిన పంచాయతీల పాలన పడకేసింది. ఇన్‌చార్జిల పాలనతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి. సిబ్బంది అరకొరగా ఉండడంతో పాటు ఉన్న కార్యదర్శులు సైతం అందుబాటులో లేకపోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వీధిలైట్లు వెలగక, మంచినీరు రాక, మురుగు రోడ్లపైన ప్రవహిస్తున్న, ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండడంతో పల్లె ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విదంగా కార్యదర్శుల నుండి ఏదైనా ధ్రువీకరణ పత్రం పొందాలంటే గగనంగా మారింది. పంచాయతీల పాలన దుస్థితిపై పాలకులు గానీ,ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో 22 గ్రామ పంచాయతీలకు కేవలం 6 గురు కార్యదర్శులు మాత్రమే వున్నారు మండలంలో 9 క్లస్టర్‌లుగానూ 9 మంది కార్యదర్శులు వుండాలి. రెండేళ్ల క్రితం 9 మంది కార్యదర్శులు వుండేవారు. సుమారు రెండు సంవత్సరాల నుండి 3 ముగ్గురు కార్యదర్శులు వేరే చోటికి బదిలీపై వెళ్ళినా వారి స్థానంలో ఇప్పటివరకు కార్యదర్శులను నియమించలేదు.దీంతో అప్పటినుండి ఒక్కో కార్యదర్శికి అదనంగా మూడు గ్రామపంచాయతీలకు ఇన్‌చార్జిలుగా విదులు నిర్వహిస్తుండడంతో గ్రామ పంచాయతీ పాలన ఇబ్బందిగా మారింది. దీంతో ఏ పంచాయతీకి కూడా న్యాయం చేయలేకపోతున్నామనీ కార్యదర్శులు సైతం ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పని భారం కావడంతో కార్యదర్శులు కూడా గ్రామాల్లో అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కార్యదర్శులు చేయాల్సిన పనులు

ప్రతీ నెల పింఛన్లను పంపిణీ చేయడంతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి పథం వైపు నడిపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.అందులో భాగంగా వీధిలైట్లు,అవసరం ఉన్న చోట మురుగు కాలవలను నిర్మించడంతో పాటు మురుగును ఎప్పటికప్పుడు తొలగించడం.గ్రామంలో మంచినీటి సమస్యలు రాకుండా చూసుకోవడం, గ్రామాలలో పారిశుద్ధ్యం, ఇంకుడు గుంతల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించి వంద శాతం మురుగుదొడ్లు చ ర్యలు సుకోవడం,పంచాయతీ పన్ను లు వసూళ్ళు చే యడం,జనన,మరణ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చే యడం వంటి తదితర పనులపై పూర్తి దృష్టి సారించాలి. కానీ ప్రస్తుతం కేవలం పించన్ల సమయం, పంచాయతీ పన్నుల సమయంలో మాత్రమే కార్యదర్శులు గ్రామాలలోకి వస్తున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. గ్రామాల్లోని తమకు అవసరమైన ధ్రువీకరణపత్రాల నిమిత్తం నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శులు ఎప్పుడు ఏ గ్రామంలో ఉంటారో తెలియక నాన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటున్నారు.మండలంలో పని చేసే కార్యదర్శులు సైతం జిల్లా కేంద్రంలో నివాసం వుండడం వల్ల కార్యాలయానికి ఉదయం 11 గంటలకు వచ్చి మద్యాహ్నం 3 గంటల వరకు తిరిగి వెళ్ళిపోతున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. మదిర గ్రామాల పరిస్థితి మరీ అధ్వానంగా వుంది.అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూసిన సందర్భాలు కూడా లేవు.మదిర గ్రామాల ప్రజలు నిత్యం సమస్యలతో అల్లాడుతున్న కార్యదర్శులు కేవలం పంచాయతీ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారనీ.ఇలా వస్తే మదిర గ్రామలలో గల ప్రజలు అవసరాలు ఎలా తీరుతాయనీ అధికారులను ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతీ గ్రామానికి ఒక కార్యదర్శిని నియమించి ,గ్రామాలలో పూర్తి స్థాయిలో అందుబాటులో వుండే లా అధికారులు చర్యలు తీసుకోవాలనీ పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మాచేపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం

నానా అవస్థలు పడుతున్నాం



పంచాయతీ కార్యదర్శులు లేక నానా అవస్థలు పడుతున్నాం.ఏదైనా ధ్రువీకరణపత్రం కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తమైంది.

–రాములు గడిమల్కాపూర్

ఉన్నతాధికారులకు నివేదిక అందించాం



మండలంలో 22 పంచాయతీలకు 6 గురు ఉన్న మాట వాస్తవమే. కార్యదర్శులు లేని గ్రామాల్లో ఉన్న వారికే అదనపు బాధ్యతలు అప్పగించాం. ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవించాం.

–స్వప్న,ఎంపీడీఓ



సదాశివపేట పట్టణంలో నిత్యం వాహనదారులు, పాదచారులతో రద్దీగా ఉండే శాస్త్రిరోడ్డు గుంతలు పడి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. లోపలికోట హనుమాన్ మందిరం సమీపంలోని సీసీ రోడ్డుపై గుంతలు పడినందున ద్విచ క్రవాహనదారులు రాత్రి వేళ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది, ఏమాత్రం చినుకుపడిన ఆగుంతల్లో నీళ్ల నిలిచి వచ్చిపోయే వాహనదారులు పాదచారులపై పడుతున్నాయి, అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలి.

–సదాశివపేట(సంగారెడ్డి)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

న్యూస్ బాక్స్

కాలుష్య నివారణకు కృషి

హత్నూర(సంగారెడ్డి): కాలుష్య వ్యతిరేక నివారణ సమితి నర్సాపూర్ తాలుకా కన్వీనర్‌గా హత్నూర మండలం చం దాపూర్‌కి చెందిన సురేందర్‌రెడ్డిని నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శంకర్ నియామక ఉత్తర్వులు వెలువరించారు. సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తాలుక కన్వీనర్‌గా నియమించిన శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వేతన ఒప్పందం అమలు చేయాలి

సంగారెడ్డి క్రైం:వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మెదక్ రీజియన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల్లో జీపు జాత నిర్వహిస్తామని తెలిపారు. తుల్జయ్య,అంజాగౌడ్, విశ్వేశ్వర్, నాగేష్,జ్యోతి పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలి

సంగారెడ్డి క్రైం:నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని నాయి బ్రాహ్మణుల జిల్లా యువసేన అధ్యక్షుడు మారెపల్లి నర్సింలు డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి కోసం రూ.250కోట్లు కేటాయించామని గతంలో సీఎం ప్రకటన చేశారని, నేటికి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా నాయీ బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలను అందించాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

సీపీఎస్ రద్దు చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీపీఎస్ విధానం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక ఐబీలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఐబీ నుండి కలెక్టర్‌రేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలన్నారు. భోజన విరామ సమయాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి మండల డివిజన్ అధికారులకు వినతిపత్రాలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టీటీజేఏసీ భాగస్వామ్య పక్షాలు పీఆర్‌టీయూటీఎస్, టీఆర్‌టీఎఫ్, టీఎస్‌జీహెచ్‌ఎంఎ, టీఎస్‌టీఎఫ్, టీటీ యూ, టీఎస్‌పీటీఏ సంఘాల అధ్యక్షులతో పాటు టీఎన్‌జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్‌లు పాల్గొన్నారు

కొండాపూర్‌లో ..

మానవ వనరుల కేంద్రం ఆవరణలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యలో సీపీఎస్ రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించి నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్ ప్రవీణ్‌కుమార్, పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు శాంతకుమార్, ఉపాధ్యాయులు రమేష్, చండీశ్వర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో..

సెప్టెంబర్ 1న టీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు అరవింద్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్‌ఆవిష్కరించారు.

లోకల్ వాయిస్

'పాత పెన్షన్' కొనసాగించాలి



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): 2004 సెప్టెంబర్ నుంచి నియామకమైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. పెన్షన్ పొందడం ప్రతి ఉద్యోగి హక్కు అని సుప్రీం కోర్టు 1982లో తీర్పు ఇచ్చింది.కోర్టు తీర్పును గౌరవించి ఉద్యోగులకు పాత పెన్షన్ కొనసాగించాలి.సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

–రాజ్‌కుమార్,
టీఎస్ సీపీఎస్‌ఈఎస్ నేత

ప్రజల సహకారం తప్పనిసరి

జిల్లా డబ్ల్యూహెచ్‌ఓ ఆఫీసర్ చిరాగ్



న్యాల్‌కల్‌లోని శ్రీవాణి విద్యాలయంలో చిన్నారులకు టీకా మందు వేస్తున్న వైద్య సిబ్బంది

న్యాల్‌కల్(జహీరాబాద్): ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఏ కార్యక్రమైన విజయవంతం కావాలంటే ప్రజల సహకారం తప్పనిసరని జిల్లా డబ్ల్యూహెచ్‌ఓ ఆఫీసర్ చిరాగ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని న్యాల్‌కల్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో పర్యటించిన ఆయన చిన్నారులకు వేస్తున్న మీజెల్స్, రుబెల్లా టీకా మందు శిబిరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చిరాగ్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 62 శాతం మందికి రుబెల్లా టీకా మందు వేశామన్నారు. జహీరాబాద్, కోహీర్ మండలాల్లో ఓ వర్గానికి చెందిన ప్రజలు సహకరించకపోవడంతో అనుకున్న లక్ష్యం చేరుకోవడం లేదన్నారు. మీజెల్స్, రుబెల్లా టీకా మందు వేసుకోకపోవడంతో మళ్లి వ్యాధి వ్యాప్తి చెందుతుందన్నారు. సంగారెడ్డి, నారాయణఖేడ్ తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందన్నారు. ఆయన వెంట వైద్య సిబ్బంది గోపిరాజ్, సరళ, తదితరులు ఉన్నారు.

6 నుంచి కళా ఉత్సవ్ పోటీలు

కొండాపూర్(సంగారెడ్డి): ఏక్ భారత్– శ్రేష్ఠ్ భారత్ అనే ఇతి వృత్తంపై జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ఉన్నత, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కళా ఉత్సవ్ 2017 పేరిట పోటీలను నిర్వహించనున్న జిల్లా విద్యాధ/కారి విజయకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సెప్టెంబర్ 6, 7వ తేదీల్లో సంగారెడ్డిలోని గాంధీ సెంటినరీ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రూపులుగా మాత్రమే పోటీలు ఉంటాయన్నారు. 6వ తేదీన సంగీతం పోటీలు(8 మంది విద్యార్థుల గ్రూపు), దృశ్య కళలు గ్రూపు నలుగురు విద్యార్థులకు (చిత్రలేఖనం, పెయింటింగ్, శిల్పకళ, క్రాఫ్ట్), 7వ తేదీన నృత్య పోటీలు 8 మంది విద్యార్థుల గ్రూపు, థియేటర్ పోటీలు (డ్రామ) 10 మంది విద్యార్థుల గ్రూపు ఉండాలన్నారు. జిల్లాస్థాయిలో నిర్వహించే ఈ పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ఎలాంటి వసతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం లేదన్నారు. సొంత ఖర్చులతో పాల్గొనాలన్నారు. జిల్లాస్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు ప్రయాణ ఖర్చులు విద్యాశాఖ చెల్లిస్తుందన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల జారీపై హర్షం

సంగారెడ్డి టౌన్: పాత్రికేయుల అనుభవ అర్హతను పదేళ్ల నుంచి ఐదేళ్లకు తగ్గిస్తూ అక్రిడిటేషన్ కార్డుల జారీకి ప్రభుత్వం అంగీకరించడంపై టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర నాయకుడు ఫైసల్ అహ్మద్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం డీపీఆర్‌ఓ యామినిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీ, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి మేరకు కార్డుల జారీకి అంగీకరించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు శేక్ అహ్మద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మార్గదర్శకాలకు విరుద్ధంగా మందుల నిల్వ

అధికారుల పనితీరుపై కేంద్ర బృందం ఆగ్రహం



వివరాలు అడుగుతున్న నేషనల్ హెల్త్‌మిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి శ్రద్ధ తదితరులు

సంగారెడ్డి టౌన్: ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఇరుకు గదిలో ఇతర వస్తువుల మధ్య మందులు నిల్వ చేయడంతో దెబ్బతినే ప్రమాదం ఉందని నేషనల్ హెల్త్‌మిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రతినిధి శ్రద్ధ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యాక్సిన్‌ను నిల్వ ఉంచేందుకు మరో గదిని కేటాయించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సరళకుమారికి సూచించారు. సంగారెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా కేంద్ర ప్రభుత్వ బృందం సభ్యులు మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని మార్క్సనగర్ అర్బన్ పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది ఉద్యోగంలో చేరిన సమయంలో వారు తీసుకున్న శిక్షణ వివరాలు, రోజు వారి విధులు, గర్భిణులకు కల్పిస్తున్న అవగాహన వివరాలు, కాన్పులు, జనాభా, అర్బన్ పీహెచ్‌సీకి విడుదలైన నిధులు, ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీలో మందులను పరిశీలించారు. ఇమ్యూనైజేషన్ ప్లానింగ్ జాబితాను ఎందుకు రాసి ఉంచలేదని అర్బన్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్‌కుమార్, ఇమ్యూనైజేషన్ అధికారి సరళకుమారి, డీఎంఅండ్‌హెచ్‌ఓ మోజీరాం రాథోడ్‌ను ప్రశ్నించారు. వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ వర్కర్లు మాత్రమే సేవలు అందిస్తున్నారని కేంద్ర బృందానికి అధికారులు వివరించారు. ఇందిరాకాలనీ పరిధిలోని అర్బన్ పీహెచ్‌సీని తనిఖీ చేయనున్నట్లు కేంద్రబృందం సభ్యులు వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్‌యూహెచ్‌ఎం కేంద్ర ప్రభుత్వ సమన్వయ కర్త శిల్పి, ఎన్‌హెచ్‌ఎం రాష్ట్ర సమన్వయకర్త డాక్టర్ సందేశ్, తెలంగాణ ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రకాశ్, హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ ప్రోగ్రామ్ ఆఫీసర్ సిద్దార్థ పాల్గొన్నారు.

కల్లు గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



ధర్నా చేస్తున్న గీత కార్మిక సంఘం నాయకులు

కొండాపూర్(సంగారెడ్డి): కల్లు గీత కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఆసరా పథకం పెన్షన్ ఉంటే ఎక్స్‌గ్రేషియా వర్తించదని 164 జీఓ విడుదల చేయడం బాధాకరమన్నారు. ఈ నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. కల్లుగీత వృత్తి చేస్తూ గుర్తింపు కార్డు ఉండి 50 సంవత్సరాలు పైబడిన వారికి మాత్రమే ఆసరా పెన్షన్ ఇస్తున్నారన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులైన వారికి రూ.5 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ.10 వేలు ఇస్తామని ప్రకటించినా... అనేక నిబంధనలు పెట్టడం తో కార్మికులకు అన్యాయం జరుగుతోందన్నారు. నూతన కల్లు విధానంపై జిల్లాస్థాయి సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈత, తాటిచెట్లు నరికిన భూ యాజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. అందరికీ కొత్త జిల్లా పేరుతో గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రాగౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆశన్నగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, యాదగౌడ్, వెంకటేశంగౌడ్, రామాగౌడ్, చెన్నగౌడ్, నర్సింహాగౌడ్ పాల్గొన్నారు.

మొదటిసారి పొంగిపొర్లిన నారింజ

- లోతట్టు ప్రాంతాలు జలమయం
- నీట మునిగిన పంటలు



కోహీర్(జహీరాబాద్): మండలంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. 50.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. వాగులు, వంకలు వరద నీటితో పొంగి ప్రవహించాయి. మండలంలో ప్రసిద్ధి చెందిన నారింజవాగు ఈ వర్షాకాలం సీజన్‌లో మొదటిసారి పొంగి ప్రవహించింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పెసర, మినుము, పత్తి, మొక్కజొన్న తదితర పంట పొలాలు నీట మునిగాయి. పెసర, మినుము పంటలకు కొంత మెర నష్టం వాటిల్లింది. వెనువెంటనే వర్షాలు కురిసి పొలాల్లో నీరు తగ్గకపోతే మిగతా పంటలు కూడా పాడవుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు భారీ వర్షాలు కురవలేదు. చెరువులు నిండలేదు. బావులు, బోర్లలో కొత్త నీరు రాలేదు సరికదా తరిగిపోతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని భారీ వర్షాలు కురిస్తేనే మునుముందు తాగునీరు, సాగునీటికి ఇబ్బందులు తొలగిపోతాయని పేర్కొంటున్నారు.

‘ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం’

సంగారెడ్డి టౌన్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను కాల రాస్తోందని తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వై.శివప్రసాద్ మండిపడ్డారు. మంగళవారం స్థానిక ఐబీ అతిథి గృహంలో వివిధ ఉద్యోగ సంఘాల జేఏసీ ప్రతినిధులతో కలిసి నిరసన కార్యక్రమం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. శివప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 30న రెవెన్యూ ఉద్యోగులందరూ మండల, డివిజన్, జిల్లా కేంద్రాల్లో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టబోయే ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న నల్లబ్యాడ్జిలు ధరించి భోజన విరామ సమయంలో నిరసన తెలపాలన్నారు. టీఎన్‌జీఓ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మామిళ్ల రాజేందర్, టీఎన్‌జీఓ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు సుశీల్‌బాబు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, సంగారెడ్డి రెవెన్యూ డివిజన్ కార్యదర్శి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మానవతారాయ్



అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణఖేడ్: డీఎస్సీ ప్రకటించకుండా నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, ఉద్యోగాలు కల్పించకపోవడంతో యువత ఆత్మ బలిదానాలు చేసుకుంటున్నారని నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కోటూరి మానవతారాయ్ పేర్కొన్నారు. డీఎస్సీని ప్రభుత్వం వేయడంలేదనే బెంగతో భోజనం మానివేసి అనారోగ్యం పాలై మరణించిన రామకృష్ణ కుటుంబ సభ్యులను నారాయణఖేడ్‌లోని నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎంపీపీ సంజీవరెడ్డితో కలిసి ఆయన పరామర్శించారు. అంతకుముందు అంబేద్కర్, రాజీవ్, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోటూరి మానవతారాయ్ మాట్లాడుతూ రామకృష్ణ మృతికి ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. బీఈడీ పూర్తి చేసిన అతని సోదరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ ద్వారా ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి అనంతరం మృతుడు రామకృష్ణ నివాసం నుంచే డీఎస్సీ వేయాలనే డిమాండ్‌తో ఓయూ వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంపీపీ సంజీవరెడ్డి మాట్లాడుతూ డీఎస్సీని కొత్త జిల్లాల ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతుడు రామకృష్ణ కుటుంబ సభ్యులకు ఎంపీపీ సంజీవరెడ్డి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఇస్తారి మహేష్‌రామ్, కాంగ్రెస్ నాయకులు భోజిరెడ్డి, నర్సింహారెడ్డి, వినోద్‌పాటిల్, నరేష్‌యాదవ్, శంకర్ ముదిరాజ్, దారం శంకర్, ప్రభాకర్‌రెడ్డి, సీటీయూ నాయకులు చిరంజీవి, కేవీపీఎస్ నాయకులు నర్సింహులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు కుమార్, డీఎస్సీ అభ్యర్థుల సంఘం రాష్ట్ర నాయకులు శివానందస్వామి పాల్గొన్నారు.

ప్రాజెక్టు దర్శిని



కిన్నెరసాని వచ్చిందమ్మా..

పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలు తీరుస్తున్న ప్రాజెక్టు

భద్రాద్రి కొత్తగూడెం నుంచి తూమాటి భద్రారెడ్డి :

గోదావరి పరీవాహక ప్రాంతం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న కిన్నెరసాని, తాలిపేరు జలాశయాలు సాగునీటి అవసరాలనే కాకుండా పారిశ్రామిక అవసరాలనూ తీరుస్తున్నాయి. గోదావరి దిగువ భాగంలో పాల్వంచ మండలంలో కిన్నెరసాని ప్రాజెక్టు, ఎగువన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టులు ఈ ప్రాంత అభివృద్ధిలో భాగం పంచుకుంటున్నాయి. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఇవి ఎప్పుడూ నిండుగా ఉంటాయి.

పారిశ్రామిక అవసరాల్లో కీలకపాత్ర..

1961లో నిర్మాణం ప్రారంభమైన కిన్నెరసాని 1972లో పూర్తయింది. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మితమైన ఈ ప్రాజెక్టు మొదట్లో కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్ పరిశ్రమలకు నీటిని అందించేది. 2009లో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లోని 10వేల ఎకరాలకు సాగు నీరందించడం ప్రారంభించారు. అదేవిధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలకు తాగునీరు అందుతోంది. కిన్నెరసాని సామర్థ్యం 8.4 టీఎంసీలు. ఇందులో 6.95 టీఎంసీల (26.34 క్యూసెక్కులు) నీటిని వినియోగిస్తున్నారు. మిగిలిన 1.45 టీఎంసీలు డెడ్‌స్టోరేజ్‌గా 365 అడుగుల వరకు ఉంటుంది.

కిన్నెరసాని నుంచి నీటి కేటాయింపులు

కొత్తగూడెం మున్సిపాలిటీకి	0.473 టీఎంసీలు
(కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్) కేటీపీఎస్‌కు	2.712 టీఎంసీలు
పాల్వంచ మున్సిపాలిటీకి	0.200 టీఎంసీలు
నవభారత్ వెంచర్స్ లిమిటెడ్‌కు	0.126 టీఎంసీలు

ఇవే కాకుండా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎండీసీ) కు : 0.031 టీఎంసీలు, పాల్వంచ, బూర్గంపాడు మండలాల్లో 10వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నారు.

గిరిజనుల వరప్రదాయిని.. తాలిపేరు

గోదావరికి ఎగువ భాగంలో తాలిపేరు నదిపై నిర్మించిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మాణం 1986లో పూర్తయింది. దీని నుంచి నీటిని చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని గిరిజన రైతుల పొలాలకు వదులుతారు. ఈ ప్రాజెక్టు సామర్థ్యం 0.75 టీఎంసీలు. దీనికున్న రెండు కాలువల ద్వారా చర్ల, దుమ్ముగూడెం మండలాల్లోని 24,700 ఎకరాలకు సాగునీరు అందుతోంది. అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు పారిస్తారు. 70 మీటర్ల లోతు ఉన్న ఈ డ్యామ్ నుంచి ఎప్పటికప్పుడు నీటిని బయటకు వదలాల్సిందే. అదనపు నీటిని 25 గేట్ల ద్వారా గోదావరిలోకి వదులుతారు.





చిట్టా దొరికింది.. రికవరే.. తరువాయి

నిజానికి ఈ ఏడాది ప్రారంభంలోనే అద్దెకార్ల వినియోగంలో అవకతవకలపై ప్రభుత్వం నివేదిక తెప్పించుకుంది. ర్యాండమ్‌గా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పరిశీలన చేయగా విస్తుపోయే అంశాలు వెలుగుచూశాయి. అక్రమాలకు పాల్పడిందెవరు?.. ఎంత మేరకు? రికవరీ ఎలా? అనే అంశాలపై దృష్టి పెట్టినట్టు సమాచారం.

అధికార్ల బాగోతం

- ఉన్నతాధికారుల కనుసన్నల్లో అద్దె కార్ల వ్యవహారం
- ఏళ్లుగా సాగుతున్న అక్రమ దందా

- ప్రభుత్వ శాఖల్లో పెద్దఎత్తున అక్రమాలు
- ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాలు కాకుండా సొంత వాహనాల వినియోగం

ఆదిలాబాద్ నుంచి గొడిశెల కృష్ణకాంత్ గౌడ్ :

ప్రభుత్వ శాఖల్లో అద్దె వాహనాల వినియోగంపై ఎన్నో ఏళ్లుగా అనేక విమర్శలు వస్తూనే ఉన్నాయి. అయితే ఇన్నాళ్లూ చూసీచూడనట్టు వ్యవహరించిన ప్రభుత్వం ఇప్పుడు కన్నెర్ర చేస్తోంది. అసలు ఏ మేరకు అక్రమాలు జరుగుతున్నాయన్న విషయంపై ఆరాతీయగా కళ్లుచెదిరే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఇప్పటికే ఏఏ జిల్లాల్లో ఎటువంటి అక్రమాలు చోటుచేసుకున్నాయన్న విషయం మొత్తం ఉన్నతాధికారుల చెంతకు చేరిపోయింది.

రూ. 24,000 అద్దె వాహనానికి ఇప్పటి వరకు నెలకు 2,500 కిలో మీటర్లకు రూ. 24,000 చెల్లించే వారు.

రూ. 33,000 జూలై ఒకటి నుంచి నెలకు జిల్లాల్లో రూ.33 వేలకు పెంచారు.

రూ. 34,000 జీహెచ్ఎంసీలో పెంచిన మొత్తం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం..

ప్రధానంగా ప్రభుత్వ శాఖల్లో కొత్త వాహనాల కొనుగోలుపై నిషేధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రభుత్వ శాఖల్లో అత్యవసరమైతేనే వాహనాలను అద్దెకు తీసుకోవాల్సి ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ట్యాక్సీ రిజిస్ట్రేషన్ ఉన్న ప్రైవేట్ వాహనాలను మాత్రమే అద్దెకు తీసుకోవాలి. పెట్రోల్, డ్రైవర్ బత్తా, మెయింటెనెన్స్ చార్జీలు, ఇతర చెల్లింపులను ప్రభుత్వం నిర్ణయించిన మేరకు ఇవ్వాల్సి ఉంటుంది. జిల్లాల్లో మండల, డివిజన్, జిల్లాస్థాయి వరకు అధికారులు అద్దె వాహనాలను వినియోగిస్తున్నారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఎస్పీలకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చింది.

బోగస్ బిల్లులపై ఆడిట్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాహనాల లాగ్ బుక్స్ పరిశీలించాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులతోపాటు ఇందులో భాగస్వాములైన వారి నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. ఇకపై బిల్లులు పాస్‌చేసే ముందు ట్రెజరీ అధికారులు పరిశీలన చేసుకోవాలని ఇప్పటికే మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు సమాచారం.





ఉదాహరణకు.. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుమారు 45 అద్దె వాహనాలను ఉపయోగిస్తున్నారు. జిల్లా అంతటా కలిపితే 120 వాహనాలకు పైబడి ఉన్నాయి. వీటికి సుమారుగా ప్రభుత్వం నుంచి ప్రస్తుతం పెంచిన అద్దె ప్రకారం రూ. 40 లక్షలు ప్రతి నెలా చెల్లించాల్సి వస్తుంది.

రాజధానిలో ఇదీ పరిస్థితి..

అధిక వాహనాలను టెండర్లు లేకుండానే ఎంగేజ్ చేసుకుంటున్నారు. అధికారులు తమ బంధువులు, స్నేహితుల పేర్లపై ఉన్న వాహనాలకు బోగస్‌బిల్లులు పెడుతున్నారు. కొందరు సొంత వాహనాలకూ బిల్లులు పెడుతున్నారు. మరికొందరు అదనపు బాధ్యతలున్న పోస్టుల్లోనూ ఒకే వాహనాన్ని వాడుతూ రెండుచోట్ల బిల్లులను క్లెయిమ్ చేసుకుంటున్నారు.

ర్యాండమ్ పరిశీలనలో అక్రమాలు బహిర్గతం

❖ **రంగారెడ్డిలో (వికారాబాద్, మేడ్చల్ కలుపుకొని):** ఈ జిల్లాల్లో కొంత మంది అధికారులు నిర్ణీత అద్దె చార్జీల కంటే అధిక మొత్తాన్ని వెచ్చించి వాహనాలను అద్దెకు తీసుకుంటున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుకుంటూ బోగస్ బిల్లులతో అద్దె దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

❖ **నిజామాబాద్‌లో (కామారెడ్డి కలుపుకొని):** ఈ జిల్లాల్లో నిబంధనల ప్రకారం ప్రైవేటు ట్యాక్సీ వాహనాలు కాకుండా పలువురు అధికారులు తమ సొంత, కుటుంబ సభ్యుల పేర్లమీద ఉన్న వాహనాలపై బిల్లులను పొందుతున్నట్టు తేలింది. కొంత మంది అధికారులు ఏకంగా ఆటోలు, టూ వీలర్ల నంబర్లు పెట్టి బిల్లులను తీసుకుంటున్నట్టు బహిర్గతమైంది. ఏ నంబర్ల మీద అయితే బిల్లులు పొందుతున్నారో వారికి నెలనెలా రూ.1000 ఇచ్చి మిగతా బిల్లును వీరు కాజేస్తున్నారు. ట్రెజరీలో డీటీఓ, ఎస్టీఓలకు లంచమిచ్చి బిల్లుల పరిశీలన లేకుండా అద్దె పొందుతున్నట్లు స్పష్టమైంది.

❖ **ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ (ఉమ్మడి జిల్లాల ప్రకారం) :** ఈ జిల్లాల్లో వాహనాలు ఎక్కువ తిరగకపోయినప్పటికీ తిరిగినట్లుగా చూపిస్తూ బిల్లులు పొందుతున్నారు. కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడుతూ అద్దె పొందుతున్నారు.

❖ **మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో :** కొంత మంది అధికారులు తమ సొంత వాహనాలను వాడి బిల్లులు పొందడమే కాకుండా, కాంట్రాక్టర్ల ద్వారా డీజిల్ పోయించుకుంటున్నారని తేలింది.

❖ **వరంగల్ ఉమ్మడి జిల్లాలో :** సొంత వాహనాలను ఎంగేజ్ చేసుకుని, బంధువులు, స్నేహితుల పేర్లపై అద్దె తీసుకుంటున్నారు.

రైతులకు వివరిస్తాం



పాలిటెక్నిక్ కోర్సులో నేర్చుకున్న వ్యవసాయ విషయాలను రైతులకు వివరిస్తాం. ఇష్టపడి ఈ కోర్సులో జాయిన్ అయ్యా. వ్యవసాయ రంగానికి, రైతులకు ఎంతో ఉపయోగపడే ఈ కోర్సును ఇంటర్‌తో సమానంగా చూడాలి. – హరిణి, విద్యార్థిని



వ్యవసాయ క్షేత్రంలో కలుపుమొక్కలు తొలగిస్తున్న విద్యార్థినులు

అక్షర సేద్యం

- క్షేత్రస్థాయిలో సాగు పద్ధతులు తెలుసుకుంటున్న విద్యార్థినులు
- ప్రత్యేకత చాటుకుంటున్న అందోలు వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ
- 58 మంది విద్యార్థినులు.. ఆరు ఎకరాల్లో వ్యవసాయం

జోగిపేట(అందోలు):

వారంతా పొలంబడిలో అక్షర సేద్యం చేస్తున్నారు. తరగతి గదుల్లో తెలుసుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. వ్యవసాయాన్ని పండగ చేసుకోవడానికి అడుగులు వేస్తున్నారు అందోలు వ్యవసాయ పాలిటెక్నిక్ విద్యార్థులు.



మెకానికల్ వీడర్ యంత్రాన్ని నడుపుతున్న విద్యార్థినులు

అందోలు గ్రామంలో వ్యవసాయ మహిళా పాలిటెక్నిక్ కాలేజీ 2011వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు. పదో తరగతిలో 9.5 నుంచి 10.0 జీపీఏ వచ్చిన గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. రెండేళ్లు ఉండే ఈ కోర్సులో ప్రస్తుతం 58 మంది చదువుతున్నారు. సంగుపేట గ్రామం వద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రంలో వీరంతా సేద్యం చేస్తున్నారు. గ్రామీణ రైతులు ఏ విధంగా పొలం పనులు చేస్తారో? వీరు కూడా వ్యవసాయ పరిశోధనా క్షేత్రాల్లో శాస్త్రీయ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నారు. విత్తనాలు చల్లడం నుంచి మందుల వినియోగం, కలుపు మొక్కల తొలగింపుతో పాటు దిగుబడికి అవసరమైన విషయాలు తెలుసుకుంటున్నారు.

ప్రతిరోజూ ఫీల్డ్ వర్క్

వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సులో భాగంగా ప్రథమ సంవత్సరం అగ్రానమీ, బ్రీడింగ్, సాయిల్ సైన్స్, ఎంటమాలజీ, అగ్రి ఇంజినీరింగ్, హార్టికల్చర్, వ్యవసాయ విస్తరణ.. ద్వితీయ సంవత్సరంలో ప్యాంప్, ల్యాండ్ సర్వేయింగ్, క్రాప్ ప్రొడక్షన్, పాథాలజీ ఉంటాయి. వీటిపై ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తరగతులు, మధ్యాహ్న భోజనం తర్వాత 3 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఫీల్డ్ వర్క్ ఉంటుంది. వ్యవసాయ పాలిటెక్నిక్ కోర్సు పూర్త చేసిన విద్యార్థినులకు అగ్రిసెట్ నిర్వహిస్తారు. ఇందులోని 25 శాతం విద్యార్థినులకు ఏజీ బీఎస్సీలో చదివే అవకాశం కల్పిస్తారు.



వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటుతున్న విద్యార్థినులు



అందోలు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినులు

వ్యవసాయ పరిజ్ఞానం





గ్రామీణ ప్రాంతాల్లోని 65 శాతం నిరక్షరాస్యులైన రైతులకు శాస్త్రీయ పరిజ్ఞానం అందించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈ పాలిటెక్నిక్ కోర్సుని ఏర్పాటైంది. ఇందులో విద్యార్థినులకు పంట గురించి తెలియజేయడమే కాకుండా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, ఆధునిక యాంత్రిక విషయాలను ప్రయోగాత్మకంగా వివరిస్తాం. వివిధ పంటలు, చీడపీడల నివారణ చర్యలు, అధిక దిగుబడులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై థియరీ, ప్రాక్టికల్ ద్వారా బోధిస్తాం. మంచి వ్యవసాయ విజ్ఞానాన్ని అందించి దేశాభివృద్ధికి పాటుపడేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ప్రస్తుతం నాలుగు ఎకరాల్లో కంది, రెండు ఎకరాల్లో మొక్కజొన్న పండిస్తున్నాం.
– సుకృత్, ప్రిన్సిపాల్, మహిళా పాలిటెక్నిక్ అందోలు.

శాస్త్రీయ పద్ధతులు



పాలిటెక్నిక్ కోర్సులో శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు తెలుసుకుంటున్నాం. అధిక దిగుబడులు, పంటల పరిస్థితులపై శాస్త్రవేత్తలు థియరీ, ప్రాక్టికల్స్ వివరిస్తున్నారు. చదువుకుంటూనే పొలాల్లో పనిచేయడం కొత్తగా ఉంది.
– ప్రీతి, విద్యార్థిని





సైరా షాదుల్లా..

- గుర్రపు స్వారీపై సిద్దిపేట యూత్‌లో క్రేజ్
- రైడింగ్ కోసం గంటకు రూ.3 వేల అద్దె
- 70 ఏళ్లుగా షాదుల్లా కుటుంబానికి ఇదే ఆధారం

వివాహ వేడుకల్లో బరాత్ ఊరేగింపు.. రాజకీయ పార్టీల విజయోత్సవ ర్యాలీలు.. సినిమా షూటింగుల్లో గుర్రాలకు ప్రత్యేక స్థానం ఉంది. అంతేకాదు చాలామంది సరదాగా కాసేపు గుర్రం ఎక్కి తమ రాజసం చూపించాలని తహతహలాడుతుంటారు. ఈ అవకాశం సిద్దిపేట ప్రాంతవాసులకు దశాబ్దాలుగా అందుబాటులో ఉంది. రూ.3 వేలు చెల్లిస్తే గంటపాటు గుర్రంపై ఎంచక్కా స్వారీ చేయవచ్చు. తమ పూర్వీకులకు గుర్రాలు పెంచే అలవాటు ఉందని.. ఇప్పుడిదే తమకు జీవనోపాధి అయ్యిందని కొందరు చెబుతున్నారు. గుర్రాలను అద్దెకిస్తున్న షాదుల్లా కుటుంబంపై 'సాక్షి' ప్రత్యేక కథనం..

సిద్దిపేటజోన్:

తన పూర్వీకులు గుర్రాలు పెంచిన ఆచారాన్ని సిద్దిపేట పట్టణానికి చెందిన షాదుల్లా 30 ఏళ్లుగా కొనసాగిస్తున్నారు. వాటిని అద్దెకిస్తూ సంపాదిస్తున్నారు. అప్పటికే 40 ఏళ్ల పాటు సిద్దిపేట పరిసరా ప్రాంతాల్లో షాదుల్లా పూర్వీకులు గుర్రాలను వివిధ కార్యక్రమాలకు అద్దెకిచ్చేవారు. గతంలో గుర్రపు బగ్గీల ద్వారా ప్రజలను సిద్దిపేట నుంచి సుదూర ప్రాంతాలకు చేరవేస్తూ తమ కుటుంబాలను పోషించుకునేవారు. కాలక్రమేణా రిక్షాలు, ఆటోలు, కార్లు రావడంతో గుర్రపు బగ్గీలు కనుమరుగయ్యాయి. ఐదు దశాబ్దాల పాటు గుర్రాలపై వచ్చే ఆదాయంతో జీవనం సాగించిన ఆ కుటుంబానికి గుర్రాలే ప్రధాన ఆదాయ వనరు.

కొత్త ట్రెండ్‌కు నాంది

ప్రయాణికులను చేరవేసే గుర్రపు బగ్గీలకు ఆదరణ కరువవడంతో షాదుల్లా కుటుంబం కొత్త పంథా ఎంచుకుంది. ఈక్రమంలో రెండు దశబ్దాలుగా సిద్దిపేట పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో జరిగే వివాహాల్లో భాగంగా నిర్వహించే బరాత్ ఊరేగింపునకు గుర్రాలు అద్దెకిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం గంట, రాత్రి గంటకు రూ.3 వేలు వసూలు చేస్తారు. మరోవైపు హార్స్ రైడింగ్‌పై మక్కువ చూపుతున్న యువతకు 20 ఏళ్లుగా గుర్రాలను అద్దెకిస్తున్నారు షాదుల్లా.

ప్రతిరోజూ రూ.200 ఖర్చు

గుర్రాలను అద్దెకిస్తున్న షాదుల్లా వాటి నిర్వహణ, పర్యవేక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతిరోజు శనగలు, పూటిపుసలను గుర్రాలకు ఆహారంగా అందిస్తున్నారు. వీటికోసం నిత్యం రూ.200లు ఖర్చు చేస్తారు. తన వద్ద ప్రస్తుతం ఉన్న 18 గుర్రాల ఆలనాపాలనను తన కుటుంబంలోని ముగ్గురు సభ్యులకు అప్పగించారు.



మా తాతలదీ ఇదే పని



మా తాత, తండ్రితో పాటు నా వరకు గుర్రాల పెంపకమే మాకు ఆధారం. 70 ఏళ్లుగా ఇదే మాకు ఆదాయవనరు. బగ్గీలకు మా తాత గుర్రాలు కట్టేవాడు. ప్రస్తుతం గుర్రపు బగ్గీల వాడకం తగ్గింది. కేవలం బరాత్, సినిమా షూటింగ్‌లు, హార్స్ రైడింగ్‌కు గుర్రాలను అద్దెకిస్తున్నా. వాటి సాకాలంటే కొంచం కష్టంగానే ఉంది. ఎప్పుడు గిరాకీ ఉంటుందో తెలియదు. పెళ్లిళ్లు జరిగినప్పుడు మాత్రం డిమాండ్ ఉంటుంది. సినిమా షూటింగ్‌లకు గతంలో చాలామంది తీసుకెళ్లేవారు. ఇప్పుడు సినిమాల్లోనూ గుర్రపు స్వారీల సీన్లు తక్కువయ్యాయి. – షాదుల్లా, యజమాని

గుర్రం స్వారీ కోరిక తీరింది




గుర్రంపై స్వారీ చేయాలనే కోరిక ఎప్పటి నుంచో ఉంది. మా అన్న పెళ్లిలో కొద్దిసేపు గుర్రం స్వారీ చేశా. ముఖ్యంగా మా ఇళ్లల్లో పెళ్లి కొడుకు గుర్రంపై రావడం ఆనవాయితీ. సిద్దిపేటలో గుర్రాలు అద్దెకిస్తున్నారని తెలుసుకున్నా. రెండు గంటలు అద్దెకు తీసుకొని.. గుర్రంపై వెళ్తుంటే మస్తు మజా వచ్చింది. – సయ్యద్

ఆదర్శ హెచ్‌ఎం

వినూత్న కార్యక్రమాలతో విద్యాబోధనకు శ్రీకారం
స్వచ్ఛతకు మారుపేరు శేరిపల్లి పాఠశాల
విరివిగా మొక్కలు నాటిన విద్యార్థులు

'ప్రభుత్వ పాఠశాలల్లో చదవండి.. సంక్షేమ పథకాలు పొందండి' అంటూ బడిబాట కార్యక్రమంలో ఊరూరా తిరుగుతూ అవగాహన కల్పించే ఉపాధ్యాయులు.. తమ పిల్లలను మాత్రం ప్రైవేటు బడులకు పంపిస్తుంటారు. కానీ, తాను పనిచేసే పాఠశాలలోనే తన కుమారుడిని చదివిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు టేక్మాల్ మండలంలోని శేరిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గయ్య. అంతేకాదు వినూత్న కార్యక్రమాలతో విద్యాభోదన చేయడమే కాకుండా.. పాఠశాలను హరితహారంలా మార్చారు.



పచ్చని చెట్ల మధ్య శేరిపల్లి పాఠశాల

టేక్మాల్(మెదక్): టేక్మాల్ మండలంలోని ఎలకుర్తి మదిర గ్రామం శేరిపల్లి ప్రాథమిక పాఠశాలలో 1 నుంచి 5 తరగతుల్లో 94 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇందులో 1, 2 తరగతులు ఇంగ్లిష్ మీడియంలో కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, పాఠశాల హెచ్‌ఎం.. వినూత్న పద్ధతుల్లో విద్యాబోధనకు శ్రీకారం చుట్టారు. విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంపొందేలా గోడలపై రంగురంగుల చార్టులతో అక్షరమాలు, ఎక్కాలు, ఆరోగ్య సూత్రాలు, స్వతంత్ర్య సమరయోధుల చిత్రపటాలు, ప్రేరణాత్మకమైన వాక్యాలు, ప్లకార్డులు, పాఠ్యాంశాల చార్టులతో విద్యాభోదన చేపడుతున్నారు. పాఠశాలలో నిజాయితీ పెట్టె, పోస్టాఫీస్, ఫిర్యాదులు.. సలహాల డబ్బాలు ఏర్పాటు చేశారు. ప్రార్థనా సమయంలో న్యూస్ పేపర్ చదివించడం, నీతి వాక్యాలను తెలియజేస్తున్నారు. మెనూ పాటిస్తూ విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలకు హాజరుకాని పక్షంలో ఉపాధ్యాయులే వాళ్ల ఇళ్లకు వెళ్లి తీసుకొస్తుంటారు.

ఆహ్లాదకర వాతావరణం

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను విద్యార్థులు శుభ్రంగా ఉంచుతున్నారు. ఆవరణలో పూల మొక్కలు, స్వాగత తోరణంగా చెట్లు పెంచుతున్నారు. ప్రతి విద్యార్థి ఓ మొక్కను దత్తత తీసుకొని.. వాటిని సంరక్షిస్తున్నారు.

తన వెంటనే తన కుమారుడు

హెచ్‌ఎం దుర్గయ్య తన కుమారుడిని తానూ పనిచేస్తున్న పాఠశాలలో చదివిస్తున్నారు. దీంతో గ్రామస్తులు సైతం తమ పిల్లలను ప్రాథమిక పాఠశాలకే పంపిస్తున్నారు. ఈక్రమంలో విద్యార్థుల హాజరుశాతం పెరుగుతోంది. ఎస్‌ఎంసీ సమావేశాలు నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు.



కుమారుడిని స్కూల్‌కి తీసుకొస్తున్న హెచ్‌ఎం



మొక్కలకు నీళ్లు పోస్తున్న విద్యార్థులు

మొక్కలకు నీళ్లు పోస్తాం



మాకు మొక్కలు దత్తత ఇచ్చారు. వాటిని మేమే కాపాడాలని చెప్పారు. ప్రతిరోజు మొక్కలకు నీళ్లు పోస్తున్నాం. మొక్కలు బాగా పెరిగాయి. ఆటలు కూడా ఆడిస్తున్నారు. టీచర్లు చక్కగా పాఠాలు చెబుతున్నారు. – వెంకటేశ్

అర్థమయ్యే రీతిలో..



విద్యార్థులకు అర్థమయ్యేలా విద్యాబోధన చేస్తున్నాం. పాఠ్యాంశాలలో ఉన్న కృత్యాలను విద్యార్థులతో ప్రాక్టికల్ రూపంలో చేయిస్తున్నాం. వారితోనే చార్టులను తయారు చేయిస్తున్నాం. దీంతో వారు చాలా ఉత్సాహంగా చదువుకుంటున్నారు. – సురేశ్, విద్యావలంటీర్

సమష్టి కృషి..



ఉపాధ్యాయుల సమష్టి కృషితో పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నాం. మనం ఆచరించి.. ఇతరులను ఆచరించాలని చెప్పడమే నా ఉద్దేశం. అందుకే నా కుమారుడిని ఇదే స్కూల్‌లో జాయిన్ చేశా. అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వృద్ధిలోకి రావాలన్నే నా కోరిక. – దుర్గయ్య, పాఠశాల హెచ్‌ఎం



తరగతి గదిలో విద్యార్థులు

రెపరెపలాడంగ..

అక్కన్నపేట(హుస్నాబాద్):

హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతి(ఆగస్టు 29) సందర్భంగా రిటైర్డ్ ఉపాధ్యాయుడు, కవి–రచయిత, తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి మల్లేశం 'సాక్షి'తో మాట్లాడారు.

తాను క్రీడా పతాక గేయం రాశానని, ఈ గేయంపై ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



ఎగురుతుంది ఎగురుతోంది క్రీడాపతాకం
రెపరెపమని వినువీధిలో విశ్వవ్యాప్తమై..
– ''ఎగురు''

సమైక్యత, సమభావం, సహకారం అందించే
ఆటలు మానవజాతి కీర్తి కిరీటాలు..
శారీరక, మానసిక వికాసానికి ముల్లెలు
ప్రేమాన్విత స్వేచ్ఛా సుగంధం పంచే మల్లెలు..
– ''ఎగురు''

ఆలసటే రాదు ఆటలన్నీ ఆడినా
గొంతు మూగపోదు.. పాటలెన్ని పాడినా
ఆత్మీయంగా కలిసి అరమరికలు లేకుండా
ఐకమత్యమును చాటే క్రీడల సందడి వేళ..
– ''ఎగురు''

గెలుపు, ఓటమి జీవితమును తెలుపు
నిరాశ, నిస్పృహలకు చోటివ్వకు ఏనాడు
నేడు ఓడినా.. రేపున్నది నీ భవిత
ఆత్మవిశ్వాసమే ఆయుధముగ మలుచుకో..
– ''ఎగురు''

శారీరక వ్యాయామం మానసిక ఉల్లాసం
దారుధ్య దేహము మన భారతదేశం
ప్రతిభ ఉండి కూడా పల్లెల్లో మరుగుపడిన
క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహించగా..
– ''ఎగురు''

ఆట, పాట, చదువు, మాట చక్కంగా నేర్వాలి
నేటి బాలలంతా క్రీడల్లో రాణించాలి
భావితరం కొరకు బంగారు బాట వేయగా
అవనికే భారతదేశం తలమానికమవ్వగా..
– ''ఎగురు''



– వడ్డేపల్లి మల్లేశం,
కవి-రచయిత

'ఫీజుల పేరిట దోపిడీ'



డీఆర్‌ఓ రఘురాంశర్మకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సంగారెడ్డి క్రైం: విద్యార్థులకు టీసీలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న, ఫీజుల కోసం పీడిస్తున్న ప్రైవేట్ జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కలెక్టరేట్‌లో డీఆర్‌ఓ రఘురాం శర్మకు వినతిపత్రం సమర్పించారు. ప్రైవేటు జూనియర్ కళాశాలలు అడ్మిషన్ల కోసం ఇంటింటా ప్రచారం చేస్తూ విద్యార్థులను కళాశాలలో చేర్పించుకొని తర్వాత ఫీజుల పేరుతో వేధిస్తున్నాయని ఆరోపించారు. అలాంటి కళాశాలల గుర్తింపు రద్దు చేయాలన్నారు. లేని పక్షంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో కళాశాలల ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రాజ్‌కుమార్, బీరప్ప తదితరుల పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ 61శాతం పూర్తి



శివ్వంపేట పీహెచ్‌సీని తనిఖీ చేస్తున్న డీఎంఅండ్ హెచ్‌ఓ

శివ్వంపేట(నర్సాపూర్): రుబెల్లా, తట్టు వ్యాధి నిరోధక టీకాలు వేయడం 61 శాతం పూర్తయిందని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం శివ్వంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పదిహేను సంవత్సరాలలోపు పిల్లలు 2.2 లక్షల మంది ఉన్నారన్నారు. ఇప్పటి వరకు లక్షా 22 వేల మందికి టీకాలు వేశామన్నారు. మిగితా వారందరికీ వచ్చే నెల 25వ తేదీలోగా పూర్తి చేస్తామన్నారు. శివ్వంపేట పీహెచ్‌సీ 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు చెప్పారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వసతులతో చికిత్సలు అందించేందుకు చర్యలు తీసుకుంటుస్తున్నట్లు చెప్పారు. వైద్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో డీఐ నవీన్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ రమేష్, వైద్యురాలు స్వర్ణలత, సిబ్బంది దిగంబర్, ప్రభు, ఆరోగ్యమిత్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువకులు అన్ని రంగాల్లో రాణించాలి

టేక్మాల్(మెదక్): యువకులు అన్ని రంగాల్లో రాణించాలని యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన టేక్మాల్ ఎంపీపీ సమావేశ మందిరంలో యువజన సంఘాల మండల అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు సమాజ సేవలో ముందుడాలన్నారు. యువజన సంఘాల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమన్వయ కర్త గాల్ రెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ చైర్మన్ వెంకటేశం, నాయకులు సంగమేశ్వర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా నరేందర్

యువజన సంఘాల మండల అధ్యక్షుడిగా నరేందర్, ప్రధాన కార్యదర్శిగా కుమార్, ఉపాధ్యక్షులుగా ఇర్షద్, మాణిక్యం, సహాయ కార్యదర్శిగా నర్సింలు, కోశాధికారిగా శంకర్, సాంస్కృతిక కార్యదర్శిగా ప్రశాంత్, మండల ఆర్గనైజర్‌గా యాదయ్య, సంగయ్య, టేక్మాల్ టౌన్ అధ్యక్షుడిగా మజహర్, సలహాదారుగా ఏ.పాపయ్య, అందోల్ నియోజకవర్గ కన్వీనర్‌గా కె.సంగమేశ్వర్‌గౌడ్ ఎకగీవ్రంగా ఎన్నికయ్యారు. కార్యవర్గానికి రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్ అధ్యక్షత వహించారు.

రైతులు ఆర్థికాభివృద్ధి సాధించాలి

జహీరాబాద్ ఎమ్మెల్యే గీతారెడ్డి

జహీరాబాద్: రైతులు లాభసాటి వ్యవసాయం వైపు అడుగులు వేసి ఆర్థికాభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే జె.గీతారెడ్డి అన్నారు. జహీరాబాద్ సమీపంలోని డీడీఎస్–కేవీకేలో ఏర్పాటు చేసిన 'సంకల్పంతో సాకారం' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు పెట్టుబడులను తగ్గించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. దీంతో పెట్టుబడులు తగ్గించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. 60 శాతం మంది రైతులు వర్షాధారంపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారన్నారు. ప్రకృతి కరుణిస్తేనే ఆశించిన మేర పంటలు వస్తాయని, ప్రకృతి వైపరీత్యాలు వస్తే పెట్టుబడులతో సహా కోల్పోవాల్సి వస్తోందన్నారు.



చిరుధాన్యాల స్టాళ్లను పరిశీలిస్తున్న గీతారెడ్డి, రైతులు

దీంతో రైతులు కష్టాల్లోకి నెట్టబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటి నుంచి బయట పడేందుకు తమ ముందు ఉన్న ప్రత్యామ్నాయాలను అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. సేంద్రియ, సాంకేతిక వ్యవసాయంపై ఆసక్తి చూపాలన్నారు. సాధ్యమైనంత మేరకు పెట్టుబడులు తగ్గించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను కష్టాల నుంచి బయట పడేందుకు వీలుగా చర్యలు చేపట్టాలని, రైతుల ఆత్మహత్యలు నివారించాలన్నారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏకకాలంలోనే రూ.లక్ష రుణమాఫీ చేసిందని గుర్తు చేశారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా మిశ్రమ పంటలు వేసుకోవాలన్నారు. జేడీఏ శైలజ, సెస్ అసోసియేట్ ప్రొఫెసర్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ సంకల్పంతో సాకారం కార్యక్రమంతో 2022 నాటికి రైతులు తమకు వచ్చే ఆదాయాన్ని రెట్టింపు చేసుకునేందుకు అవలంబించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. సేంద్రియ ఎరువులు, కషాయాలతో వ్యవసాయం చేసుకోవడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ కరుణాకర్ రెడ్డి, ఏడీఏ వినోద్‌కుమార్, అల్గోల్ సర్పంచ్ గౌతంరెడ్డి, శాస్త్రవేత్తలు, రైతులు, నాయకులు భార్గవి, శైలజ, గాయత్రి, యోగేష్, రాకేష్, స్వామి, శ్రీకాంత్, గిరిధర్, సురేష్‌రెడ్డి, లక్ష్మమ్మ, నర్సింహారెడ్డి, నర్సింహులు, మక్సూద్, భీమయ్య, వివిధ ప్రాంతాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిరు ధాన్యాల విత్తనాల స్టాళ్లను గీతారెడ్డి పరిశీలించారు.

కేతకీ హుండీ లెక్కింపు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయ హుండీని ఆలయ అధికారులు, అర్చకులు లెక్కించారు. మంగళవారం కేతకీ ప్రధాన మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ కృష్ణప్రసాద్, ఈఓ మోహన్‌రెడ్డిల సమక్షంలో లెక్కించారు. శ్రావణ మాసంలో భక్తులు హుండీ రూపంలో సమర్పించిన కానుకలను లెక్కించారు. దీంతో రూ.15 లక్షల 96వేల 525 ఆదాయం వచ్చినట్లు ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బసయ్యస్వామి, ఆంజయ్యస్వామి, సంగయ్యస్వామి, బసయ్యస్వామి, హరి మహారాజ్, దిలీప్ మహారాజ్, నాగయ్యస్వామి, మల్లయ్యస్వామి, సంగయ్యస్వామి, సిబ్బంది సంగన్న, రమేష్, విలాస్, శంకర్, చంద్రకాంత్, నర్సింగ్, గణపతి, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

ఆదాయం రూ. 15.96 లక్షలు



మండపంలో హుండీ లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : పీడీ మోతి

నారాయణఖేడ్ : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ మోతి హెచ్చరించారు. నారాయణఖేడ్ మండలంలోని లింగాపూర్, కంగ్టి మండలంలోని ఘన్‌పూర్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను సీడీపీఓ బ్రహ్మాజీతో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీడీ నారాయణఖేడ్‌లో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో కేంద్రాల పకడ్బందీ నిర్వహణపై దృష్టి సారించామన్నారు. సూపర్‌వైజర్లు కూడా కేంద్రాలను తరచూ తనిఖీ చేయాలని ఆదేశించామన్నారు. కేంద్రాలు సక్రమంగా నడవడమే కాకుండా చిన్నారులకు పౌష్టికాహారం అందేలా చూడాలన్నారు. గర్భిణులు, బాలింతల హాజరు ఎక్కువగా ఉండేలా చూస్తూ పౌష్టికాహారం అందించాలన్నారు. లింగాపూర్ గ్రామంలోని కేంద్రాల నిర్వహణపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని సెంటర్ల కార్యకర్తలు ఈ తరహాలో కష్టపడాలన్నారు. ఎక్కడా చిన్న పొరపాటు లేకుండా కేంద్రాలను నిర్వహించాలని పీడీ ఆదేశించారు. పీడీ వెంట సీడీపీఓ బ్రహ్మాజీ, సూపర్‌వైజర్లు ఉన్నారు.



లింగాపూర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న పీడీ మోతి

గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించాలి

నర్సాపూర్‌రూరల్: రాష్ట్ర ప్రభుత్వం త్వరలో చేపట్టబోయే లక్ష ఉద్యోగాల భర్తీలో జనాభా ప్రాతిపదికన గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించాలని తెలంగాణ బంజారా ఎంప్లాయీస్ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెంట్యానాయక్, నర్సాపూర్ డివిజన ప్రధాన కార్యదర్శి జి.రాంచెందర్‌నాయక్ కోరారు. ఉద్యోగాల భర్తీలో రిజర్వేషన్, గిరిజన ఉద్యోగుల సమస్యలు, సీపీఎస్ రద్దును కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టే నిరసకు సంబంధించి టీబీఈఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్ మండల విద్యాధికారి జెమినికుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ప్రభుత ఉద్యోగులకు శాపంగా మారిన సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయలని డిమాండ్ చేశారు. 342 జీఓ ప్రకారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు ఉన్నత చదువుల చదువుకోవడానికి విరుద్ధంగా ఉన్న 26559 మెమోను రద్దు చేయాలన్నారు. మెదక్ జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం ఉద్యోగులు లాలు, ఎల్.శ్రీనివాస్, ఎల్‌కే చందర్, చెన్న, రాజు, గణేష్, దన్ను పాల్గొన్నారు.

ఎరుకల కులస్తులకు జీవనోపాధి చూపించండి

చేగుంట(తూప్రాన్): ఎరుకల కులస్తులకు ప్రభుత్వం జీవనోపాధి చూపాలని ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర లక్ష్మణ్ డిమాండ్ చేశారు. చేగుంటలోనాయన విలేకరులతో మాట్లాడుతూ ఎరుకల కులస్తులు కేవలం తట్టలు, బుట్టలు అల్లుకొని జీవనం సాగిస్తుండగా ప్లాస్టిక్ వస్తువులు మార్కెట్‌లోకి రావడంతో ఉపాధి పోయిందన్నారు. పందుల పెంపకాన్ని అధికారులు మెదడువాపు పేరుతో నిలిపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సీమ పందులను ఉచితంగా ఇప్పించాలని కోరారు. సమావేశంలో రాములు, భిక్షపతి, యాదయ్య, రాజు, గిరి తదితరులు పాల్గొన్నారు.

జై బోలో మట్టి గణపతికీ..

- 16 అడుగుల భారీ వినాయకుడు
- శివాజీ రథసారథిగా సింహాల రథంపై వినాయకుడు

ప్రశాంత్ నగర్(సిద్దిపేట): వినాయక నవ రాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలో అనేక మండపాలను ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం ప్రజలు ఎక్కువగా మట్టి గణపయ్యలను ప్రతిష్ఠించారు. పట్టణం లోని పారుపల్లి వీధిలో కాణిపాక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 16 అడుగుల మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించారు. 2004 నుంచి వివిధ రకాల గణపతులను యూత్ సభ్యులు ప్రతిష్ఠిస్తున్నారు. ప్రతి రోజూ వినాయకుడి మండపం వద్ద కోలాటం, భజనలతో సందడిగా మారుతోంది. మట్టి వినాయకుడికి సింహాల రథసారథిగా శివాజీ ఉన్నారు. శివపార్వతుల సమేతంగా వినాయకుడు భక్తులకు దర్శనం ఇస్తున్నారు. వివిధ పద్ధతుల్లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్నారు.


మట్టి వినాయకుడి విగ్రహం

మొదటి రోజు
వినాయక ప్రతిష్ఠాపనతో పాటు మొదటి పూజ నిర్వహించారు
రెండో రోజు
లక్ష్మీదేవికి వినాయకుని సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు
మూడో రోజు
లక్షగరకార్చన పూజ చేశారు
నాలుగో రోజు
తులసీ పూజలు చేశారు
ఐదో రోజు
స్వామివారికి ఇష్టమైన ఉండ్రాళ్లతో పూజ నిర్వహించారు

ఆరో రోజు
వినాయకుడితో పాటు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు
ఏడో రోజు
స్వామి వారికి దీపోత్సవ పూజ నిర్వహిస్తారు
ఎనిమిదో రోజు
స్వామివారికి కుంకుమ పూజోత్సవం నిర్వహిస్తారు
తొమ్మిదో రోజు
స్వామివారికి అన్న పూజ కార్యక్రమం ఉంటుంది. అనంతరం అన్నదానం చేస్తారు
పదో రోజు
ఉట్టి కొట్టే కార్యక్రమం

పదకొండో రోజు
108 రకాల తీర్థప్రసాదా లతో స్వామివారికి పూజ చేస్తారు. అనంతరం నిమజ్జనం కార్యక్రమం ఉం టుంది. కార్యక్రమంలో గుర్రం రాజు, భాను, నగేష్, ప్రమోద్, పవన్, క్రాంతి, భరత్, విశ్లేష్, భరత్‌ద్వాజ్, భానుప్రసాద్, విజయ్, సాయికృష్ణ, సాయిరాం, నిఖిల్, శరత్, నవీన్, విజయ్‌చారి, స్వరూప్, శుభం, అమర్, సాయి తదితరులు స్వామివారి సేవలో ఉంటున్నారు.

తాగునీటి సమస్యపై స్పందించిన అధికారి

ఆకునూరులో పర్యటించిన మిషన్ భగీరథ పథకం అధికారులు



గ్రామస్తులతో మాట్లాడుతున్న అధికారులు

చేర్యాల(సిద్దిపేట): 'మిషన్ భగీరథ'తో కష్టాలు అనే శీర్షికన మంగళవారం 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌బాబు స్పందించారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ఆకునూరు గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. డీపీఓ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ప్రాజెక్టు మేనేజర్ శ్రీని వాస్, ఎన్‌సీసీ ఏఈ నాగేశ్వర్‌రావు, గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాస్ గ్రామంలోకి వెళ్లి నీటి సమస్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నీటి సరఫరాలో చిన్న చిన్న సమస్యలు ఉన్నది వాస్తవమే అన్నారు. వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

1న పెన్షన్ విద్రోహదినంగా పాటిద్దాం

టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రం


సామూహిక సెలవులపత్రం అందజేత

తొగుట(తొగుట): సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినంగా పాటిద్దామని, ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆ రోజు సామూహిక సెలవులు ప్రకటించాలని టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రామచంద్రం అన్నారు. ఏటిగడ్డ కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సామూహిక సెలవుల పత్రాన్ని ప్రధానోపాధ్యాయుడు రాజిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేసి నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మెరుగైన వైద్యం అందించాలి

బెజ్జంకి(సిద్దిపేట): జిల్లాలోని ప్రభుత్వాస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు రూపేష్ డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆస్పత్రుల సందర్శన కరపత్రాలను బెజ్జంకిలో మంగళవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. వైద్య పరీక్షలకు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంగెం మధు, రాకేష్, రమేష్, అంజి, శ్రీనివాస్, రాజయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఆడుతూ.. నిరసన


బతుకమ్మ ఆడుతున్న సెర్ప్ ఉద్యోగులు

సిద్దిపేట టౌన్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) మండల సమాఖ్యలో 12 సంవత్సరాలుగా పని చేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సెర్ప్ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ సెర్ప్–హెచ్ఆర్ కోసం 14 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ఉద్యోగులందరూ కలిసి సీఈవోను తమ సమస్యలను పరిష్కరించాలని కోరామన్నారు. శారద, స్వప్న, కవిత, స్వాతి, భాగ్యలక్ష్మి, వరలక్ష్మి పాల్గొన్నారు.

451వ రోజుకు చేరిన వేములఘాట్ దీక్షలు



దీక్షలో కూర్చున్న వేములఘాట్‌వాసులు

తొగుట(దుబ్బాక): కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ సామర్థ్యం తగ్గించి నిర్మించాలని డిమాండ్ చేస్తూ వేములఘాట్ గ్రామస్తులు చేపట్టిన నిరసన దీక్షలు నేటికి 451వ రోజుకు చేరాయి. మంగళవారం దీక్షలో ఆడియాల కరుణాకర్‌రెడ్డి, ఎన్.బి.నర్సింహారెడ్డి, పి.కుమారచారి, ఎన్.సత్యంరెడ్డి, ఎ.రాములు పాల్గొన్నారు. గ్రామస్తులు మాట్లాడుతూ రిజర్వాయర్ సామర్థ్యం 50 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు తగ్గించి 14 గ్రామాల ప్రజలను ముంపుబారి నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు.

దళితుల భూములకు హద్దులు చూపాలి



సిద్దిపేట టౌన్: దళితులకు పంపిణీ చేసిన భూములకు హద్దులు చూపాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్ కోరారు. మంగళవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయంలో జేసీ పద్మాకర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ మల్యాల గ్రామంలో 10 మంది దళిత కుటుంబాలకు 37 ఎకరాల భూమిని ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమికి హద్దులు చూపకపోవడంతో లబ్ధిదారులు సాగు చేసుకోవడానికి ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జీఓ నంబరు 1 ప్రకారం లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. జేసీని కలిసిన వారిలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, జిల్లా అధ్యక్షుడు ముత్యాల భూపాల్, జిల్లా కార్యదర్శి కోదాది రవి, లబ్ధిదారులు ఉన్నారు.

ధ్యాన్‌చంద్ సేవలు ఎనలేనివి

సిద్దిపేటఎడ్యుకేషన్: జాతీయ క్రీడ హాకీలో జాతీయ, అంతర్జాతీయస్థాయిలో వెయ్యి గోల్స్ సాధించిన గొప్ప క్రీడాకారుడు ధ్యాన్‌చందని, ఆయన సేవలు ఎనలేనివని వక్తలు కొనియాడారు. మంగళవారం ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో స్థానిక మినీ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కృష్ణారెడ్డి, ఎంపీపీ నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పీఈటీల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సోమేశ్వర్ మాట్లాడారు. ధ్యాన్‌చంద్ క్రీడాకారుడే కాకుండా గొప్ప దేశభక్తుడని గుర్తు చేశారు. క్రీడలతో మామూలు సైనికుడి నుంచి మేజర్‌స్థాయి ఎదిగాడన్నారు. మంత్రి హరీశ్‌రావు, కలెక్టర్ వెంకట్రామిరెడ్డి క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. 2కె రన్‌ను జేసీ పద్మాకర్ ప్రారంభించారు. రన్‌లో గెలుపొందిన విద్యార్థులు జయవర్ధన్, విద్యాసాగర్, దినకర్, శివ, రజినీకాంత్, లావణ్య, అనూష, భవాని, రేష్మ, సంధ్యకు కౌన్సిలర్ చిప్ప ప్రభాకర్ నగదు పారితోషికాన్ని అందించారు. రన్‌లో పాల్గొన్న 35 మందికి గాజులపల్లి నర్సింహారెడ్డి సహకారంతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. పీఈటీల ప్యాకెట్ డైరీని ఆవిష్కరించారు. డీఈఓతో పాటు పలువురు వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీఈటీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి సుజాత, జిల్లా అధికారులు రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి, చరణ్‌దాస్, కౌన్సిలర్ మచ్చవేణుగోపాల్‌రెడ్డి, హెచ్‌ఎం గన్నె రాజిరెడ్డి, పీఆర్టీయూ, తపస్ జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, రిక్కల రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, పరమేశ్వర్, ప్రభు, పీడీలు, పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 2కే రన్

రన్‌ను ప్రారంభిస్తున్న జేసీ పద్మాకర్

షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం

చేర్యాల(సిద్దిపేట): ప్రమాదవశాత్తు మృతి చెందిన గీత కార్మికుల కుటుంబాలకు ఎలాంటి షరతులు లేకుండా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన 53 జీఓ ప్రకారం వృత్తిపనిలో భాగంగా ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి మృతి చెందినా... శాశ్వత అంగవైకల్యం పొందిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షలు, తాత్కాలిక వైకల్యం పొందిన వారికి రూ.10 వేల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందన్నారు. పెన్షన్ తీసుకునే గీత కార్మికునికి ఎక్స్‌గ్రేషియా వర్తించదనడం బాధాకరమన్నారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌడ సంఘం ప్రతినిధులు కోల సత్తయ్య, శ్రీనివాస్, భిక్షపతి, కనకయ్య, నరేష్, నర్సింహులు, దినేష్ పాల్గొన్నారు.

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

లై: సితార

జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరి

సదాశివపేట(సంగారెడ్డి): తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఎంఆర్(మీజిల్స్, రూబెల్లా) టీకాలను పదిహేనేళ్ల లోపు పిల్లలందరికి తప్పని సరిగా వేయించాలని ఆత్మకూర్ ప్రాధమిక ఆరోగ్యం కేంద్రం వైద్యురాలు భావనగౌడ్ పేర్కొన్నారు. పట్టణ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు తట్టు, రుబెల్లా నివారణ కోసం ప్రభుత్వం ఇప్పిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని కలర్స్ కిడ్స్ పాఠశాల, శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో వైద్యురాలు విద్యార్థులకు టీకాలు వేయించారు. ఆమె మాట్లాడుతూ ఈ ఎమ్మార్ వ్యాక్సిన్ వల్ల భవిష్యత్‌లో పిల్లలకు ఎలాంటి వ్యాధి రాకుండా కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో కలర్స్‌కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. అశోక్‌గౌడ్, శాంతినికేతన్ కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు, ప్రధానోపాధ్యాయురాలు అరవిందశ్రీ, నర్సులు సంగిత, సంపూర్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

ప్రభుత్వం ఆదుకోవాలి

సంగారెడ్డి రూరల్:కంది మండల కేంద్ర పరిధిలో వర్షానికి తడిసి కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం నాయకులు ఖాజ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

'డబుల్' ఇళ్లపై ఇంటింటి సర్వే

కొండాపూర్(సంగారెడ్డి):మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో తహసీల్దార్ శ్రీశైలం మంగళవారం డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటి సర్వే నిర్వహించారు.తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గ్రామంలో ఇప్పటివరకు 60 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వీఆర్వో సతీష్‌కుమార్, పంచాయతీ సభ్యులు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



పొంచి ఉన్న ప్రమాదం

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నందికంది గ్రామ ముఖ ద్వారానికి కొద్ది దూరంలోని మసీదు వద్ద యూ టర్న్ ఏర్పాటు చేశారు. కమాన్ వద్ద మాత్రం బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలు, విద్యార్థులు మసీదు వరకు వెళ్లకుండా బారికేడ్ల కింద నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది -సదాశివపేట(సంగారెడ్డి)

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మలజగ్గారెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): పార్టీ బలోపేతానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నిర్మలజగ్గారెడ్డి తెలిపారు.మండల పరిదిలో గల మల్కాపూర్ చౌరస్తాలో మంగళవారం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలన్నారు.అందుకోసం బూత్ స్థాయి కమిటీలను నియమించాలని నాయకులకు సూచించారు. టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు.ఆచరణకు సాధ్యం కాని హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ హయాంలో సంగారెడ్డికి మంజూరైన మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తరలిస్తే ఇక్కడి నాయకులు ఏం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మిషన్ కాకతీయ, భగీరథ పేర్లతో టీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. కమీషన్ల కాకతీయ, భగీరథలుగా మార్చారన్నారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులకు ఇచ్చారో ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇళ్ళైనా నిర్మించారా అని ప్రశ్నించారు.టీఆర్ఎస్ అసమర్థ పాలనకు చరమగీతం పాడి రానున్న 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకురావాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం బూత్ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో సదాశివపేట జెడ్పీటీసీ సభ్యుడు సంగమేశ్వర్,"సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, కొండాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నగేష్ నాయకులు వై. ప్రభు, రామకృష్ణారెడ్డి, వెంకటేశంగౌడ్, రాజేంద్రప్రసాద్, ఆంజనేయులు, రత్నం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మలజగ్గారెడ్డి

రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ ఇవ్వాలి

సంగారెడ్డి క్రైం:రిటైర్డ్ ఉద్యోగులందరికి కనీస పెన్షన్ ఇవ్వాలని బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని బీఎస్‌కే భవన్‌లో వికాస్ స్వచ్ఛంద సంస్థ బీఎంఎస్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు భవిష్యత్ నిధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులందరికి ఈపీఎఫ్‌తో పాటు కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. ముప్పయి ఏళ్లు ఉద్యోగం చేసి విరమణ పొందిన తర్వాత కేవలం రూ.వెయ్యిలోపే పెన్షన్ తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పదవీ విరమణ తర్వాత అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. భవిష్యత్ నిధి ట్రస్ట్ బోర్డు సభ్యులు జగదీశ్వర్‌రావు మాట్లాడుతూ గత పాలకుల వలన పెన్షన్ స్కీమ్‌లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ట్రస్ట్ బోర్డులో బీఎంఎస్ యూనియన్ ఒక్కటే కార్మికుల తరపున పోరాటం చేస్తుందన్నారు. పెన్షన్‌తో పాటు కార్మికులందరికి డీఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ అధికారి కృష్ణారెడ్డి, రాంరెడ్డి, మురళీ, రాజేశ్వర్ రావు, విఠల్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్‌రావు

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల ఆందోళన

కొండాపూర్(సంగారెడ్డి):డీఆర్‌డీలో విధులు నిర్వహిస్తున్న సెర్ప్ ఉద్యోగుల దీక్షలు మంగళవారానికి 14వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నారాయణఖేడ్ క్లస్టర్ ఏసీ జయశ్రీ, ఎపీఎమ్‌లు టిక్యా నాయక్,రాములు,వంశీకృష్ణలు సమ్మెకు మద్దతు తెలిపారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడారు.

న్యాయవాదుల నిరసన

కొండాపూర్(సంగారెడ్డి):బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్నపాటిల్ మాట్లాడుతూ హైకోర్టు ఆఫ్ తెలంగాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ బుధవారం విధులను బహిష్కరించనున్నట్లు తెలిపారు. న్యాయవాదులు నాగరాజు, రవీందర్, దయాకర్, శివకుమార్, సుధాకర్‌గౌడ్, నీలిమ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

సంగారెడ్డి టౌన్:మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యాదవరెడ్డి, మహబూబ్‌ఖాన్‌లు విమర్శించారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం రెగ్యూలరైజేషన్, వేతనాల పెంపును తాత్సారం చేస్తుందన్నారు. సమ్మె విరమిస్తే సమస్యలు పరిష్కరిస్తామన్న ప్రభుత్వం రెండేళ్లు గడుస్తున్నా వేతనాలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదన్న ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయన్నారు.సెప్టెంబర్ 7న సమస్యల పరిష్కారం చూపాలనికోరారు.

ఇంటర్వ్యూ

అంశం: హ్యాండిక్రాఫ్ట్స్



మహేందర్‌రావు, మేనేజర్ 'గోల్కొండ ఎంపోరియం'



ప్రశ్న: ప్రతి నెల అమ్మకాలు ఎంతవరకు జరుగుతున్నాయి?

జవాబు: ప్రతినెల లక్ష నుంచి లక్షన్నర వరకు అమ్మకాలు జరుగుతున్నాయి.

ప్రశ్న: లాభాల్లో ఉండాలంటే ఎంత వ్యాపారం జరగాలి?

జవాబు: రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షల మధ్య వ్యాపారం జరిగితే లాభాలు రావడమే కాకుండా చేనేత ,హస్తకళాకారులను మరింత ప్రొత్సహించినట్లు అవుతోంది.

ప్రశ్న: అమ్మకాలు పెరిగేందుకు ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: దసరా, దీపావళిలు పురస్కరించుకొని దసరాకు 10 రోజుల ముందుకు 10 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నాం.

ప్రశ్న: కొత్తగా ఎంపొరియంలో ప్రదర్శనకు ఉంచిన వస్తువులు ఏమిటీ?

జవాబు: పెయింటింగ్స్, బ్రాస్ ఐటమ్, గిఫ్ట్ ఆర్టికల్స్, నిర్మల్ దీవాన్ సోఫా అందుబాటులో ఉంచాం

ప్రశ్న: అమ్మకాలు తక్కువగా ఉండటానికి గల కారణాలు ఏమిటీ?

జవాబు: ఎంపొరియంలో లభిస్తున్న వాటి గురించి ఆటో స్టిక్కరింగ్, టీవీ యాడ్స్ ద్వారా ప్రచారం కల్పిస్తున్నాం. అయితే ప్రధాన రహదారి రోడ్డు వెడల్పులో భాగంగా ముఖద్వారం వద్ద అడ్డంగా ఏర్పాటు చేసిన మురుగు కాలువతో ప్రజలు ఎంపొరియంలోకి రావడానికి ఇబ్బందిగా ఉండటంతో అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి.

–సంగారెడ్డి టౌన్

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంఛీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందంపై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, ఆయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, ఆయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషీ

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ట కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3



N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Kharagpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car	h	o	m	e	a	b
lip	m	y	p	p	r	q
worm	r	o	i	a	s	y
yoyo	o	y	l	n	s	u
home	w	o	t	d	u	i
panda	c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే


ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కొండాపూర్(సంగారెడ్డి): సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జరుపుకునే నేషనల్ స్పోర్ట్స్ డే కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, టీఎన్జీఓ రాష్ట్ర కార్యదర్శి రాజేందర్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జావెద్ అలీలు ముఖ్య అతిథులుగా హాజరై ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రముఖ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ పుట్టిన రోజును క్రీడా దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. హకీ క్రీడాకారుడైన ధ్యాన్ చంద్ ఒలింపిక్ క్రీడల్లో వరుసగా మూడుసార్లు బంగారు పథకాన్ని సాధించి దేశ ప్రతిష్టను ప్రపంచ నలుమూలలా వ్యాప్తి చేశారన్నారు. టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి రాజేందర్ మాట్లాడుతూ.. జాతీయ క్రీడ అయిన హకీ లో ధ్యాన్‌చంద్ పాల్గొన్న ప్రతీ మ్యాచ్ అద్భుతమే అన్నారు. ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ జావెద్ అలీ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతీ క్రీడాకారుడు , విద్యార్థి, యువత ధ్యాన్‌చంద్ స్పూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ప్రసన్న, కవిత, సంధ్య, సునీత, చంద్ర శేఖర్, హరికిషన్, సుశీల్‌కుమార్, వెంకటేశ్, ఎక్బాల్, మధుసూదన్ రెడ్డిలతో పాటు వివిధ పాఠశాలల పీడీలు, టీఎన్ జీఓ నేతలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు .

బ్రహ్మంగారి తండాలో ఆకస్మిక తనిఖీ

పాఠశాలకు తాళం వేసి ఉండడంతో ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన డీఈఓ


తాళం వేసిన పాఠశాల వద్ద డీఈఓ విజయకుమారి

కొండాపూర్(సంగారెడ్డి): మండల పరిదిలో గల బ్రహ్మంగారి తండా పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాధికారి విజయకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు తాళం వేసి వుండడంతో పాఠశాల ఉపాధ్యాయుడు చక్రేశ్వర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డీఈఓ మాట్లాడుతూ గతంలోనూ ఎంఈఓ తనిఖీ చేసినప్పటికీ పలు సందర్భాల్లో పాఠశాలకు తాళం వేసి ఉందన్నారు. పాఠశాలకు ఉపాధ్యాయుడు రోజు వస్తున్నాడా? అని గ్రామస్తులను అడుగగా అతడు రాకపోవడంతోనే ఇక్కడి విద్యార్థులను వేరే తండాకు పంపిస్తున్నామనీ వారు జవాబిచ్చారు. ఉపాద్యాయుడికి ఫోన్ చేసినా స్పందించకపోవడంతో సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా తమ్మలిబాయి తండాలో గల ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీషు, గణితంలోని కూడికలు, తీసివేతలను బోర్డుపై రాయించారు. అనంతరం తేర్పోల్‌లో గల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి క్రమశిక్షణ చదువుకోవాలన్నారు. ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే వరకు నిరంతరం శ్రమించాలనీ విద్యార్థులకు సూచించారు. తనిఖీ సమయంలో డీఈఓతో పాటు మండల విద్యాధికారి భీంసింగ్ ఉన్నారు.

సిద్ధివినాయకుడిని దర్శించుకున్న సినీ నటి


రేజింతల్‌లో స్వామివారిని దర్శించుకుంటున్న భవ్య

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులో వెలసిన స్వయంభూ శ్రీసిద్ధివినాయకున్ని మంగళవారం ఉదయం సినీ నటీ భవ్య దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి వచ్చిన ఆమెకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి దైవదర్శనం చేసుకున్నారు. ఆలయం ప్రాముఖ్యతను గూర్చి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాముఖ్యతను గురించి సినీ నిర్మాత, రాష్ట్ర టీఆర్ఎస్ నాయకులు శివకుమార్ తనకు పూర్తిగా వివరించినట్లు నటి భవ్య తెలిపారు. ఆమె వెంట మండల టీఆర్ఎస్ నాయకులు పడకంటి వెంకట్ ఉన్నారు.

జహీరాబాద్‌లో మధుప్రియ సందడి


కార్యక్రమంలో మాట్లాడుతున్న మధుప్రియ

జహీరాబాద్ టౌన్: తెలంగాణ గాయని మధుప్రియ జహీరాబాద్‌లో సందడి చేశారు. తెలంగాణ పాటలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన స్వాగతోత్సవంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆటపాటలతో ఆకట్టుకున్నారు. ఫిదా సినిమాలోని పాట పాడగా విద్యార్థులనుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్దులు నేర్పిన గురువులను ఎప్పటికీ మరిచిపోరాదన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చింతల హరికుమార్ మాట్లాడుతూ ఆచార్య కళాశాల ఓయూ పరిధిలోనే ఉత్తమ ఫలితాలు సాధిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ సురేందర్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకరాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ఆట పాటలతో అదరగొట్టారు.

హలో సాక్షి..
జహీరాబాద్: 9948499244, జహీరాబాద్ టౌన్: 9440068278, కోహీర్: 9705347296, న్యాల్‌కల్: 9705347298, ఝరాసంగం: 9505872923, ఝరాసంగం రూరల్: 9491900444,

సాక్షి సంగారెడ్డి
బుధవారం | ఆగస్టు | 30 | 2017

మన జహీరాబాద్





న్యాల్‌కల్ మండల పరిధిలోని రాజోల గ్రామంలో రైల్వే స్టేషన్ సమీపంలో గల దారులు ప్రమాదకరంగా మారాయి. స్టేషన్ పక్కన గల రోడ్డులో గుంతలు ఏర్పడి ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అందులో నీరు నిలుస్తోంది. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9948499244

నీటి బిల్లు.. బకాయి ఫుల్లు

- మొత్తం బిల్లులు రూ.47.77లక్షలు
- విడుదలైనవి రూ.15.29లక్షలు
- రావలసినవి రూ.32.49లక్షలు
- ట్యాంకర్ యజమానుల అవస్థలు



ట్యాంకర్ ద్వారా నీటిని పట్టుకుంటున్న మహిళలు(ఫైల్)

న్యాల్‌కల్(జహీరాబాద్): గ్రామాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. నీటి సరఫరా చేసి ఏడాదిన్నర కాలం గడిచినా నేటికీ నీటి బిల్లులు పూర్తి స్థాయిలో రాలేదు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తే కొంత మేర లాభం పొందవచ్చనే ఉద్దేశంతో గత ఏడాది నీటి సరఫరాను చేసేందుకు ప్రజా ప్రతినిధుల సహకారంతో పలువురు ట్యాంకర్ల యజమానులు ముందుకు వచ్చి తాగు నీటి సరఫరా చేశారు. నీటి సరఫరా కోసం ఇతరుల వద్ద అప్పులు చేశారు. ఏడాదిన్నర గడిచినా ఇప్పటికీ పూర్తిస్థాయిలో బిల్లులు అందలేదు. దీంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివరాల్లోకి వెళ్తే... గత వేసవిలో మండలంలో భూగర్భ జలాలు అడుగంటి తాగు నీటికోసం ప్రజలు నానాఅవస్థలు పడ్డారు. పోయి న్యాల్‌కల్, చినిగెపల్లి, రత్నాపూర్, వడ్డి, ముంగి, డప్పూర్, అత్నూర్, మిర్జి, గుంజోటి, రాంతీర్థ్, మెటల్‌కుంట, తాట్‌పల్లి, టేకూర్, శంశల్లాపూర్, హుస్సెళ్లి, ఇబ్రహీంపూర్, రాఘవాపూర్, ముర్తుజాపూర్, మిర్జాపూర్(ఎన్), మెరియంపూర్, రేజింతల్ తదితర గ్రామాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. సమస్యను పరిష్కరించేందుకు ప్రజా ప్రతినిధులైన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ముందుకు వచ్చి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయించారు. నీటి సరఫరా చేస్తే లాభాలు వస్తాయనే ఉద్దేశంతో కొందరు నాయకులు ట్రాక్టర్లు సైతం కొనుగోలు చేసి గ్రామాల్లో నీటి సరఫరా చేశారు. కొనుగోలు కోసం డబ్బులు లేకున్నా అప్పులు చేశారు. ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కోసం నానా అవస్థలు పడ్డారు.

మండలంలో నీటి బిల్లులు 47,77,923 కాగా అందులో 9 నెలల క్రితం రూ.15,28,888 ప్రభుత్వం చెల్లించింది. ఇంకా రూ. 32,49,035 బిల్లులు బకాయిలు ఉన్నాయి. బిల్లులు సకాలంలో రాకపోవడంతో ట్యాంకర్ల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బిల్లుల కోసం ఎంపీపీ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. బిల్లులు వచ్చినప్పుడు మేమే చెబుతాం మీరు తిరగవద్దని అధికారులు చెబుతున్నారు. బిల్లుల కోసం జిల్లా కలెక్టర్‌ను సైతం కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారు. నీటి సరఫరా చేసిన ట్యాంకర్ల యజమానులు దాదాపుగా అధికార పార్టీకి చెందిన వారు కావడంతో బిల్లుల కోసం నాయకులు, అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. బిల్లులు ప్రభుత్వం విడుదల చేస్తేనే వస్తాయని చెప్పడంతో వారు ఆందోళన చెందుతున్నారు. గత ఏడాది నీటి సరఫరా చేసిన బిల్లులే ఇప్పటి వరకు రాకపోవడంతో మళ్లీ నీటి సరఫరా చేసేందుకు ట్యాంకర్ల యజమానులు ముందుకు వచ్చే అవకాశం లేదని పలువురు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని నీటి సరఫరా చేసిన వాటికి సంబంధించిన బకాయి బిల్లులను వెంటనే విడుదల చేయాలని ట్యాంకర్ల యజమానులు కోరుతున్నారు.

బిల్లులు రాక ఇబ్బందులు..



నీటిని సరఫరా చేసి ఏడాదిన్నర గడిచినా ఇప్పటి వరకు బిల్లులు పూర్తి స్థాయిలో రాక ఇబ్బందులు పడుతున్నాం. నీటి సరఫరా కోసం ఇతరుల వద్ద అప్పులు చేశాం. తెచ్చిన అప్పులకు వడ్డి పెరిగిపోయి మరిన్ని ఇబ్బందులు పడుతున్నాం. బిల్లులు త్వరగా చెల్లించాలి. – జనార్దన్‌రెడ్డి, ట్యాంకర్ యజమాని, ముంగి

విడుదల చేయాలి..



గత ఏడాది నీటి సరఫరాకు సంబంధించిన బిల్లులు ఇప్పటి వరకు పూర్తిగా అందలేదు. బిల్లులు రాక చాలా ఇబ్బందులు పడుతున్నాం. నీటి బిల్లుల కోసం ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లి అడుతున్నాం. వస్తాయనే చెబుతున్నారు తప్ప ఇప్పటి వరకు రాలేదు. వెంటనే బిల్లులు చెల్లించాలి. – కృష్ణ, ట్యాంకర్ యజమాని, గుంజోటి

బిల్లులు త్వరలో రావచ్చు..



మండలంలో గత ఏడాది ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసిన వాటికి సంబంధించి ఇంకా రూ. 32లక్షలు రావలసి ఉంది. బకాయి బిల్లుల విషయాన్ని ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లాం. త్వరలో నిధులు వచ్చే అవకాశం ఉంది. వచ్చిన వెంటనే ట్యాంకర్ల యజమానులకు అందజేస్తాం. – లక్ష్మీబాయి, ఎంపీడీఓ, న్యాల్‌కల్

న్యూస్ బాక్స్

పూజలతో మానసిక ప్రశాంతత



పూజల్లో పాల్గొన్న బస్వలింగమహారాజ్ తదితరులు

ఝరాసంగం(జహీరాబాద్): ప్రతి ఒక్కరు తాము నిర్వహించే పూజా కార్యక్రమాలతో మనస్సుకు మానసిక ప్రశాంతత కలుగుతుందని మల్లయ్యగిరి పీఠాధిపతి బస్వలింగ మహారాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆయన భక్తులకు ప్రవచనాలు అందించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ శంకరయ్య, బీజేపీ కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు మల్లిఖార్జున్‌పాటిల్, మండల కాంగ్రెస్ నాయకులు పండరినాథ్, నాయకులు లక్ష్మణ్‌యాదవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సెలవుపత్రం అందజేత

జహీరాబాద్ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని సెప్టెంబర్ 1న తలపెట్టిన మాస్ క్యాజువల్ లీవ్‌లో భాగంగా మంగళవారం రెవెన్యూ సిబ్బంది ముక్కుమ్మడి సెలువు పెట్టారు. జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్ గీతకు సెలవు పత్రాలను అందచేశారు. ఈ సందర్భంగా జాక్టో నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు ఒకే మాటపై పోరాటం చేస్తున్నామన్నారు. జాక్టో నాయకులు రాంతీర్థం నర్సింలు, నయాబ్ తహసీల్దార్ దశరథ్, గిర్దావర్ షఫీ, వీఆర్‌ఓలు సంజీవ్, నగేష్, చంద్రప్పఉన్నారు.

వసతి గృహం సందర్శించిన ఎమ్మెల్సీ

జహీరాబాద్ టౌన్: జహీరాబాద్ పట్టణంలోని ఎస్సీ వసతి గృహాన్ని మంగళవారం సాయంత్రం ఎమ్మెల్సీ ఫరీదొద్దీన్ సందర్శించారు. ఎస్సీ హాస్టల్ భవనంలోకి ఇటీవలె బాలుర గురుకుల పాఠశాలను షిఫ్ట చేశారు. భవనం దెబ్బతినడంతో వర్షానికి కురుస్తుంది. విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ భవనాన్ని పరిశీలించారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో...

మేధావుల సలహాలు పార్టీకి అవసరం

వైద్యుల సమావేశంలో గీతారెడ్డి

జహీరాబాద్: మేధావులు రాజకీయాల్లోకి రాకున్నా తమ అమూల్యమైన సలహాలు సూచనలు మాత్రం ఇచ్చేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఉందని స్థానిక ఎమ్మెల్యే జె.గీతారెడ్డి కోరారు. మంగళవారం స్థానిక సాయిరాం రెసిడెన్సిలో ఐఎంఏ వైద్యులతో సమావేశం అయ్యారు. అంతకు ముందు వైద్య రంగంలో వచ్చిన ఆధునికత, వాటిని ఏ విధంగా ఉపయోగించుకోవాలి, రోగులకు ఎలాంటి వైద్య సేవలు అందించాలనే దానిపై ప్రముఖ వైద్యులు ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించి అవగాహన కల్పించారు. అనంతరం గీతారెడ్డి మాట్లాడుతూ అనేక మంది మేధావులు తమ మేధో సంపత్తిని పంచుకోలేకపోతున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహూల్‌గాంధీ ఆల్‌ఇండియా ప్రోగ్రెసివ్ కాంగ్రెస్ పేరుతో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేశారన్నారు. సౌత్‌జోన్ కో–ఆర్డినేటర్‌గా తనకు బాధ్యతలు ఇచ్చారన్నారు. దీంతో తాను పలు రాష్ట్రాలు పర్యటిస్తున్నట్లు, పార్టీకి ఉపయోగపడేందుకు అవసరమైన సలహాలు, సూచనలను ఈ సందర్భంగా మేధావుల నుంచి పొందుతున్నామన్నారు. ఏఐపీసీలో వైద్యులతో పాటు ఇతర రంగాల వారు చేరి కాంగ్రెస్ పార్టీకి అవసరమైన సలహాలు అందించాలని కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గీతారెడ్డి

చురుకుగా ఉన్న వారికి భవిష్యత్తులో ఎమ్మెల్యే, ఎంపీ టీకెట్లు కూడా రావచ్చున్నారు. మేధావులు తమ అభిప్రాయాలను కాంగ్రెస్ పార్టీతో పంచుకోవచ్చున్నారు. కార్యక్రమంలో రాంచంద్రారెడ్డితో పాటు వైద్యులు పాల్గొన్నారు.

డయేరియా బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

కోహీర్(జహీరాబాద్): జహీరాబాద్ ఎమ్మెల్యే జే గీతారెడ్డి సోమవారం రాత్రి మండలంలోని సిద్దాపూర్ తండాలో పర్యటించారు. బాధితులకు పండ్లను పంచిపెట్టారు. వైద్య శిబిరంలో వైద్యఆరోగ్య సిబ్బందితో మాట్లాడారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి, సర్పంచ్ రాచయ్య, నాయకులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కంపెనీపై చర్యలు తీసుకోవాలి



ఝరాసంగం(జహీరాబాద్): గ్రామ శివారులో కాలుష్యం వెదజల్లుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలి. కాలుష్య పదార్థాలు విడుదల చెయ్యటం ద్వారా పరిసర ప్రాంతంలోని బోరు బావులు, నీటి కుంటలు కాలుషితం అవుతున్నాయి. కలుషితం అయిన నీరు తాగటంతో ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశాలు ఉన్నాయి. పరిశ్రమ నుంచి వెదజల్లే కాలుష్యం ద్వారా వాసన దుర్భరంగా వస్తుంది. స్థానికుల సమస్యలను గుర్తించాలి. అధికారులు చర్యలు తీసుకని ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి. – జగదీశ్వర్, కుప్పానగర్

వెండితెర



లై: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
వివేకం: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
జయ జానకి నాయక: అనురాగ్
(11.30, 2.30, 6.30, 9.30)

మెడనిండా 'చక్రం'పూల దండ



వినాయక నవరాత్రి ఉత్సవాలు మండలంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. రోజూ స్వామి వారు ఘనంగా పూజలందుకొంటున్నారు. అయితే నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పూల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇక గ్రామీణ ప్రాంతాల్లో కొందామన్నా పూలు దొరకడం కష్టం. ఈ నేపథ్యంలో భక్తులు దవళ వర్ణంలో కనువిందు చేస్తూ ఉచితంగా లభించే చక్రం పూల దండలను స్వామి వారికి సమర్పించి మొక్కులు చెల్లించుకొంటున్నారు. సీజన్ కావడంతో చక్రంపూలు విరివిగా పూశాయి. స్వామివారి మెడను అలంకరించి పునీతులౌతున్నాయి. – కోహీర్(జహీరాబాద్)

రెవెన్యూ సమస్యలు లేని గ్రామంగా బర్దీపూర్

ఝరాసంగం(జహీరాబాద్): మండలంలోని అన్ని గ్రామాలలో సర్వేలు నిర్వహించి రెవెన్యూ సమస్యలు లేని గ్రామాలుగా చేస్తున్నట్లు నయాబ్ తహసీల్దార్ బలరాం పేర్కొన్నారు. మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలో గత వారం రోజులుగా ఇంటింటికి తిరిగి సర్వే చేశామని అధికారులు తెలిపారు. గ్రామంలో ప్రస్తుతం ఎలాంటి రెవెన్యూ సమస్యలు లేవన్నారు. మంగళవారం గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్వో నర్సింలు, గ్రామస్తులు నారాయణ, శంకర్‌పాటిల్, లక్ష్మయ్య, క్రిష్ణ, రాచణ్ణ, నర్సింలు, మహాదేవి, రత్నమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వాలి



వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

జహీరాబాద్ టౌన్: అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇళ్లను మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బాగారెడ్డిపల్లి వాసులు ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఎల్.వేణుగోపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో బాగారెడ్డిపల్లి ప్రాంతంతో పాటు పలు వార్డుల్లో నిరుపేదలు నివసిస్తున్నారని, సొంత ఇళ్లు లేక అద్దె ఇంట్లో నివాసముంటున్నారన్నారు. ఈ మేరకు ఆర్డీఓ కార్యాలయం సూపరిండెంట్ ప్రభువులుకు వినతిపత్రం అందచేశారు. నిరసన కార్యక్రమంలో జహీరాబాద్ డివిజన్ కన్వీనర్ వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన విద్యార్థులు

ఝరాసంగం(జహీరాబాద్): ఉపాధ్యాయులు, విద్యార్థులు కేవలం పాఠశాలల్లోనే కాకుండా తమ ఇంటి పరిసరాల్లో కూడా మొక్కలు నాటాలని కుప్పానగర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బస్వరాజ్ అన్నారు. హరితహార కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి హెచ్ఎం మొక్కలు నాటారు. ఇంట్లో వారితో పాటు ఇరుగు పొరుగు వారు కూడా నాటుకునేలా చూడాలని ఆయన సూచించారు.

ఘనంగా వినాయక నిమజ్జనం




జహీరాబాద్: వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న కార్మికులు, నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు

జహీరాబాద్: జహీరాబాద్ సమీపంలోని ఎంజీ కర్మాగారంలో ప్రతిష్టించిన వినాయక విగ్రహాన్ని మంగళవారం నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా కార్మికులు, కర్మాగారం అధికారులు నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. కార్మికులు ఆటలు ఆడుతూ ఊరేగింపు నిర్వహించారు.

న్యాల్‌కల్‌లో...

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం రాత్రి వినాయక నిమజ్జనం కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. న్యాల్‌కల్, రేజింతల్, మెటల్‌కుంట, కల్బెమల్, ఇబ్రహీంపూర్, గంగ్వార్, బసంత్‌పూర్, హద్నూర్, చీకూర్తి, కాకిజన్‌వాడ, అమీరాబాద్, చాల్కి, మిర్జాపూర్(బి), ముంగి, శంశల్లాపూర్, మొల్కన్‌పాడ్ తదితర గ్రామాల్లో ప్రతిష్టించిన 55 వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఆయా గ్రామాల్లోని వినాయక మంటపాల్లో ప్రతిష్టించిన వినాయక విగ్రహాలకు సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. న్యాల్‌కల్, రేజింతల్ తదితర గ్రామాల్లో వినాయక కమిటీ అధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సమీపాన గల మంజీర నది, నారింజ వాగు, బావుల్లో నిమజ్జనం చేశారు.

గణనాథులకు ఘనంగా పూజలు

ఝరాసంగం రూరల్(జహీరాబాద్): వినాయక చవితి పండుగ రోజు మంటపాల వద్ద ప్రతిష్టించిన గణనాథులకు నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలోని ఝరాసంగంలో వెలసిన కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయం, బర్దీపూర్ దత్తగిరి మహారాజ్, మల్లయ్యగిరి ఆశ్రమాలతో పాటు వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

31 విగ్రహాలకు నిమజ్జనం



కోహీర్: నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



న్యాల్‌కల్: వినాయకునికి పూజలు చేస్తున్న భక్తులు

కోహీర్(జహీరాబాద్): మండలంలో నాలుగు రోజులు పూజలు అందుకొన్న అనంతరం ఐదో రోజైన మంగళవారం మండలంలో వినాయక విగ్రహాలకు నిమజ్జనాలు ప్రారంభమయ్యాయి. మండలంలో ప్రతిష్టించిన 85 విగ్రహాలలో మంగళవారం 31 విగ్రహాలకు నిమజ్జనం చేశారు. అందులో ఒక్క దిగ్వాల్ గ్రామంలోనే 12 విగ్రహాలకు నిమజ్జనం చేయడం విశేషం. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

Zone Guide

రేపు పీఆర్‌టీయూ సమావేశం



జహీరాబాద్ టౌన్: పీఆర్‌టీయూటీఎస్ మండల సమావేశం ఈ నెల 31న నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షకార్యదర్శులు తులసీరాం రాథోడ్, వరాలు ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ఏఐటీఓ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతారన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొనాలని వారు కోరారు.

సామాజిక సేవలో రోటరీ క్లబ్

జహీరాబాద్ టౌన్: సామాజిక సేవలో రోటరీ క్లబ్ ముందంజలో ఉందని జహీరాబాద్ అధ్యక్షకార్యదర్శులు నేత్రయ్య, ప్రధాన కార్యదర్శి వెంకటేశం పేర్కొన్నారు. మండలంలోని అల్గోల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 300 నోట్ బుక్స్ పుస్తకాలను పంపిణీ చేశారు.రోటరీ క్లబ్ సభ్యులు నరోత్తం, బి.రాజయ్య, ఎస్.నాగభూషణం, సీజే నోయల్ దీపక్, భీంరెడ్డి, గ్రామ సర్పంచ్ గౌతంరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్, ఉపాధ్యాయులు రాందాస్, సంగయ్య, పుష్పలత, మోహరాజ్ ఫాతిమా, జైపాల్‌లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సీహెచ్.ఎల్లయ్య
అంశం: హరితహారం
ఎంపీడీఓ, ఝరాసంగం



సాక్షి: మండలంలో ఎన్ని గ్రామ పంచాయతీలు ఉన్నాయి?

ఎంపీడీఓ: మండల వ్యాప్తంగా 28గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

సాక్షి: హరితహారంలో గ్రామానికి ఎన్ని మొక్కలు నాటాలని నిర్దేశించారు?

ఎంపీడీఓ: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హరితహారంలో భాగంగా ప్రతి గ్రామానికి సుమారు 15 నుంచి 20వేల మొక్కలు నాటాలని నిర్దేశించాం. మండల వ్యాప్తంగా మొత్తం 5లక్షలకు పైగా నాటేందుకు ప్రణాళికలు తయారు చేశాం.

సాక్షి: మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు ఎక్కడ, ఎన్ని మొక్కలు నాటారు?

ఎంపీడీఓ: మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, రోడ్డుకు ఇరువైపుల, రైతు పొలం గట్ల వద్ద మొక్కలను నాటడం జరిగింది. ఇప్పటి వరకు లక్షా 40వేల మొక్కలను నాటడం జరిగింది. వర్షాలు కురుస్తున్నాయి మిగితా మొక్కలను త్వరలోనే నాటిస్తాం.

సాక్షి: ఇంటింటికి మొక్కలను అందించారా?

ఎంపీడీఓ: మండలంలోని ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సభ్యుల ప్రతి కుటుంబానికి 1 చొప్పున 20వేల మామిడి మొక్కలను అందించాం.

సాక్షి: నర్సరీలలో ఎన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయి?

ఎంపీడీఓ: ప్రస్తుతం నాటేందుకు నర్సరీలలో 15వేల టేకు మొక్కలు, మిగితావి 15 మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రెండు మూడు రోజుల్లో పనులు ప్రారంభిస్తాం.

సాక్షి: హరితరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారా?

ఎంపీడీఓ: హరితహారంలో భాగంగా గ్రామంలో నాటిన మొక్కలను పర్యవేక్షించేందుకు హరితరక్షణ కమిటీలను ఏర్పాటు చేయటం జరిగింది. గ్రామంలో మొక్కలను నాటించటం, రక్షించటం కమిటీల బాధ్యత.

– ఝరాసంగం(జహీరాబాద్)



మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



అందోలు మండలం అక్సాన్‌పల్లి గ్రామం గొల్ల వాడకట్టులోని రహదారి బురదమయంగా మారింది. కనీసం ద్విచక్రవాహనం వెళ్లలేని స్థితిలో ఉంది. కాలినడకన కూడా వెళ్లలేకుండా ఉన్నాం. అధికారులు ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలి.

పంపినవారు: కే.రాజశేఖర్, అక్సాన్‌పల్లి

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 84650 19333

మునిపల్లి రోడ్డు.. అందం చూడు!

సంవత్సరాలు గడిచినా కంకర రోడ్డే దిక్కు

మునిపల్లి(అందోల్): మండలంలోని మునిపల్లి నుంచి సదాశివపేట మండలం చందాపూర్ మీదుగా సదాశివపేటకు వెళ్లే రోడ్డు కంకరమయమై కాలినడకే నరకంగా మారింది. మునిపల్లి మండలంలో ఆయా ప్రభుత్వ శాఖలో పనిచేసే అధికారులు సదాశివపేట నుంచి చందాపూర్ మీదుగా మునిపల్లి మండల కేంద్రంకు రావడానికి 10 సంవత్సరాల క్రిత్తం రోడ్డు వేశారు. రోడ్డుపై నిత్యం మండలంలోని మక్తక్యాసారం, చీలపల్లి, పెద్దలోడి, పిల్లోడి, బొడపల్లి, తాటిపల్లి, ఖమ్మంపల్లి, చిన్నచల్మెడ, హైద్లాపూర్, అల్లాపూర్, మల్లిఖార్జునపల్లి గ్రామాల ప్రజలే కాకుండా మండల కేంద్రంలోని ఆయా శాఖల అధికారులు ఈ రోడ్డుపై సదాశివపేటకు వెళ్లి తిరిగి ఇదే రోడ్డుపై వారి గ్రామాలకు చేరుకుంటారు. మునిపల్లి నుంచి సదాశివపేటకు సుమారు 15 కిలోమీటర్ల దూరం కావడంతో ఇదే దారి నుంచి ఆయా గ్రామాల ప్రజలు నిత్యం ప్రయాణీస్తారు. గత నాల్గు సంవత్సరాల క్రిత్తం మునిపల్లి నుంచి చందాపూర్ మీదుగా అత్మకూర్ రోడ్డు వరకు అక్కడక్కడ గుంతలు పడడమే కాకుండా కంకర తెలడంతో ఈ రోడ్డుపై ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై కంకర తెలడంతో మునిపల్లి మండల కేంద్రానికి వచ్చే ఆయా శాఖల అధికారులు సదాశివపేట నుంచి బుదేరా మీదుగా మునిపల్లికి రావడంతో సుమారు 24 కిలోమీటర్ల దూరం అవుతుంది. మునిపల్లి మీదుగా సదాశివపేటకు వెళ్లే రోడ్డు కేవలం 15 కిలోమీటర్ల దూరమే అవుతుంది. సదాశివపేట నుంచి బుదేరా మీదుగా మునిపల్లికి వస్తే 10 కిలోమీటర్ల దూరం ఎక్కువ కావడమే కాకుండా సమయం కూడా ఎక్కువ పడుతుంది. మారుముల గ్రామాల ప్రజలు కంకోల్ నుంచి సదాశివపేట రావడానికి సుమారు 39 కిలోమీటర్ల దూరం అవుతుంది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి మునిపల్లి నుంచి చందాపూర్ మీదుగా సదాశివపేటకు వెళ్లడానికి బీటి రోడ్డు వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మునిపల్లి గ్రామ శివారులో కంకర తేలిన రోడ్డు

బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి..



మండలంలోని ఆయా గ్రామాల్లో కంకర తెలిన రోడ్లపై బీటీ రోడ్డు ఏర్పాటు చేయాలి. రోడ్డు సరిగ్గా లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు పట్టించుకోవాలి.

– సంగమేశ్వర్, తాటిపల్లి

తప్పని అదనపు ప్రయాణం..



చీలపల్లి నుంచి సదాశివపేటకు కంకోల్ నుంచి వెళ్లితే 15 కిలోమీటర్ల దూరం ఎక్కువ అవుతుంది. రోడ్డు సరిగ్గా లేకపోవడంతో తప్పని పరిస్థితిలో ఎక్కువ దూరం ప్రయాణించక తప్పడం లేదు. సమయం వృథా అవుతుంది.

– సురేష్, చీలపల్లి

ప్రతిపాదనలు పంపించాం..

మునిపల్లి నుంచి గ్రామ శివారు వరకు బీటీ రోడ్డు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంకు ప్రతిపాదనలు పంపించాం. చందాపూర్ సదాశివపేట మండలం పరిధిలో ఉండటంతో ఆ మండలంవారే బీటీ రోడ్డు వేయాల్సి ఉంటుంది. మిగిత కొన్ని రోడ్లు గ్రామపంచాయతి పరిధిలో ఉన్నాయి.

– నర్సింలు, ఆర్‌అండ్‌బీ ఏఈ

న్యూస్ బాక్స్

దళిత మోర్చా మండలాధ్యక్షుడిగా నర్సింలు



నియామక పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

జోగిపేట(అందోల్): అందోల్ మండల దళిత మోర్చా అధ్యక్షుడిగా చింతకుంట గ్రామానికి చెందిన గుండెగల్ల నర్సింలును నియమించినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రభాకర్ గౌడ్ మంగళవారం ప్రకటించారు.

గులాబీ పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

రాయికోడ్(అందోల్): పత్తి పంటకు సోకుతున్న గులాబీ పురుగు నివారణ కోసం నివారణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి అభినాష్ రైతులకు సూచించారు. మండల కేంద్రం రాయికోడ్‌లోని తన కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ జంమ్గి, అల్లాపూర్ గ్రామాల్లోని పలువురు రైతులకు చెందిన పత్తి పంట పొలాల్లో లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసి పురుగు వ్యాప్తి ఉధృతిని తెలుసుకున్నామన్నారు. జంమ్గి, అల్లాపూర్ గ్రామాల్లోని పత్తి పంటలో గులాబీ పురుగు ఉధృతి ఎక్కువగా ఉందన్నారు. ఎకరం పత్తి పంటలో ఏర్పాటు చేసిన లింగాకర్షక బుట్టలో 8 కంటే ఎక్కువగా గులాబీ పురుగులు పడినట్లైతే పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లన్నారు. రైతులకు పురుగు నివారణకు చేపట్టాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ యాదగిరి, రైతులు ఉన్నారు.

యువజనసంఘాల సమితి అధ్యక్షుడిగా సంగమేశ్వర్



జోగిపేట(అందోల్): అందోలు నియోజవకర్గ యువజన సంఘాల సమితి అధ్యక్షుడగా కుసంగి గ్రామానికి చెందిన సంగమేశ్వర్‌ను రాష్ట్ర అధ్యక్షులు కూన వేణుగోపాల్ మంగళవారం నియామకపత్రం అందిచారు. నియోజకవర్గంలో యువతను ఏకం చేసి ప్రభుత్వం ద్వారా వస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తాను.

బ్యాంకు ఎదుట రైతుల ఆందోళన

పంట రుణాలు ఇవ్వడంలేదని మండిపాటు

రాయికోడ్(అందోల్): ఖరీఫ్ పంట రుణాలు ఇవ్వడానికి నెలల తరబడి బ్యాంకు చుట్టూ తిప్పుకుంటున్నారని రైతులు మండిపడుతూ మంగళవారం రాయికోడ్ ఏపీజీవీబీ బ్యాంకు ఎదుట ఆందోళనకు దిగారు. వివిధ గ్రామాలకు చెందిన రైతులు పంట రుణాల కోసం బ్యాంకు విచ్చేశారు. రుణాలు ఇవ్వడంలేదని మరో వారం రోజుల అనంతరం రావాలని బ్యాంకు అధికారులు చెప్పడంతో అప్పటికే నెల రోజులుగా బ్యాంకుకు తిరుగుతున్న రైతులు ఆవేదనకు గురయ్యారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు గ్రామంలోని ప్రధాన రహదారిపై బైటాయించారు. అధికారుల తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దశరథ్ మాట్లాడుతూ బ్యాంకులో అధికారుల మధ్య సమన్వయం కొరవడిందన్నారు. పంట రుణాల జారీపై బ్యాంకు కిందిస్థాయి సిబ్బంది ఒక్కో రైతుకు ఒక్కో విధంగా సమాచారం ఇవ్వడంతో రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. పలుకుబడి ఉన్నవారికే రుణాలిస్తూ చిన్న, సన్నకారు రైతుల పట్ల అధికారులు మొండివైఖరి ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం నాల్గవ విడత రుణ మాఫీ డబ్బు కూడా రైతు చేతికందకుండా నిబంధనలు విధిస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తక్షణం రైతులకు పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. గంటపాటు రైతులు రోడ్డుపై బైటాయించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని రైతులకు సర్దిచెప్పారు. అధికారులు హామి ఇచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని రైతులు తేల్చిచెప్పడంతో అధికారులు రైతులతో మాట్లాడగా ఆందోళనను విరమించారు.



బ్యాంకు ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

రుణాలివ్వడానికి సిద్ధంగా ఉన్నాం...

బ్యాంకులో లింకు పనిచేయకపోవడం వల్ల రుణాలు ఇవ్వడంతో జాప్యం జరుగుతోందని మెనెజర్ రవిందర్ అన్నారు. బ్యాంకు పరిధిలో ఉన్న గ్రామాలకు చెందిన రైతులకు ప్రణాళిక బద్ధంగా పంట రుణాలు ఇవ్వడానికి నిర్ణయించామన్నారు. రైతులు ఆందోళన చెందనవసరం లేదని పంట రుణాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు.

రేషన్ సరుకుల కోసం ధర్నా

వట్‌పల్లి(అందోల్): రేషన్ అందేల చూడాలని మండల పరిధిలోని మర్వెళ్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులు మంగళవారం తహసీల్దారు కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. సిగ్నల్స్ సరిగ్గా పనిచేయక రేషన్ సరుకులు తమకు అందడం లేదని వారు వాపోయారు. కార్యక్రమంలో బ్యాగరి మయియమ్మ,భూమమ్మ,రత్నమ్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

జిల్లా కేంద్రానికి బస్సు నడపాలి



రాయికోడ్(అందోల్): మండల కేంద్రం రాయికోడ్ నుంచి జిల్లా కేంద్రం సంగారెడ్డికి నేరుగా ఆర్‌టీసీ బస్సు సర్వీసును నడపాలి. వివిధ పనుల కోసం నిత్యం మండల వాసులు జిల్లా కేంద్రానికి వెళ్తున్నారు. నేరుగా బస్సు సర్వీసులు లేక జహీరాబాద్ పట్టణం మీదుగా సంగారెడ్డికి వెళ్లాల్సి వస్తోంది. దీంతో రెండింతల సమయం, చార్జీలు అవుతున్నాయి.

– ఇందూరి కృష్ణ, రాయికోడ్



వెండితెర



ఫిదా: మోహన్
11.30, 2.30, 6.30, 9.30
బాహుబలి-2:
మహేశ్వరీ (11.30, 2.30, 6.30; 9.30)
పటేల్ ఎస్ఐఆర్: సినిమాక్స్
11.30, 2.30, 6.30, 9.30.
నిన్ను కోరి: అనురాగ్ (11.30, 2.30, 6.30, 9.30)

గుట్టకాదు.. అందోల్ చెరువు కట్ట



అందోల్ పెద్ద చెరువు కట్టను ఆనుకొని పిచ్చి మొక్కలు భారీగా పెరగడంతో కట్ట కనిపించకుండా పోయింది. చాలా కాలంగా మొక్కలు పెరిగినా వాటిని తొలగించేందుకు సంబంధిత శాఖ చర్యలు తీసుకోకపోవ డంతో కట్ట ఆనవాలు కోల్పోయే విధంగా ఉంది. – జోగిపేట(అందోల్)

రైతుల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు

వట్‌పల్లి(అందోల్): రైతు సమగ్ర సర్వే ద్వారా సేకరించిన రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని మండల వ్యవసా యాధికారి మహేష్ చౌహాన్ తెలిపారు. మంగళవారం స్థానిక విలే కరులతో ఆయన మాట్లాడుతూ 86 శాతం మంది రైతుల వివరా లను ఆన్‌లైన్‌లో నమోదుచేశామన్నారు. మండలంలో 6,956 మం ది రైతులు సర్వేలో వివరాలు నమోదు చేసుకున్నారని తెలిపారు.

రెండో విడత నష్టపరిహారం రూ.1.58కోట్లు..

రెండో విడత పంట నష్ట పరిహారాన్ని 7,442 మంది రైతులు ఉండ గా 6,702 మంది రైతుల ఖాతాల్లో రూ.1.58 కోట్లు జమచేయడం జరిగిందన్నారు. మిగత వారి ఖాతాల వివరాలు సరిగ్గాలేని కార ణంగా వారి పరిహారం జమచేయల్సి ఉందని తెలిపారు.

సర్వే పక్కాగా ఉండాలి

రాయికోడ్(అందోల్): మండలంలోని ఆయా గ్రామాల్లో మరుగు దొడ్లు లేని కుటుంబాల వివరాలు పక్కాగా ఉండేలా చూడాలని ఎంపీడీఓ స్టెవెన్‌నీల్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రం రాయికోడ్‌లోని ఎంపీపీ సమావేశ మందిరంలో మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మరుగుదొడ్లు లేని కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలన్నారు. మంజూరు రాగానే ఆయా గ్రా మాల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలన్నారు. మండలంలో వందశాతం మరుగుదొడ్లు నిర్మించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈఓపీఆర్‌డీ సాయిబాబా, పంచాయతీ కార్య దర్శులు సంగయ్యస్వామి, రాజేందర్ పాటిల్, దుర్గయ్య, సంగ య్య, లక్ష్మణ్, అనిత, శాదుల్లా, ఎల్లయ్య పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ నాగభూషణం

జోగిపేట(అందోల్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపె డుతున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగపరచుకోవాలని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ డీబీ.నాగభూషణం అన్నారు. మంగళవారం జోగిపేటలోని మార్కె ట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంవత్స రం కూడా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల్లో చేపలను బుధవారం నుంచి వదిలేందుకు ప్రభుత్వం ని ర్ణయంతీసుకుందన్నారు. సింగూరు ప్రాజెక్టులో ముందుగా అందోలు ఎమ్మెల్యే పి.బాబూమో హన్ చేపపిల్లలను వదిలనున్నాట్లు తెలిపారు. సమావేశంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సీ హెచ్.వెంకటేశం, నాయకులు చాపల గోపాల్, గాజుల అనిల్, సత్తిబాబులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ మొదటి వారంలో రైతు కమిటీలు

అందోలు ఎమ్మెల్యే బాబూమోహన్

జోగిపేట(అందోల్): రైతు గ్రామ, మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని అందోలు ఎమ్మెల్యే పి.బాబూమో హన్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని నెక్లార్ గార్డెన్‌లోని క్లబ్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ కమిటీలో 15 మంది, మండల కమిటీలో 24 మంది ఉండాలన్నారు. ప్రతి కమిటీలోనూ మహిళలు, అన్ని కులాలకు చెందిన వారిని భాగస్వాములను చేయాల న్నారు. రైతులుగా ఉండి స్థాని కంగా ఉన్న వారికి అవ కాశం కల్పిస్తే బాగుంటుందన్నారు. వ్యవసాయంలో రైతు లను ప్రోత్సహించేందుకు గాను ప్రభుత్వం ఎకరానికి రూ.4వేల చొప్పున రెండు పంటలకు గాను రూ.8 వేలు రైతు లకు నేరుగా అందించేందుకు ప్రభుత్వం కొత్త పథకాన్ని రూపొందించిందన్నారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ పి.మాణిక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ సిద్దన్నపాటిల్, మార్కెట్ చైర్మన్‌లు డీబీ నాగభూషణం, ఏసయ్య, కమ్రొద్దీన్, ఆత్మక



కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే బాబూమోహన్

మిటీ చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి.జై పాల్‌రెడ్డి, సీడీసీ డైరెక్టర్ జైపాల్‌నాయక్, మండల పార్టీ అధ్య క్షులు గోవర్ధన్, వినోద్, సుభాష్‌రావు, వీరారెడ్డి, విఠల్, నవాజ్‌రెడ్డి, యూసుఫ్, ఎంపీపీ అధ్యక్షురాలు మమత, చేనేత సంఘం చైర్మన్ అశోక్, నాయకులు నాగరత్నంగౌడ్, సీహెచ్.వెంకటేశంలు పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఇన్‌చార్జి కమిషనర్

జోగిపేట(అందోల్): వినాయక నిమజ్జనానికి సంబంధించి ఏర్పాట్లను నగరపంచాయతీ ఇన్ చార్జి కమిషనర్ అంబదాస్ మంగళవారం పరిశీ లించారు. పట్టణంలో ప్రతిష్టించిన విగ్రహాలను అన్నింటిని అందోలు పెద్ద చెరువులో నిమజ్జనం చేస్తారు. చెరువు వద్ద ఏర్పాట్లు చేసే విషయమై స్థానిక కౌన్సిలర్లు, అధికారులతో ఆయన చర్చిం చారు. వినాయక విగ్రహాలను ఏ రూటులో తీసు కువస్తారు? ఎక్కడ నిమజ్జనం చేస్తారు? అన్న విషయాలను ఆయన కౌన్సిలర్‌లను అడిగి తె లుసుకున్నారు. చెరువులో గుంతలు ఎక్కువగా ఉన్నందున ఎటువంటి ప్రమాదాలు జరుగకుం డా ఉండేందుకు చెరువు వద్ద బారికేడ్‌లు ఏర్పా టు చేయాల్సి ఉంటుందని కౌన్సిలర్ శరత్‌బాబు సూచించారు. కౌన్సిలర్ రవిశేఖర్‌రెడ్డి, అకౌం టెంట్ రాందాస్‌లు కమిషనర్ వెంట ఉన్నారు.

పంటలను పరిశీలించిన ఏఓ

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని గొరై కల్ గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో దెబ్బ తిన్న పత్తి పంటను మంగళవారం మండల ఏఓ మహేష్‌చౌహాన్ పరిశీలించారు. పత్తి పంట పక్క నే సాగు చేసిన చెరుకు పంటలో కలుపు నివార ణకై వాడిన 24డి మందు పిచుకారి చేయడం వల్లనే పత్తి పంట దెబ్బతిందన్నారు.

ఘనంగా వినాయక పూజలు



జోగిపేట: పోచమ్మ దేవాలయంలో..



రాయికోడ్: రాయిపల్లిలో పూజలు అందుకుంటున్న వినాయకుడు

జోగిపేట(అందోల్): వినాయక నవరాత్రోత్సవాల సంద ర్భంగా జోగిపేట పట్టణంలోని వినాయక మండపాల వద్ద ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. విగ్రహాల వద్ద కాలనీ వాసులు రోజుకొకరి చొప్పున ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదములను పంపిణీ చేస్తున్నారు.

విఘ్నాలు తొలగాలని పూజలు

వట్‌పల్లి(అందోల్): మండల కేంద్రమైన వట్‌పల్లితో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి.నాగులపల్లి, మేడికుందా మర్వెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపం వద్ద గణపతి సన్నిధిలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

గణేషుడి సన్నిధిలో అన్నదానం

రాయికోడ్(అందోల్): మండలంలోని రాయిపల్లి గ్రామంలో



వట్‌పల్లి: పూజలందుకుంటున్న గణనాథుడు

ని భూంగొండేశ్వర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద మంగళవారం భక్తులకు అన్న దాన ఏర్పాటు చేశారు.

ఇంటర్వ్యూ

రాము
అంశం: ఆర్అండ్‌బీ
జోగిపేట డివిజన్, ఏఈ



ప్రశ్న: అందోలు నియోజకవర్గంలో మీ శాఖ పరిధిలో ఎన్ని నిధులతో పనులు జరుగుతున్నాయి?

జవాబు: నియోజకవర్గంలో రూ.130 కోట్లతో పనులు కొనసాగుతున్నాయి.

ప్రశ్న: ఎండీఆర్ నాన్‌ప్లానింగ్ కింద ఎన్నిపనులు నడుస్తు న్నాయి?

జవాబు: రూ.25 కోట్లతో 10 రోడ్ల పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: ఎండీఆర్ ప్లానింగ్ కింద జరిగే పనులు ఏవి?

జవాబు: రూ.7కోట్లతో బుదేరా- సింగూరు రోడ్డు పనులు.

ప్రశ్న: నియోజకవర్గంలో భవనాలు పనులు ఏమి జరుగుతు న్నాయి?

జవాబు: రూ.33 కోట్లతో ఆరు భవన నిర్మాణం పనులు జరుగు తున్నాయి.

ప్రశ్న: నేరడిగుంట, డాకూరు బ్రిడ్జి పనులకు నిధులు ఎన్ని మంజూరయాయి?

జవాబు: డాకూరుకు రూ.2.50 కోట్లు, నేరడిగుంటకు రూ.1.80 కోట్లు మంజూరయాయి.

ప్రశ్న: డాకూరు సమీపంలోని మరో బ్రిడ్జి పనులు ఎందుకు ప్రారంభించలేదు?

జవాబు: రూ.1.50 కోట్లతో నిర్మిస్తున్న ఈ బ్రిడ్జిని వర్షాల కార ణంగా ప్రారంభం కాలేదు.

ప్రశ్న: ప్రభుత్వానికి మీ శాఖకు సంబంధించి ఏమైనా ప్రతిపాద నలు పంపారా?

జవాబు: రూ.4.50 కోట్లతో డాకూరు బైపాస్ రోడ్డు, కన్‌సాన్‌ప ల్లి నుంచి బిజిలిపూర్ రోడ్డుకు రూ.77 లక్షల ప్రతిపాదనలు పంపాం.

ప్రశ్న: ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నిర్మాణానికి నిధులు ఎన్ని మంజూరు అయ్యాయి?

జవాబు: రూ.కోటి మంజూరయ్యాయి.

ప్రశ్న: ఎప్పటి వరకు ఈ పనులను పూర్తి చేస్తారు?

జవాబు: మరో 2, 3 నెలలు పట్టవచ్చు. – జోగిపేట(అందోల్)

రోడ్డుకు అడ్డంగా..



నారాయణఖేడ్: మండలంలోని సత్తెగామలో రోడ్డుకు అడ్డంగా విద్యుత్ స్తంభం ఉండడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గ్రామంలోని ప్రధాన వీధి మూలమలుపులో ఉన్న విద్యుత్ స్తంభానికి అధికారు లు కనెక్షన్లు తొలగించారు. వృధాగా ఉన్న ఈ స్తంభం రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. రాత్రి సమయా ల్లో వాహనాలపై వెళ్లే వారు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్తంభాన్ని తొలగించాల్సి ఉంది.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90101 44464

సర్కారు బడి.. సమస్యల ఒడి

- అరకొర వసతుల మధ్య గోసాయిపల్లి ప్రాథమిక పాఠశాల
- నీటి సౌకర్యం లేక ఇబ్బందులు
- వంటగది లేక ఇక్కట్లు
- వర్షం పడితే ఇక అంతే..



ప్రహరీ లేని గోసాయిపల్లి పాఠశాల



స్కూల్ వంటగది ఇదే..

సిర్గాపూర్(నారాయణఖేడ్):

ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తుందని చెప్పినా పలుచోట్ల విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కూడా సరిగా లేదు. మండలంలోని సుల్తానాబాద్ పంచాయతీ పరిధిలోని గోసాయిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అరకొర వసతులతో కొనసాగుతోంది. కేవలం పాఠశాలలో మొత్తం70మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నీటి వసతి లేక విద్యార్థులకు తాగడానికి కాసిన్ని మంచినీరైనా అందని పరిస్థితి నెలకొంది. విద్యార్థులు తాగేందుకు నీళ్లను ఇంటి నుంచి తెచ్చుకుంటున్నారు. వంటగది లేక చిన్నగా ఏర్పాటు చేసిన పాకలో వండుతున్నారు. ఒకవేళ వర్షం వస్తే ఇక అంతే సంగతులు. పాఠశాలకు వంటగది మంజూరైందని అధికారులు చెప్పినా నిర్మాణానికి మాత్రం నోచుకోవట్లేదు. త్వరగా నిర్మించాలని నిధులు మంజూరయ్యాక కూడా తాత్సారం ఎందుకని పలువురు ప్రశ్నిస్తున్నారు. అలాగే పాఠశాల చుట్టు ప్రహరీ కూడా లేదని వాపోతున్నారు. ప్రస్తుతం ఇద్దరు వాలంటీర్లతో ఇక్కడ బోధన కొనసాగుతోంది. రెగ్యులర్ టీచర్ ఉంటే పర్యవేక్షణ బాగుంటుందని పాఠశాల సమస్యలపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

స్కూళ్లో బోరు లేదు



మా స్కూలికి బోరు లేదు. టీచర్, వంట వండే ఆంటీ ఊళ్లో నుంచి తెస్తున్నారు. ఒక్కోసారి నీటిని బాటిళ్లలో ఇంటివద్ద నుంచి తెచ్చుకుంటున్నాం.

– విష్ణు, 5వ తరగతి విద్యార్థి

నీటి ఇబ్బందులు వాస్తవమే..



విద్యార్థులు నీటి కోసం ఇబ్బంది పడుతున్న వాస్తవమే. ఉపాధ్యాయులు పాఠశాలలో నీటిని వంట సిబ్బందితో ఏర్పాటు చేశారు. అయితే పూర్తిస్థాయిలో పాఠశాలకి ప్రత్యేక నీటిసౌకర్యం ఉంటే బాగుంటుంది.

– సాయిలు, ఎస్ఎంసీ చైర్మన్

త్వరలో సమస్యలకు పరిష్కారం



ఇటీవలే ఎమ్మెల్యే మండలంలోని వంటగది లేని పాఠశాలలకు నిధులు మంజూరు చేయించారు.త్వరలో నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. ఇక నీటి సమస్య పంచాయతీ తరపున ఏర్పాటు చేయాలి. మా వంతుగా మేము ప్రయత్నాలు చేస్తున్నాం.

– శంకర్, మండల విద్యాధికారి

న్యూస్ బాక్స్

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

కల్హేర్(నారాయణఖేడ్): మండలంలోని బీబీపేట జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల సౌకర్యార్థం మంగళవారం ఫర్నిచర్ అందజేశారు. నారాయణఖేడ్ భారత్ గ్యాస్ ఏజెన్సీ యజమాని, గ్రామానికి చెందిన మహిపాల్‌రెడ్డి రూ. 1.50 లక్షల విలువైన ఫర్నిచర్ పంపిణీ చేశారు. ఎంఈఓ శంకర్, హెచ్ఎం బాలకిష్టయ్య సమక్షంలో ఫర్నిచర్ సమకూర్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గుండు మోహన్, ఉపాధ్యాయులు గోవర్ధన్ పాల్గొన్నారు.

ఖాజాపూర్ గ్రామంలో చెరువుల వేలం

సిర్గాపూర్(నారాయణఖేడ్): మండలంలోని ఖాజాపూర్ గ్రామంలోని తిమ్మారెడ్డి కుంట చెరువు,అంబటోని కుంట చెరువులకు వేలం పాట నిర్వహించారు. గ్రామానికి చెందిన బాబాపటేల్ 30 వేల రూపాయలకు రెండు చెరువులను దక్కించుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు

ధ్యాన్‌చంద్ సేవలు మరువలేనివి



నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

సిర్గాపూర్(నారాయణఖేడ్): హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ సేవలు దేశం మరువలేనివని సిర్గాపూర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం గురునాథ్ అన్నారు.మంగళవారం హాకీ క్రీడాకారుడు అయిన ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలను పాఠశాలలో పీఈటీ గోకుల్‌కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఉపాధ్యాయ బృందం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హెచ్ఎం మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు అతన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, రఘురాములు, మల్లికార్జున్, లక్ష్మణ్, రహీం, మహేశ్వర్‌రావు, శివకుమార్‌స్వామి, లలిత, రమేష్, లింగం, రవికుమార్, రమేష్‌గౌడ్, విద్యావలంటీర్లు పాల్గొన్నారు.

ఉద్యోగాల కోసమే ఖేడ్‌లో జాబ్‌మేళా



సబ్సిడీ గొర్రెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే నారాయణఖేడ్‌లో ప్రత్యేకంగా జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి తెలిపారు. నారాయణఖేడ్‌లోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జాబ్‌మేళాను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపిక శిబిరానికి వందల సంఖ్యలో నిరుద్యోగులు హాజరయ్యారు. కార్యక్రమంలో టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ టాటా స్టైవ్ సందీప్, అబ్దుల్ హమీద్, భగవాన్‌రెడ్డి, సాదు అబ్రహం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఖేడ్ ఇన్‌చార్జీ సర్పంచ్ నజీబ్, ఎంపీటీసీ సభ్యులు మూఢ రామకృష్ణ, ముజమిల్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రవీందర్‌నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ బాసిత్, టీఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్, విజయరామరాజు, నాయకులు చెన్‌బసప్ప పాల్గొన్నారు.

మరుగుదొడ్ల పనుల్లో ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలో ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యం మూలంగానే మరుగుదొడ్ల నిర్మాణాల్లో వెనుకబడి ఉన్నట్లు ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం అభివృద్ధి కార్యక్రమాలకు నిర్వహించిన ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజుల్‌పాడ్, చౌకన్‌పల్లి, సర్దార్‌తండాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో దాదాపు అన్నీ గ్రామాల్లో మరుగుదొడ్లలో కనీసం 20 శాతం కూడా పూర్తిచేయకపోవడం ఉపాధి సిబ్బంది నిర్లక్ష్యమేనని మండిపడ్డారు. గాజుల్‌పాడ్‌లో రూ. 29 లక్షల వ్యయంతో వేసిన సీసీ రోడ్డు, తుర్కవడ్‌గాం, భీంరా, కంగ్టి, దామర్‌గిద్దాలలో రూ.5 లక్షలు, చౌకన్‌పల్లిలో రూ. 25 లక్షల వ్యయంతో వేసిన సీసీ రోడ్లు, ఘణ్‌పూర్‌లో రూ. 10.5 లక్షల వ్యయంతో అంగన్‌వాడీ కేంద్ర భవనం, ఎడ్లరేగడి తండాలో రూ. 5లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు నిర్మాణం ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. గాజుల్‌పాడ్, తుర్కవడ్‌గాం, తడ్కల్‌లో హరితహారం మొక్కల పంపిణీ, గాజుల్‌పాడ్‌లో సబ్సిడీ గొర్రెలు, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ రామారావు, తహసీల్దార్ రాజయ్య, సర్పంచ్ విఠాబాయి సురేందర్‌రావు, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ శ్రీనివాస్, ఏఈ మాధవన్‌నాయుడు, ఏపీఎం ధన్‌రాజ్‌గిరి, ఎంఈఓ మల్లేషం, రాజుపటేల్, పుండ్లిక్‌రావు, సరస్వతమ్మ, నారాయణ, దత్తాత్రిరావు తదితరులు పాల్గొన్నారు.

పదివేల మొక్కల పంపిణీ

కంగ్టి(నారాయణఖేడ్): ఇందిర క్రాంతి పథం ఆధ్వర్యంలో కంగ్టి మండలంలో మంగళవారం ఒకే రోజు పొదుపు సంఘాల మహిళలకు పది వేల పండ్ల మొక్కలు ఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు ఏపీఎం ధన్‌రాజ్‌గిరి తెలిపారు.గాజుల్‌పాడ్,తుర్కవడ్‌గాం,కంగ్టి,తడ్కల్, బాన్సువాడ, దామర్‌గిద్దా తదితర గ్రామాల్లో పంపిణీ చేసినట్లు తెలిపారు. సీసీలు సంతోష్, కల్లప్ప, రాజు సీఏలు, గ్రామైఖ్య సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

మురికి కాల్వలు శుభ్రం చేయండి



నారాయణఖేడ్: జూకల్ గ్రామంలో మురికి కాల్వలు పూడుకుపోయి ఇబ్బందికరంగా మారింది. కొన్ని పిచ్చిమొక్కలు పెరిగిపోయి మురికి కాల్వలు కన్పించడంలేదు. పంచాయతీ అధికారులు స్పందించి మురికి కాల్వలను శుభ్రం చేయాలి. అసలే వర్షాకాలం.. మురుగువల్ల దోమలు వృద్ధి చెంది రోగాలబారిన పడే అవకాశం ఉంది. వెంటనే తగిన చర్యలు తీసుకోవాలి.

– మరెల్లి శేఖర్, జూకల్, నారాయణఖేడ్

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..



వెండితెర



నారాయణఖేడ్:
షెట్కార్ సువర్ణ: ఫిదా
11.30, 2.30,6.15, 9.15,
వెంకటేశ్వర : గౌతమ్‌నంద
11.30, 2.30,6.15, 9.15,
జోగిపేట :
వెంకటేశ్వర 70 ఎంఎం:
హంతకుడు
11.15, 2.15, 6.15, 9.15

న్యూస్ బాక్స్

ఉపాధ్యాయుల సామూహిక సెలవు

కంగ్టి(నారాయణఖేడ్): కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఉపాధ్యాయులు పాత పెన్షన్ విధానం అమలు చేయాలనే డిమాండ్‌పై వచ్చే నెల ఒకటిన సామూహిక సెలవు తీసుకొంటున్నట్లు కంగ్టి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పండిత్‌కు సెలవు పత్రం అందజేశారు. మండలంలో 20 మంది ఎస్జీటీ ఉపాధ్యాయులు 10 మంది స్కూల్ అసిస్టెంట్లు సీపీఎస్ అమలుతో ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మచ్చేందర్, వెంకట్, అనిత తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్(నారాయణఖేడ్): నూతన పెన్షన్ విధానం అయిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ ప్రభుత్వం ప్రకటించాలనే డిమాండ్‌తో సిర్గాపూర్ జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కోరుతూ హెచ్ఎం గురునాథ్‌కు మంగళవారం సెలవుపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మహేశ్వర్‌రావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మన సేవకుడి ఔదార్యం

అంగన్‌వాడీలకు హ్యాండ్‌వాష్ లిక్విడ్ అందజేత



కల్హేర్(నారాయణఖేడ్): ఎక్కడి నుంచో వచ్చిన మనసేవకుడు అంగన్‌వాడీ కేంద్రాలకు సహాయం చేసి ఔదార్యం చాటాడు. మంగళవారం కల్హేర్ మండలంలోని 30 అంగన్‌వాడీ కేంద్రాలకు 'మనసేవకుడు' ఛారిటబుల్ ట్రస్టు ఫౌండర్ పీఎస్ రెడ్డి ఆధ్వర్యంలో చేతుల శుభ్రత కోసం లిక్విడ్ బాటిల్స్ సరఫరా చేశారు. కిడ్నీలు ఫెయిల్ కావడంతో బతికున్నంత కాలం సేవా కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశ్యంతో మనసేవకుడు పేరిట ట్రస్టు ఏర్పాటు చేసినట్టు ఫౌండర్ పీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా ట్రస్టు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉద్యోగులు, ఇతర వర్గాలవారు పేదల కోసం సహాయం అందించాలని పిలుపునిచ్చారు. సహాయం అందించేవారు సెల్: 9676135107కు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీడి టీచర్లు శోభదేవి, నాగలక్ష్మి, స్వప్న, ప్రభావతి పాల్గొన్నారు.



నల్లవాగులో .. నిండు సవ్వడి

జిల్లాలోని మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు అయిన నల్లవాగు పూర్తి స్థాయిలో నిండి అలుగు పారుతోంది. ఓ వైపు చల్లని వాతావరణం, మరోవైపు నీటి అలల శబ్దాలు ఆహ్లాదాన్ని కలుగజేస్తున్నాయి. మంగళవారం ఈ ఆహ్లాదకర వాతావరణంలో జాలరులు వలలు వేసి చేపలను వేటాడుతున్న దృశ్యం 'సాక్షి' కెమెరాకు చిక్కింది.

– సిర్గాపూర్(నారాయణఖేడ్)

లంబోదరుడికి జనం జేజేలు



ర్యాకల్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

సాక్షి నెట్‌వర్క్: వినాయక నవరాత్రి ఉత్సవలు అత్యంత వైభవోపేతగా కొనసాగుతున్నాయి. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు మండలాల్లో మంగళవారం నిమజ్జనాలు సైతం కొనసాగాయి. పలుచోట్ల మండపాల్లో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద భక్తుల భజనలు, భక్తిపాటలతో హోరెత్తాయి. నియోజకవర్గంలోని నారాయణఖేడ్ పట్టణంతో పాటు కల్హేర్, సిర్గాపూర్, కంగ్టి తదితర మండలాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.



వాసర్‌లో భక్తుల పూజలు



విఘ్నేశ్వరుడిని నిమజ్జనోత్సవానికి తరలిస్తున్న దృశ్యం

పాతపెన్షన్ విధానం కొనసాగించాలి

– టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో నిరసన

నారాయణఖేడ్: ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని టీఎన్జీవో నారాయణఖేడ్ అధ్యక్షులు చంద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాండ్లె శ్రీనివాస్‌లు డిమాండ్ చేశారు. టీఎన్‌జీవో కేంద్ర సంఘం ఆదేశాలమేరకు మంగళవారం టీఎన్‌జీవో సంఘం ఆధ్వర్యంలో నారాయణఖేడ్‌లోని ఆర్‌అంబ్‌బీ అతిథిగృహంలో సీపీఎస్ రద్దు కోరుతూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని ఉద్యోగులందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30, 31న ధర్నాలు, ర్యాలీలు, సెప్టెంబర్ 1న భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో ఉపాధ్యక్షుడు జి.నారాయణ, సంయుక్త కార్యదర్శి మిస్కిన్, కార్యవర్గ సభ్యులు బద్దిరాజు, రామప్ప, రాజ్‌కుమార్, రాజీవ్ రెడ్డి, రవితేజ, దేవిదాస్, వీఆర్వోల సంఘం బాధ్యులు కె.రాంచెందర్, సీహెచ్ అంజయ్య, ఎం.అంజయ్య, బి.అశోక్, రజిత, రేఖ, సాయిప్రతిభ, ఐసీడీఎస్ అధ్యక్షుడు శాంతికుమార్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

నారాయణఖేడ్: కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్.ఆనంద్ అన్నారు. నారాయణఖేడ్ మార్కెట్ కమిటీ ఆవరణలోని గోడౌన్ వద్ద హమాలీలతో కలిసి మంగళవారం జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాల ఫలితంగా కార్మికుల అనేక హక్కులు, చట్టాలను సాధించుకున్నామన్నారు. చాలా చట్టాలు రావడానికిఏఐటీయూసీ పోరాటఫలితమేనని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నాయకులు కుమార్, దశరథ్, దత్తురెడ్డి, హమాలీసంఘం నాయకులు పాండు, దేవయ్య, సాయిలు, భూమయ్య పాల్గొన్నారు.



జెండావిష్కరణ చేస్తున్న ఏఐటీయూసీ నాయకుడు ఆనంద్

Zone Guide

3న భోజన కార్మికుల జిల్లా మహాసభ

నారాయణఖేడ్: మధ్యాహ్న భోజనం కార్మికులు ప్రథమ మహాసభ సెప్టెంబర్ 3న నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ డివిజన్ కార్యదర్శి చిరంజీవి తెలిపారు. ఆ రోజు నారాయణఖేడ్ పట్టణంలోని షెట్కార్ ఫంక్షన్‌హాల్‌లో ఈ సభ జరుగుతుందన్నారు. జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు సభకు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు.

మంజీరా వంతెనపై పర్యాటకుల సందడి



మనూరు(నారాయణఖేడ్): మనూరు మండలంలోని రాయిపల్లి వద్ద మంజీరా నది వంతెనవద్ద పర్యాటకుల సందడి నెలకొంది. ఇటీవలే కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదిపై నుంచి వెళ్లే వివిధ వాహనదారులు, పర్యాటకులు నది వంతెనపైకి రాగానే కాసేపు ఆగి సేదదీరుతున్నారు. నిండుకుండను తలపిస్తున్న నదినీరు అందరినీ ఆకర్షిస్తోంది. దీంతో పలువురు వాహనదారులు వంతెనపైన తమ వాహనాలు నిలిపి తమ సెల్‌ఫోన్‌లో సెల్ఫీలు దిగుతూ ఫోజుల ఇస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం గుల్బర్గాకు చెందిన పలువురు పర్యటకులు కాసేపు వంతెనపై ఆగి సెల్ఫీలు దిగడం కన్పించింది.

ఇంటర్వ్యూ



బ్రహ్మాజీ
అంశం: అంగన్‌వాడీల నిర్వహణ
సీడీపీఓ, ఐసీడీఎస్ నారాయణఖేడ్



ప్రశ్న: అంగన్‌వాడీల నిర్వహణ ఎలా ఉంది?

సీడీపీఓ: అంగన్ వాడీ కేంద్రాల నిర్వహణ బాగుంది. తరచూ తనిఖీలు చేస్తున్నాం. ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరిస్తున్నాం.

ప్రశ్న: పిల్లల హాజరు ఎలా ఉంది?

సీడీపీఓ: పిల్లల హాజరు పెంచాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించాం. వందశాతం హాజరు ఉండేలా చూడాలని సూచించాం.

ప్రశ్న: తండాల్లోని కేంద్రాల పరిస్థితి?

సీడీపీఓ: ముఖ్యంగా పట్టణాలకంటే తండాల కేంద్రాలపై మరింతగా దృష్టి సారిస్తున్నాం. తరచూ తనిఖీలు చేయాలని సూపర్‌వైజర్లకు సూచనలు చేశాం.

ప్రశ్న: ప్రాజెక్టు పరిధిలో ఎన్ని కేంద్రాలు ఉన్నాయి?

సీడీపీఓ: ప్రాజెక్టు పరిధిలో 122మినీ అంగన్‌వాడీలు, 282 ప్రధాన అంగన్‌వాడీలు కొనసాగుతున్నాయి.

ప్రశ్న: కేంద్రాల సమయాలు?

సీడీపీఓ: ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించాలి.

ప్రశ్న: కార్యకర్తల ముఖ్యమైన విధులు ఏమిటి?

సీడీపీఓ: పిల్లలకు పౌష్టికాహారం అందించడం, చదువు నేర్పడం చేయాలి. బాలింతలు, గర్భిణులకు కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి.

ప్రశ్న: ఇంకా చేయాల్సిన అదనపు పనులు?

సీడీపీఓ: గ్రామంలో చదువు మానేసిన డ్రాపవుట్స్‌ను గుర్తించి పాఠశాలలకు వెళ్లేలా చూడడం. పిల్లలు, పెద్దల ఆధార్ నమోదు చేయడం. జనన ధృవీకరణల నమోదు తదితర పనులు చేయాల్సి ఉంది.

– నారాయణఖేడ్





పటాన్‌చెరు పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీకి వెళ్లే దారిలో రోడ్డు పక్కన చెత్తను తొలగించక పోవడంతో ఇబ్బందికరంగా మారింది. వర్షాకాలంలో చెత్త తొలగించకపోవడంతో వర్షపు నీరు పడి దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించాలి.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9550408956

నడవాలంటే నరకమే!

- అధ్వానంగా రహదారులు
- పట్టించుకోని పాలకులు, పరిశ్రమల యాజమాన్యం
- ఇబ్బందులు పడుతున్న పారిశ్రామికవాడల ప్రజలు

జిన్నారం(పటాన్‌చెరు):

పారిశ్రామికవాడల్లోని రోడ్లు వర్షాలకు అస్తవ్యస్తంగా మా రాయి. వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పారిశ్రామికవాడల్లోని రోడ్లు గుంతలుగా మారాయి. ఏళ్ల కాలం నుంచి ఈ సమస్యలు ఉన్నా సంబంధిత ప్రజాప్రతినిధులు, పరిశ్రమల యాజమాన్యాలు మాత్రం పట్టించుకోవటం లేదు. పరిశ్రమలు సీఎస్‌ఆర్ ఫండ్‌ల ద్వారా రోడ్లను బాగు చేసేందుకు ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని గడ్డపోతారం, బొల్లారం, ఖాజీపల్లితో పాటు గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి పారిశ్రామిక వాడల్లోని రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారాయి. వారం రోజు లుగా వర్షాలు కురుస్తుండటంతో రోడ్లు గుంతల మయంగామారాయి. జిన్నారం, గుమ్మడిదలల మండలాల్లోని పారిశ్రామిక వాడల్లో సుమారు 300ల వరకు వివిధ రకాల పరిశ్రమలు ఉం టాయి. ఈ పరిశ్రమలకు ప్రతినిత్యం వేల సంఖ్యల్లో వాహనాలతో పాటు స్థానిక ప్రజలు కూడా తిరుగుతుంటారు. కార్మికులు, పరిశ్రమల్లో పనులు చేసే ఉద్యోగులు పారిశ్రామిక వాడల్లో పనులు చేసే రోడ్లపై ప్రయాణిస్తుంటారు. రోడ్లు సరిగా లేకపోవటంతో స్థానిక ప్రజలతో పాటు పరిశ్రమల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల కాలం నుంచి పారిశ్రామిక వాడల్లో రోడ్ల పరిస్థితి అద్వాన్నంగా ఉన్నా పట్టించుకునే వారు లేకుండా పోయారని పారిశ్రామికవాడల ప్రజలు ఆరోపిస్తున్నారు. తాము పరశ్రమల్లో విధులు నిర్వహిచేందుకు వెళ్లటం తీవ్ర ఇబ్బందిమారిందని, తమ వాహనాలు కూడా చెడిపోతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతినిత్యం రూ.కోట్లలో పరిశ్రమలు వారి ఉత్పత్తులను చేపడుతున్నాయని, కాన్ని రోడ్లను మాత్రం సరిచేయటంలో పరిశ్రమల యాజమాన్యాలు కూడా నిర్లక్ష్య వహిస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. పన్నుల రూపంలో ప్రతి ఏటా రూ.లక్షల్లో గ్రామ పంచాయతీలకు తాము నిధులు చెల్లిస్తున్నామని, పంచాయతీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తమ పారిశ్రామిక వాడల్లో రోడ్లు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల యాజమాన్యాలు అంటున్నారు. ఈ సమస్యను పరిష్కరించే విధంగా యాజమాన్యాలు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని ప్రజలు, కార్మికులు కోరుతున్నారు.



బొల్లారం పారిశ్రామికవాడ ప్రధాన రహదారిపై నిలిచిన వర్షపు నీరు

నత్తనడకన విస్తరణ పనులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు):మండల పరిధిలోని తెల్లాపూర్ నుంచి కొల్లూరు ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఆ పనులు గత ఏడాదికాలంగా నత్తనడక సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు అభివృద్ధిలో భాగంగా మొరం పోసి రోడ్డును వెడల్పు చేశారు. గత వారం రోజులుగా వర్షాలు పడటంతో రోడ్డు పూర్తిగా బురదమయంగా అయ్యింది. వీటికితోడు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రాత్రి వేళల్లో గ్రామస్తులు ఈ మార్గం గుండా వెళ్లాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇక వర్షంలో ప్రయాణం మరింత ప్రమాదకరంగా తయారైంది. ఈ గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. అదే విధంగా కార్లు, ఆటోలు ఈ మార్గం నుంచి అతికష్టం మీదుగా ప్రయాణం చేస్తున్నారు. గుంతలకారణంగా వాహనాలు మొరాయించడం వాహనదారులు వాటి మరమ్మతుల కోసం లక్షలాది రూపాయలను ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా ఈ రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ నత్తనడక సాగడంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం వర్షాలు పడినప్పుడైనా గుంతలు లేకుండా చూడాల్సిన అధికారులు పత్తాలేకుండా పోవడంతో ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రాణాలు పోకముందే అధికారులు ఈ సమస్యను పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ప్రజాప్రతినిధులైనా స్పందించి పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



గుంతలు పడిన తెల్లాపూర్-కొల్లూరు రోడ్డు

న్యూస్ బాక్స్

నంద్యాల ఎన్నికల్లో అధికార దుర్వినియోగం

వైఎస్సార్‌సీపీ కోఆర్డినేటర్ చంద్రశేఖర్



పటాన్‌చెరు టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించి అధికారాన్ని అడ్డుపెట్టుకొని గెలిచిందని వైఎస్సార్‌సీపీ పటాన్‌చెరు కోఆర్డినేటర్ చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గెలుపుకోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు.సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు మకాం వేసి ధన ప్రవాహం పారించారని అన్నారు.ఈ ఎన్నికలో అధికారపక్షం ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా గాలికొదిలిందన్నారు.

ఆర్థిక సాయం



జిన్నారం(పటాన్‌చెరు):గుమ్మడిదల మండలంలోని కానుకుంటకి చెంది ఇద్దరు వ్యక్తులు మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులకు పులిగిళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సాయాన్ని అందించారు. గ్రామానికి చెందిన నర్సింలు, దూదేకుల అజీజ్‌లు అనారోగ్యంతో మృతి చెందారు. అంత్యక్రియలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక స్థోమత లేకపోవటంతో పులిగిళ్ల ఫౌండేషన్ చైర్మన్ ప్రకాశ్‌చారి తరపున ఫౌండేషన్ ప్రతినిధి సాయిభరత్ రెండు కుటుంబాలకు రూ. 5వేల చొప్పున, రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందించారు. మృతుల కుటుంబ సభ్యులు ప్రకాశ్‌చారికి కృతజ్ఞతలు చెప్పారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సాయిభరత్ పేర్కొన్నారు.

'కులం రంగు వద్దు'

పటాన్‌చెరు:దళితులకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక కాలం ఏర్పాటు తగదని ఎస్సీఆర్‌పీఎస్ యూత్ స్టేట్ జాయింట్ సెక్రటరీ జాయ నవీన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన సాక్షి ప్రధాన పేజీలో వచ్చిన బడి బువ్వకు కులం రంగు వార్తకు స్పందించారు. ఎస్సీ,ఎస్టీలకు ఇస్తున్న ఆహారంపై ప్రత్యేక నివేదిక కోరుతున్నట్లు వస్తున్న వార్తకు ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కులం పేరుతో నిర్వహిస్తున్న గణన తగదన్నారు. ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి చెప్పాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

ఘనంగా క్రీడా దినోత్సవం

జిన్నారం(పటాన్‌చెరు):మండల కేంద్రమైన జిన్నారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల పీడీ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా క్రీడా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని హెచ్‌ఎం జ్ఞానమాల ప్రారంభించారు. ద్యాన్‌చంద్ మొక్క జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. చదువులతో పాటు క్రీడలు కూడాఎంతో ముఖ్యమని హెచ్‌ఎం విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు



వెండితెర



లై:
రుక్మిణి 70ఎం.ఎం
(పటాన్‌చెరు)
11.15, 2.15, 6.15, 9.15

జయ జానకి నాయక:
వెంకటేశ్వర 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

జయ జానకి నాయక:
సంగీత(రామచంద్రాపురం)

ఫిదా:
జ్యోతి 70ఎం.ఎం.

జయ జానకి నాయక:
జ్యోతి(బొల్లారం)

న్యూస్ బాక్స్

చెత్త తొలగింపు



రామచంద్రాపురం(పటాన్‌చెరు):రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జ్యోతినగర్ సమీపంలోని నాలాలో పేరుకుపోయిన చెత్తను మంగళవారం జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించారు. ఈ పనులను స్థానిక కార్పొరేటర్ తొంట అంజయ్యయాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రాకముందే అధికారులు అప్రమత్తంగా ఉండి నాలాలను శుభ్రం చేయిస్తే ఈ సమస్య రాదన్నారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

రేషన్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



జిన్నారం(పటాన్‌చెరు):ప్రభుత్వం నిరుపేద ప్రజలకు అందిస్తున్న రేషన్ సరుకులను సద్వినియోగం చేసుకోవాలని అనంతారం సర్పంచ్ కిష్టయ్య, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డిలు సూచించారు. మంగళవారం గుమ్మడిదల మండలంలోని అనంతారం గ్రామంలో ఆన్‌లైన్ ద్వారా సరుకులను అందించే కార్యక్రమాన్ని సర్పంచ్, ఉపసర్పంచ్‌లు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ షాపుల్లో అందించే సరుకులను ప్రభుత్వం నాణ్యతగాల అందిస్తుందన్నారు. నిరుపేద ప్రజలు వీటిని తీసుకొని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వం రేషన్ సరుకులను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు యాదిరెడ్డి, గోపాల్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



గణేశ్‌గడ్డలో భక్తుల కిటకిట

పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామం సమీపంలోని గణేశ్ గడ్డ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు మంగళవారం స్వామి వారిని దర్శించుకోవడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

-పటాన్‌చెరు టౌన్


కొనసాగుతున్న గణపతి ఉత్సవాలు




రామచంద్రాపురం: మల్లికార్జునగర్ కాలనీలోని వినాయకుడు, పూజల్లో పాల్గొన్న పుష్పనాగేశ్‌యాదవ్ తదితరులు





జిన్నారం: వినాయకుడి సన్నిధిలో జెడ్పీటీసీ సభ్యుడు ప్రభాకర్ తదితరులు, నిమజ్జనానికి తరలుతున్న గణపతి




పటాన్‌చెరుటౌన్: కొలువైన గణపతి, ప్రత్యేక అలంకరణలో..



జిన్నారం: గణపతికి నమస్కరిస్తున్న రాజు తదితరులు

పటాన్‌చెరు: గణపతి సన్నిధిలో సుధారాణి తదితరులు, రామచంద్రాపురం: పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తదితరులు

Zone Guide

వంట గ్యాస్ సమాచారం

పటాన్‌చెరు టౌన్:పటాన్‌చెరు పట్టణంలోని హెచ్‌పీ వంట గ్యాస్‌ను బుక్ చేసుకున్న వారికి ఒక్క రోజులోనే సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు డీలర్ తెలిపారు.ట్రాన్స్‌పోర్టు ద్వారా 24 గంటల సమయం పడుతుందని చెప్పారు.గ్యాస్ బుకింగ్‌కు 9666023456 ను సంప్రదించాలని తెలిపారు.సమస్యలు ఉంటే 08455-242865 నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

ఆస్పత్రి సమాచారం

పటాన్‌చెరు టౌన్: ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం జోషికిరణ్ విధులు నిర్వర్తించనున్నారు.ఉదయం 9 నుండి గురువారం ఉదయం 9 గంటల వరకు అందుబాటులో ఉంటారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పటాన్‌చెరు:పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి బుధవారం పట్టణంలో పర్యటించనున్నారు. ఆయన ఉదయం 9 గంటలకు గొల్ల బస్తి శివాలయంలో గొర్రె యూనిట్ల లబ్ధిదారులకు ఆ యూనిట్లను అందించనున్నారు.

ఇంటర్వ్యూ

అంశం: గణేశ్ మండపాలు

భాస్కర్
ఇన్‌స్పెక్టర్



ప్రశ్న : ఇప్పటి వరకు ఎన్ని వినాయక మండపాలకు అనుమతులిచ్చారు ?

జవాబు : ఇప్పటి వరకు129 దరఖాస్తులు చేసుకోగా అన్ని మండపాలకు అనుమతులు ఇచ్చాం.

ప్రశ్న : వినాయక మండపాల వద్ద, ఊరేగింపులు తీసే సమయంలో డీజేలకు ఏమైనా అనుమతులు ఇచ్చారా ?

జవాబు : డీజేలు నిషేధం. వాటికి ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వం, ఎవరైనా డీజేలు పడితే వారిపై కేసులు నమోదు చేస్తాం.

ప్రశ్న : మండపాల వద్ద మైకులకు అనుమతులు ఇచ్చారా. ఇస్తే ఎలాంటి నిబంధనలు పెట్టారు ?

జవాబు : మండపాలకు మైకులు అనుమతులు ఇచ్చాం. అవి ఇతరులకు ఇబ్బందులు కాకుండా మండప నిర్వాహకులు చూసుకోవాలి. రాత్రి 10 గంటలు దాటిన తర్వాత మైకులను ఉపయోగించరాదు.

ప్రశ్న : మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలకు అనుమతులు ఇచ్చారా ?

జవాబు : వినాయక మండపాల వద్ద కేవలం భజనలు, భక్తి పాటలు మాత్రమే నిర్వాహకులు ఏర్పాటు చేసుకోవాలి. అక్కడ మిగతా ఎలాంటి కార్యక్రమాలను నిర్వహించకూడదు. డ్యాన్స్‌లు, సినిమా పాటలు పెట్టరాదు.

ప్రశ్న :మండపాల వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేశారు ?

జవాబు : వినాయక ఉత్సవాల సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాలనీలల్లో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశాం. పెట్రోలింగ్‌లో ఉన్న తమ సిబ్బందిని వారి పరిధిలో ఉన్న మండపాలను ఎప్పటికప్పుడు సందర్శిస్తున్నారు. అదే విధంగా నిఘా వ్యవస్థను పటిష్టం చేశాం.

ప్రశ్న :వినాయక మండప నిర్వాహకులకు ఎలాంటి సూచనలు చేస్తున్నారు ?

జవాబు : వినాయక మండపాల వద్ద 24 గంటలు నిర్వాహకులు ఎవరో ఒకరు తప్పనిసరిగా ఉండాలి. రాత్రి వేళల్లో ఇద్దరు లేదా ముగ్గురు మండపం వద్ద ఉండాలి. నిమజ్జనం చేస్తారో ముందస్తుగా తమకు సమాచారంతోపాటు రూట్ మ్యాప్‌ను ఇవ్వాలి. మండపాల సమీపంలో ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలి.

-రామచంద్రాపురం(పటాన్‌చెరు)





సదాశివపేట పట్టణంలో నిత్యం వాహనదారులు, పాదచారులతో రద్దీగా ఉండే శాస్త్రిరోడ్డు గుంతలు పడి తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. లోపలికోట హనుమాన్ మందిరం సమీపంలోని సీసీ రోడ్డుపై గుంతలు పడినందున ద్విచక్రవాహనదారులు రాత్రి వేళ ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది, ఏమాత్రం చినుకుపడిన ఆగుంతల్లో నీళ్లు నిలిచి వచ్చిపోయే వాహనదారులు పాదచారులపై పడుతున్నాయి, అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలి.

–సదాశివపేట(సంగారెడ్డి)

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 8501925249

గాడి తప్పుతున్న గ్రామ పాలన

- 22 గ్రామపంచాయతీలకు ఆరుగురే కార్యదర్శులు
- పేరుకుపోతున్న సమస్యలు
- అవస్థలు పడుతున్న ప్రజలు

కొండాపూర్(సంగారెడ్డి): పల్లెలో ప్రజల బాగోగులు చూసుకోవాల్సిన పంచాయతీల పాలన పడకేసింది. ఇన్‌చార్జిల పాలనతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే దర్శనమిస్తున్నాయి. సిబ్బంది అరకొరగా ఉండడంతో పాటు ఉన్న కార్యదర్శులు సైతం అందుబాటులో లేకపోవడంతో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వీధిలైట్లు వెలగక, మంచినీరు రాక, మురుగు రోడ్లపైన ప్రవహిస్తున్న, ఎక్కడ వేసిన చెత్త అక్కడే ఉండడంతో పల్లె ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విదంగా కార్యదర్శుల నుండి ఏదైనా ధ్రువీకరణ పత్రం పొందాలంటే గగనంగా మారింది. పంచాయతీల పాలన దుస్థితిపై పాలకులు గానీ,ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలో 22 గ్రామ పంచాయతీలకు కేవలం 6 గురు కార్యదర్శులు మాత్రమే వున్నారు మండలంలో 9 క్లస్టర్‌లుగానూ 9 మంది కార్యదర్శులు వుండాలి. రెండేళ్ల క్రితం 9 మంది కార్యదర్శులు వుండేవారు. సుమారు రెండు సంవత్సరాల నుండి 3 ముగ్గురు కార్యదర్శులు వేరే చోటికి బదిలీపై వెళ్ళినా వారి స్థానంలో ఇప్పటివరకు కార్యదర్శులను నియమించలేదు.దీంతో అప్పటినుండి ఒక్కో కార్యదర్శికి అదనంగా మూడు గ్రామపంచాయతీలకు ఇన్‌చార్జిలుగా విదులు నిర్వహిస్తుండడంతో గ్రామ పంచాయతీ పాలన ఇబ్బందిగా మారింది. దీంతో ఏ పంచాయతీకి కూడా న్యాయం చేయలేకపోతున్నామనీ కార్యదర్శులు సైతం ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పని భారం కావడంతో కార్యదర్శులు కూడా గ్రామాల్లో అందుబాటులో ఉండడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కార్యదర్శులు చేయాల్సిన పనులు

ప్రతీ నెల పింఛన్లను పంపిణీ చేయడంతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథం వైపు నడిపించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.అందులో భాగంగా వీధిలైట్లు,అవసరం ఉన్న చోట మురుగు కాలవలను నిర్మించడంతో పాటు మురుగును ఎప్పటికప్పుడు తొలగించడం.గ్రామంలో మంచినీటి సమస్యలు రాకుండా చూసుకోవడం, గ్రామాలలో పారిశుద్ధ్యం, ఇంకుడు గుంతల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలకు అవగాహన కల్పించి వంద శాతం మరుగుదొడ్ల చర్యలు తీసుకోవడం,పంచాయతీ పన్నులు వసూళ్ళు చేయడం,జనన,మరణ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయడం వంటి తదితర పనులపై పూర్తి దృష్టి సారించాలి. కానీ ప్రస్తుతం కేవలం పింఛన్ల సమయం, పంచాయతీ పన్నుల సమయంలో మాత్రమే కార్యదర్శులు గ్రామాలలోకి వస్తున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. గ్రామాల్లోని తమకు అవసరమైన ధ్రువీకరణపత్రాల నిమిత్తం నిత్యం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యదర్శులు ఎప్పుడు ఏ గ్రామంలో ఉంటారో తెలియక నాన ఇబ్బందులను ఎదుర్కొంటున్నామంటున్నారు.మండలంలో పని చేసే కార్యదర్శులు సైతం జిల్లా కేంద్రంలో నివాసం వుండడం వల్ల కార్యాలయానికి ఉదయం 11 గంటలకు వచ్చి మద్యాహ్నం 3 గంటల వరకు తిరిగి వెళ్ళిపోతున్నారనే విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. మదిర గ్రామాల పరిస్థితి మరీ అధ్వానంగా వుంది.అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూసిన సందర్భాలు కూడా లేవు.మదిర గ్రామాల ప్రజలు నిత్యం సమస్యలతో అల్లాడుతున్న కార్యదర్శులు కేవలం పంచాయతీ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారనీ.ఇలా వస్తే మదిర గ్రామలలో గల ప్రజలు అవసరాలు ఎలా తీరుతాయనీ అధికారులను ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతీ గ్రామానికి ఒక కార్యదర్శిని నియమించి ,గ్రామాలలో పూర్తి స్థాయిలో అందుబాటులో వుండే లా అధికారులు చర్యలు తీసుకోవాలనీ పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



మాచేపల్లిలోని గ్రామ పంచాయతీ కార్యాలయం

నానా అవస్థలు పడుతున్నాం



పంచాయతీ కార్యదర్శులు లేక నానా అవస్థలు పడుతున్నాం.ఏదైనా ధ్రువీకరణపత్రం కావాలంటే కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది.గ్రామంలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తమైంది.

–రాములు గడిమల్కాపూర్

ఉన్నతాధికారులకు నివేదిక అందించాం



మండలంలో 22 పంచాయతీలకు 6 గురు ఉన్న మాట వాస్తవమే. కార్యదర్శులు లేని గ్రామాల్లో ఉన్న వారికే అదనపు బాధ్యతలు అప్పగించాం. ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవించాం.

–స్వప్న,ఎంపీడీఓ

న్యూస్ బాక్స్

కాలుష్య నివారణకు కృషి

హత్నూర(సంగారెడ్డి): కాలుష్య వ్యతిరేక నివారణ సమితి నర్సాపూర్ తాలుకా కన్వీనర్‌గా హత్నూర మండలం చం దాపూర్‌కి చెందిన సురేందర్‌రెడ్డిని నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు శంకర్ నియామక ఉత్తర్వులు వెలువరించారు. సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాలుష్యాన్ని అరికట్టేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తాలుక కన్వీనర్‌గా నియమించిన శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వేతన ఒప్పందం అమలు చేయాలి

సంగారెడ్డి క్రైం:వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ మెదక్ రీజియన్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల్లో జీపు జాత నిర్వహిస్తామని తెలిపారు. తుల్జయ్య,అంజాగౌడ్, విశ్వేశ్వర్, నాగేష్,జ్యోతి పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలి

సంగారెడ్డి క్రైం:నాయీ బ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని నాయి బ్రాహ్మణుల జిల్లా యువసేన అధ్యక్షుడు మారెపల్లి నర్సింలు డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల అభివృద్ధి కోసం రూ.250కోట్లు కేటాయించామని గతంలో సీఎం ప్రకటన చేశారని, నేటికి అమలు చేయలేదన్నారు. ఇప్పటికైనా నాయీ బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలను అందించాలన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో..

సీపీఎస్ రద్దు చేయాలి

కొండాపూర్(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సీపీఎస్ విధానం ద్వారా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక ఐబీలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు ఐబీ నుండి కలెక్టర్‌రేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 1న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలన్నారు. భోజన విరామ సమయాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించి మండల డివిజన్ అధికారులకు వినతిపత్రాలను ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టీటీజేఏసీ భాగస్వామ్య పక్షాలు పీఆర్‌టీయూటీఎస్, టీఆర్‌టీఎఫ్, టీఎస్‌జీహెచ్‌ఎంఏ, టీఎస్‌టీఎఫ్, టీటీ యూ, టీఎస్‌పీటీఏ సంఘాల అధ్యక్షులతో పాటు టీఎన్‌జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్‌లు పాల్గొన్నారు

కొండాపూర్‌లో ..

మానవ వనరుల కేంద్రం ఆవరణలో టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యలో సీపీఎస్ రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న విద్రోహదినంగా పాటించి నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్ ప్రవీణ్‌కుమార్, పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు శాంతకుమార్, ఉపాధ్యాయులు రమేష్, చండీశ్వర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

టీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో..

సెప్టెంబర్ 1న టీసీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు అరవిందకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వాల్‌పోస్టర్ఆవిష్కరించారు.

లోకల్ వాయిస్

'పాత పెన్షన్' కొనసాగించాలి



సదాశివపేట రూరల్(సంగారెడ్డి): 2004 సెప్టెంబర్ నుంచి నియామకమైన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి. పెన్షన్ పొందడం ప్రతి ఉద్యోగి హక్కు అని సుప్రీం కోర్టు 1982లో తీర్పు ఇచ్చింది.కోర్టు తీర్పును గౌరవించి ఉద్యోగులకు పాత పెన్షన్ కొనసాగించాలి.సీపీఎస్ రద్దుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలి.

–రాజ్‌కుమార్, టీఎస్ సీపీఎస్ఈఎస్ నేత

వెండితెర



ఫిదా:
రుక్మిణి 70ఎం.ఎం(సంగారెడ్డి)
11.15, 2.15, 6.15, 9.15

గౌతమ్‌నంద:
నటరాజ్ 70.ఎం.ఎం
11.00,2.00,6.00,9.00

లై: సితార

జయ జానకి నాయక:
జ్యోతి 70ఎం.ఎం.
(సదాశివపేట) 11.15, 2.15, 6.15, 9.15

నేనే రాజు నేనే మంత్రి:
మహేశ్వరి

న్యూస్ బాక్స్

ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరి

సదాశివపేట(సంగారెడ్డి): తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఎంఆర్(మీజిల్స్, రూబెల్లా) టీకాలను పదిహేనేళ్ల లోపు పిల్లలందరికి తప్పని సరిగా వేయించాలని ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యురాలు భావనగౌడ్ పేర్కొన్నారు. పట్టణ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు తట్టు, రుబెల్లా నివారణ కోసం ప్రభుత్వం ఇప్పిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని కలర్స్ కిడ్స్ పాఠశాల, శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో వైద్యురాలు విద్యార్థులకు టీకాలు వేయించారు. ఆమె మాట్లాడుతూ ఈ ఎమ్మార్ వ్యాక్సిన్ వల్ల భవిష్యత్‌లో పిల్లలకు ఎలాంటి వ్యాధి రాకుండా కాపాడుతుందన్నారు. కార్యక్రమంలో కలర్స్‌కిడ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ జి. అశోక్‌గౌడ్, శాంతినికేతన్ కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు, ప్రధానోపాధ్యాయురాలు అరవిందశ్రీ, నర్సులు సంగిత, సంపూర్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు,

ప్రభుత్వం ఆదుకోవాలి

సంగారెడ్డి రూరల్:కంది మండల కేంద్ర పరిధిలో వర్షానికి తడిసి కూలిపోయిన ఇళ్లకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సీపీఎం నాయకులు ఖాజ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

'డబుల్' ఇళ్లపై ఇంటింటి సర్వే

కొండాపూర్(సంగారెడ్డి):మండల పరిధిలోని మారేపల్లి గ్రామంలో తహసీల్దార్ శ్రీశైలం మంగళవారం డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటింటి సర్వే నిర్వహించారు.తహసీల్దార్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. గ్రామంలో ఇప్పటివరకు 60 దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో వీఆర్వో సతీష్‌కుమార్, పంచాయతీ సభ్యులు దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



పొంచి ఉన్న ప్రమాదం

జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా నందికంది గ్రామ ముఖ ద్వారానికి కొద్ది దూరంలోని మసీదు వద్ద యూ టర్న్ ఏర్పాటు చేశారు. కమాన్ వద్ద మాత్రం బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలు, విద్యార్థులు మసీదు వరకు వెళ్లకుండా బారికేడ్ల కింద నుంచే రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది -సదాశివపేట(సంగారెడ్డి)

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మలజగ్గారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నిర్మలజగ్గారెడ్డి

కొండాపూర్(సంగారెడ్డి): పార్టీ బలోపేతానికి కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నిర్మలజగ్గారెడ్డి తెలిపారు.మండల పరిదిలో గల మల్కాపూర్ చౌరస్తాలో మంగళవారం నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూత్‌స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలన్నారు.అందుకోసం బూత్ స్థాయి కమిటీలను నియమించాలని నాయకులకు సూచించారు. టీఆర్ఎస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందన్నారు.ఆచరణకు సాధ్యం కాని హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేసిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ హయాంలో సంగారెడ్డికి మంజూరైన మెడికల్ కళాశాలను సిద్దిపేటకు తరలిస్తే ఇక్కడి నాయకులు ఏం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.మిషన్ కాకతీయ, భగీరథ పేర్లతో టీఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. కమీషన్ల కాకతీయ, భగీరథలుగా మార్చారన్నారు. దళితులకు మూడెకరాల భూపంపిణీ చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులకు ఇచ్చారో ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా సంగారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు ఒక్క డబుల్‌బెడ్‌రూం ఇళ్ళైనా నిర్మించారా అని ప్రశ్నించారు.టీఆర్ఎస్ అసమర్థ పాలనకు చరమగీతం పాడి రానున్న 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ ని అధికారంలోకి తీసుకురావాలని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం బూత్ కమిటీలను నియమించారు. కార్యక్రమంలో సదాశివపేట జెడ్పీటీసీ సభ్యుడు సంగమేశ్వర్,"సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆంజనేయులు, కొండాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నగేష్ నాయకులు వై. ప్రభు, రామకృష్ణారెడ్డి, వెంకటేశంగౌడ్, రాజేంద్రప్రసాద్, ఆంజనేయులు, రత్నం తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న జగదీశ్వర్‌రావు

సంగారెడ్డి క్రైం:రిటైర్డ్ ఉద్యోగులందరికి కనీస పెన్షన్ ఇవ్వాలని బీఎంఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని బీఎస్‌కే భవన్‌లో వికాస్ స్వచ్ఛంద సంస్థ బీఎంఎస్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉద్యోగులకు భవిష్యత్ నిధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులందరికి ఈపీఎఫ్‌తో పాటు కనీస పెన్షన్ ఇవ్వాలన్నారు. ముప్పయి ఏళ్లు ఉద్యోగం చేసి విరమణ పొందిన తర్వాత కేవలం రూ.వెయ్యిలోపే పెన్షన్ తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల పదవీ విరమణ తర్వాత అనేక అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. భవిష్యత్ నిధి ట్రస్ట్ బోర్డు సభ్యులు జగదీశ్వర్‌రావు మాట్లాడుతూ గత పాలకుల వలన పెన్షన్ స్కీమ్‌లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ట్రస్ట్ బోర్డులో బీఎంఎస్ యూనియన్ ఒక్కటే కార్మికుల తరపున పోరాటం చేస్తుందన్నారు. పెన్షన్‌తో పాటు కార్మికులందరికి డీఏ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, ఆర్టీసీ రిటైర్డ్ అధికారి కృష్ణారెడ్డి, రాంరెడ్డి, మురళీ, రాజేశ్వర్‌రావు, విఠల్, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

కొనసాగుతున్న సెర్ప్ ఉద్యోగుల ఆందోళన

కొండాపూర్(సంగారెడ్డి):డీఆర్‌డీలో విధులు నిర్వహిస్తున్న సెర్ప్ ఉద్యోగుల దీక్షలు మంగళవారానికి 14వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా నారాయణఖేడ్ క్లస్టర్ ఏసీ జయశ్రీ, ఏపీఎంలు టిక్యా నాయక్,రాములు,వంశీకృష్ణలు సమ్మెకు మద్దతు తెలిపారు. కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడారు.

న్యాయవాదుల నిరసన

కొండాపూర్(సంగారెడ్డి):బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్నపాటిల్ మాట్లాడుతూ హైకోర్టు ఆఫ్ తెలంగాణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ బుధవారం విధులను బహిష్కరించనున్నట్లు తెలిపారు. న్యాయవాదులు నాగరాజు, రవీందర్, దయాకర్, శివకుమార్, సుధాకర్‌గౌడ్, నీలిమ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలం

సంగారెడ్డి టౌన్:మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీఐటీయూ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యాదవరెడ్డి, మహబూబ్‌ఖాన్‌లు విమర్శించారు. మంగళవారం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం రెగ్యూలరైజేషన్, వేతనాల పెంపును తాత్సారం చేస్తుందన్నారు. సమ్మె విరమిస్తే సమస్యలు పరిష్కరిస్తామన్న ప్రభుత్వం రెండేళ్లు గడుస్తున్నా వేతనాలు ఎందుకు పెంచలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థ ఉండదన్న ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయన్నారు.సెప్టెంబర్ 7న సమస్యల పరిష్కారం చూపాలనికోరారు.

ఇంటర్వ్యూ

అంశం: హ్యాండిక్రాఫ్ట్స్



మహేందర్‌రావు, మేనేజర్ 'గోల్కొండ ఎంపోరియం'

ప్రశ్న: ప్రతి నెల అమ్మకాలు ఎంతవరకు జరుగుతున్నాయి?
జవాబు: ప్రతినెల లక్ష నుంచి లక్షన్నర వరకు అమ్మకాలు జరుగుతున్నాయి.
ప్రశ్న: లాభాల్లో ఉండాలంటే ఎంత వ్యాపారం జరగాలి?
జవాబు: రూ.4 లక్షల నుంచి రూ.6 లక్షల మధ్య వ్యాపారం జరిగితే లాభాలు రావడమే కాకుండా చేనేత ,హస్తకళాకారులను మరింత ప్రోత్సహించినట్లు అవుతోంది.
ప్రశ్న: అమ్మకాలు పెరిగేందుకు ఎలాంటిచర్యలు తీసుకుంటున్నారు?
జవాబు: దసరా, దీపావళిలు పురస్కరించుకొని దసరాకు 10 రోజుల ముందుకు 10 శాతం డిస్కౌంట్ ఇవ్వనున్నాం.
ప్రశ్న: కొత్తగా ఎంపొరియంలో ప్రదర్శనకు ఉంచిన వస్తువులు ఏమిటీ?
జవాబు: పెయింటింగ్స్, బ్రాస్ ఐటమ్, గిఫ్ట్ ఆర్టికల్స్, నిర్మల్ దీవాన్ సోఫా అందుబాటులో ఉంచాం
ప్రశ్న: అమ్మకాలు తక్కువగా ఉండటానికి గల కారణాలు ఏమిటీ?
జవాబు: ఎంపొరియంలో లభిస్తున్న వాటి గురించి ఆటో స్టిక్కరింగ్, టీవీ యాడ్స్ ద్వారా ప్రచారం కల్పిస్తున్నాం. అయితే ప్రధాన రహదారి రోడ్డు వెడల్పులో భాగంగా ముఖద్వారం వద్ద అడ్డంగా ఏర్పాటు చేసిన మురుగు కాలువతో ప్రజలు ఎంపొరియంలోకి రావడానికి ఇబ్బందిగా ఉండటంతో అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి.

-సంగారెడ్డి టౌన్